శ్రీ

విక్రమోర్వశీయము

గ్రంథకర్త:

అవధానిపంచానన

కవిరత్న, కాకర్ల కొండలరావు

ప్రకాశకులు:

శ్రీ నందూరి రాఘవరాజు

(Retired Overseer)

కొవ్వూరు.

వెల 1-8-0

కొవ్వూరు
శ్రీ లతా ప్రింటింగువర్క్సు నందు
ముద్రింపఁబడియె.

తొలిపలుకు

దేశాభివృద్ధికి మూలము భాషాభివృద్ధి. భాషాభివృద్ధిచే జ్ఞానాభివృద్ధియగు. దానిచే సభలనిర్మించి దేశసేవావిధానము చర్చించుట, యుపన్యాసములిచ్చుట, పత్రికామూలమున భావములను వెల్లడించుట మొదలగునవి దేశసేవగా లెక్కపెట్టదగినవి. నీతి జ్ఞానబోధకములగు సద్గ్రంథములు రచించుటయు దేశసేవాధర్మమనియే నా యభిప్రాయము. శ్రీ కొండలరాయకవిరాజపండితులీ తెగకుఁ జెందినవారు.

సీ. ఆంధ్రసంస్కృత వాఙ్మయాభ్యాసమునకుఁ
గవిత కవధానమునకు నొక్కరుఁడుగాని
నాకు గురుఁడుండమినిఁజేసి నతులనెల్ల
సకల లోకైక గురునకే సంఘటింతు.

యను వారి పద్యమును జూడఁగాఁ బుట్టుకతోడనే పువ్వమునకుఁ దావి లభించినట్లు వారికిఁ గవితావాసన పుట్టుకతోనే సంభవమయ్యెనని తోఁచు. Poets are born but not made అను లక్ష్యమునకు వీరు చెందినవారు. నూనూఁగుమీసాలనాఁడే వీరు కావించిన యష్టావధాన శతావధానములు పెక్కు గలవు. అవధానములలో నాశుకవితలతో నాంధ్రదేశమున నాల్గుచెఱఁగుల నఖండ యశస్సు తిరుపతి వేంకటకవు లార్జించుకొనినట్లు వీరును నంతటికీర్తి కీర్తులను బొందియుండిరని లోక మెఱింగినవిషయమే. వీరికి జ్యోతిషకళయందును జక్కని ప్రవేశము కలదు. ఆంధ్రీకృతములై సాహిత్యలోక

మునఁ బేరెక్కిన వారి తపతీసంవరణ ప్రసన్నరాఘవాభిజ్ఞానశాకుంతలాది గ్రంథములు వారి యసాధారణ ధీబలమును బ్రజ్ఞాబలమును మనోబలమును జాటుచున్నవి. శాకుంతలము స్వర్గమువలె నెల్లరకుఁ గాంక్షణీయమైన పదార్థము. దాని ననేకులు తెనిఁగించిరి. మన కొండలరాయకవి గజేంద్రుని పేరు వారి శాకుంతలముతో జగంబునఁ బ్రసిద్ధికెక్కినది. ప్రసన్నరాఘవము వారికి స్వర్ణకంకణమిచ్చినది. కవిగారి ప్రతిభ వారి నాటకరచనముతో నల్దిక్కులఁ బ్రాకెను. ఏకాలమందైనను బ్రఖ్యాతిఁ గాంచుటకుఁ గవికి నార్థికబలము సంగబలము రెండును రెండు నేత్రములుగ ముఖ్యంబులు—కవిగారి కట్టి యవకాశము బొత్తిగ లేకుండెను. వీరి వాక్సిద్ధియుఁ జగంబునఁ బ్రశస్థివహించినది. కావనే వీరి విక్రమోర్వశీయ నాటకమునకు లోకోన్నత కీర్తి గడించుచున్న శ్రీ నండూరి రాఘవరాజుగారు సార్థకనామధేయులు కృతిభర్తలైరి. వీరు కవిగాయకులకుఁ దగినంత చేయూఁత నిచ్చుచుందురు. గానసభలు తఱచుఁ జేయించుచుందురు. రాఘవవిలాసము సంగీత సాహిత్య కళారాధనకుఁ బట్టుఁగొమ్మ.

"సప్తసంతానములలోఁ బ్రశస్తిఁగాంచి ఖిలముగాకుండునది ధాత్రిఁ గృతియుఁగానఁ గృతిరచింపుము"

అను పద్యభావము వీరి యుభయులపట్ల సార్థకమైనది. ఈవిక్రమోర్వశీయకృతి—కృతికర్తకు, కృతిభర్తకు నెయ్యము, తియ్యము, వియ్యముఁ గూర్చినది. విక్రమోర్వశీయ నాటక ప్రాశస్త్యము నిట్టిదట్టిదని విమర్శింపనేల? రసజ్ఞులిందుగల కవిత్వము మాధుర్యాది గుణగణ రమాధుర్యమై నిరర్గళధారతో నొప్పుచున్నదని గ్రహింపకపోరు. జిలిబిలి తెలుఁగుపలుకుల సొగసు కప్పురపుం బలుకులవలెఁ దళుకుబెళుకులను జూపుచున్నది.

'కవితాయద్యస్తి రాజ్యేనకి' మన్న సంస్కృతవాక్య మీనాఁడు పుట్టినదికాదు. ఆంగ్లేయ మహాకవులుగూడ కవియనువాని కగ్రస్థాన మిచ్చిరి. ఏసభయందైనను మొదటి తాంబూలమును గ్రహించుటకుఁ గవియే పాత్రుఁడు; కవులు భాషాగురువులు. నైసర్గిక మహత్వతత్వ రహస్య స్వరూపంబుల నెఱిఁగి సుధారసధారలనింపు కృతులచేఁ బ్రపంచంబున నిరంకుశాధిపత్యమును వహించి చరించుచున్నవారు. స్వేచ్ఛయన్న వారిదే. వేయేల? వీరు గావించిన యాంధ్ర సారస్వత కృషినుండి యమృతకలశముగా నుద్భవించిన విక్రమోర్వశీయమను నాటకము విభవంబునఁ బ్రభవంబై, విలాసమునకు నివాసంబై యానందంబునకు మూలకందంబై భారతి కలంకారంబై విరాజిలుచున్నది. విక్రమోర్వసీయముఁగూడ శాకుంతలమువలెఁ బలువురు తెనిఁగించిరి. శేషాద్రి రమణకవులు ప్రబంధముగ రచించిరి. కొండల రావుగారు బొత్తిగా ననారోగ్యదశలో నున్నప్పుడీగ్రంథము రచింపఁ బడినదైనను గావ్యములలో నాటకరచనమున కొక ప్రత్యేకస్థాన మీయఁబడినదను వాక్యమును బలపఱచి రచించినదగుటచే నాంధ్ర సారస్వత చరిత్రమునందుఁ బ్రాముఖ్య స్థానమలంకరించి చిరస్థాయిగ నుండగలదు.

ఇంతకుఁ గవిగారికి దీర్ఘాయువులేకుండుట శోచనీయము. కాని కవిగారి కృషికిఁదగినఫలము వారు సజీవులైయుండగనే గ్రంథము ముద్రణము గాకున్నను గవుల సమయమెఱింగిన హృదయముఁగల వారగుటచే రాఘవరాజుగారు సమకూర్చి కవిగారికానందమును దృప్తియుఁ గలుగఁజేసిరి. కవిగారు లేకున్నను మాటఁబోఁగొట్టుకొనక కవిగారికి శాశ్వతకీర్తిఁ జేకూర్చుటకు నీకృతినిఁ బ్రకటించిన శ్రీ

రాఘవరాజుగారికి వారి కుటుంబమునకు దీర్ఘాయురారోగ్యైశ్వర్య శ్రీలను భగవంతుఁడు ప్రసాదించుఁగాక.

స్నేహలతాకవితాసంఘము
కొవ్వూరు.
1–1–1961.

ఇట్లు, బుధకవిరాజమిత్రవిధేయుఁడు
రా. సు. రాట్కవి బి. ఏ.
శ్రీ జటప్రోలు సంస్థానకవి.

పండితాభిప్రాయములు

ఆంధ్ర విక్రమోర్వశీయము—ప్రశంస.

ఉ. కావ్యములందు నాటకము గణ్యము, తత్కవులందుఁ గాళిదా
సవ్యయకీర్తి, తత్కృతము సంచిత విక్రమనాటకంబుఁ దా
నవ్యతమీజఁ దెన్గున నొనర్చిన కొండలరాయ సత్కవిన్
భవ్య యశఃశరీరుని సమంచితరీతి స్మరించు టొప్పదే! 1

గీ. సరస హృదయరంజకమగు సరసిజంబు
నిర్జలసరస్సు నందెట్లు నెరయఁగల్గు?
సరస హృదయరంజకమగు వరకృతియును
గవిసమాదృతిలేకయే కలుగుటెట్లు? 2

గీ. విక్రమార్క ప్రోత్సాహాన విక్రమోర్వ
శీయ కృతిసురభాషలోఁ జెలఁగె నాఁడు
రాఘవార్య ప్రోత్సాహంబు రంజిలంగ
నాంధ్రభాషను జనియించె నదియె నేఁడు. 3

ఆంధ్రగీర్వాణవిద్యాపీఠము
కొవ్వూరు
8–1–1961

ఇట్లు,
కే. వెం. నృసింహఅప్పారావు ఎం. ఏ.
ప్రిన్సిపాల్.

శ్రీ కొండలరావుగారి ప్రతిభ.

కవిరత్న, అవధాని పంచానన శ్రీ కొండలరాయ కవిగారు సాహిత్యలోకమున బేరెన్నికగన్న కీర్తిగడించినవారు. వీరి యవధాన చాతుర్యము గణనీయము.

"జరిగెను నేఁటిదాక శతసంఖ్యకుదాపు వధానరాజినేఁ డిరువది పైని తొమ్మిదవయేడు సమాప్తినిఁ జెందుచుండ" యని కవిగారు రచించుకొన్న పద్యమునుబట్టి బాల్యమున శతసంఖ్యకుమించు శతావధానములు చేసిరన్న వీరి ప్రజ్ఞావిశేషంబులు పొగడనేల? వారిచే నాంధ్రీకృతములైన తపతీసంవరణ ప్రసన్న రాఘవాభిజ్ఞానశాకుంతలాది గ్రంథములు మహోత్కృష్టములని లోకమెఱింగినదే. ఈ విక్రమోర్వశీయము నాల్గవది. ఇంతటి నిరర్గళ కవితాపాటవమును నసాధారణ కవితారచనాసామర్థ్యమును గాంచిన శ్రీ కవిగారికి భగవానుఁడు దీర్ఘాయువిచ్చియున్నచో మఱికొన్ని గ్రంథరత్నములు వెలువడి యుండెడివి. శ్రీ కొండలరాయ మహాకవిగారు మృతజీవులని చెప్పుటకు వారి కృతులే సాక్ష్యమిచ్చు. కవి గాయకులకుఁ దగినంత చేయూఁతనిచ్చు శ్రీ రాఘవరాజుగారిట్టి సత్కృతులను ప్రకాశింపఁజేసి దీర్ఘాయుశ్శ్రీలను గాంతురుగాక.

విద్వాన్, విద్యాలంకార్,
ధూళిపాళ వేంకటసుబ్రహ్మణ్యసోమయాజులు.

విక్రమోర్వశీయ ప్రశంస

ఉ. నాటకమున్ రచింపఁగలనాఁడె కవీంద్రుని నైజకల్పనా
పాటవమెంతయో తెలుఁగవచ్చునటంద్రు సుధీశులెమ్మయిన్
మేటి రసోత్కరంబును నమేయ కళాచతురత్వమొప్ప నీ
నాటక మాంధ్రకోవిద జనంబుల సన్నుతిఁ గాంచకుండునే?

పార్థసారథి అయ్యంగార్
ప్రౌఢకవి.

కృతిప్రశంస

క. ఈవి కమోర్వశీయము
శ్రీవాక్ప్రియకృపను గాంచి చెల్వుగఁ గొండల్
రావు మహాకవి వ్రాసెన్
ధీవరులౌనని నుతింపఁ దియ్యని కృతిగన్. 1

ఉ. వింటిని నీమహత్కృతిని వీనులవిందులుగాఁగ నెంతయున్
వింటిని నాటకోన్నత కవిత్వముఁ గొండలరాయ తత్త్వమున్
గంటిఁ బ్రసన్నమంచునది నామది కెంతయు నింపునింపె; మీ
వంటి ప్రసన్నమూర్తులకు భాస్వర సత్కృతి యిద్దిరాఘవా! 2

ఉ. కొండలరాయ సత్కవికిఁ గొండలుపిండిగ సేయువానికిన్
నిండగు సూర్యభక్తిఁగల నెయ్యునకిట్టిది లెక్కకాదు; మీ
కుండిన రామభక్తికిది యూఁతఁగనిల్చు గృహంబునందు; బల్
దండిగనుండుసంపద; యథార్థము రాట్కవివాక్కు రాఘవా! 3

చ. కవులను బ్రోత్సహించి మఱి గాయకులన్న బహూకరించి తా
నవిరళభక్తి గౌరవమునంతయు రాఘవరాజుచూపు నీ
వివరము చెప్పరానిది; వివేకముగొప్పది; సార్థకాఖ్యుఁడీ
ఋభువినిఁ జిరాయురున్నతులఁబొందుత మిక్కిలి వృద్ధిఁగాంచుతన్. 4

గీ. విక్రమోర్వశీయకృతి మేల్ వృద్ధిఁగాంచు
విక్రమోర్వశీయకవియుఁ బేరుఁగాంచు
నోఁగృతిభర్త రాఘవరాజుగారు
వృద్ధిఁగాంతు రితోధిక కృతులఁగాంచి. 5

స్నేహలతాకవితాసంఘము
కొవ్వూరు.
1-1-1961.

ఇట్లు, బుధకవిరాజమిత్రవిధేయుఁడు
రా. సు. రాట్కవి బి. ఏ.
శ్రీ జటప్రోలు సంస్థానకవి.

కృతినొందినవారు

శ్రీ నందూరి రాఘవరాజు దంపతులు

శ్రీ

కృతిపతి వంశవర్ణనము

శ్లో. శ్రీమత్తైజస మండలీమయ తనుర్యోగోచరం దైవతం
యచ్చైతన్య మశేషలోకవితతేః యః కర్మసాక్షీ స్వయం
అబ్జోప్యేన కళాముపైతిస సహస్రాంశుః సుపర్వద్రుమా
భూయాద్రాఘవరాజ సజ్జనమణేః నందూరి వంశప్రభోః ॥ 1

గీ. శ్రీకరాశేష దేవాతానీకమందుఁ
దాన ప్రథమార్చ కర్హుఁడై తనరు మేటి
విఘ్నవినిహంత మత్కావ్య విభు నితాంత
విజయలక్ష్మీసమేతు గావించుఁగాత. 2

శా. శ్రీకళ్యాణగుణాఢ్యుఁ డార్యనుతి పాత్రీభూత చారిత్రుఁడ
వైకుంఠాంశభవుండు రాఘవుఁడు సద్భాగ్యాయురారోగ్య ల
క్ష్మీకీర్తుల్ ఘటియించి నందురి కులశ్రేష్ఠున్ సుధీబంధు సు
శ్లోకున్ రాఘవరాజ ధీరవరుఁ బ్రోచుంగాత మశ్రాంతమున్. 3

మ. సమిదున్మద్రిత తారకస్మయుఁడు క్రౌంచక్ష్మాధరోద్భేత్త దు
ర్దమదోర్దండధనుండ తీంద్రియుఁడు జాగ్రద్బ్రహ్మ హాత్మ్యాద్యనం
త మహాదోష నిహంత కేకిజహురాణస్వామియే తత్కృతి
ప్రముదానేత కొసంగుగాత విజయైశ్వర్యాది భద్రంబులన్. 4

శా. నిర్వద్వత్సలతారసౌఘవిల సన్నేత్రంబు భక్తావనో
దార్య స్ఫారిమమును బయల్వఱుపఁ బత్యాభీష్ట పీయూష శా

ఛిత్యోన్నిద్రకటాక్షముల్ వఱపి లక్ష్మీదేవి సేకూర్చు నై
శ్వర్యాధిక్యముఁ బ్రీతి మత్కృతి తనూజానేతకశ్రాంతమున్. 5

మ, సిరిసంధించు నెవండు చంద్రునకు వాసిన్ లోక చైతన్యమై
పరిభాసిల్లు నెవం డెవండు ఘనశోభామూర్తియై దృష్టిగో
చర దైవంబయి కర్మసాక్షియయి నిచ్చల్ వెల్గునో యట్టి భా
స్కరుఁ డారోగ్య విభావికాసముల నిచ్చన్ మాకుఁ జేకూర్చుతన్ 6

ఉ. శ్రీలలితమ్మ రమ్యవనసీమమునైన మహాంధ్రభూమి నా
ర్వేల నియోగులన్న పృథివీ విబుధప్రభులుందురల్ల స
చ్ఛీలురు వీరశాంతరస చిత్రచరిత్రులు లోకమాన్యులు
ద్వేలవదాన్యతారి గుణవిశ్రుతులక్కవితా కళాశ్రియుల్. 7

సీ. కవితాపతిం వరాకర దత్తమాలికా
లాలితగ్రీవు లార్వేలవారు
నిఖిలలోకస్తుత్య నిగ్రహానుగ్రహ
స్ఫీతచారిత్రు లార్వేలవారు
క్రీడానిమిత్త మూర్తీభూత పరిపూత
వీరశాంతమ్ము లార్వేలవారు
నాగేశవాణీశ నాపీకభవముఖ్య
వినుత వైదుష్య లార్వేలవారు

గీ. శిష్టజనహృద్య విద్యావిశేషలబ్ధ
విపులనృపచిహ్న కలితు లార్వేలవారు
సూరిజనలోక సంతత స్తూయమాన
పృథుల వితరణవీరు లార్వేలవారు 8

గీ. అట్టి యార్వేల శాఖలో నధికసంప
దాచితీకీర్తి విశ్రుతౌదార్య ధైర్య

వైదుషీభాసురం బర్హివరులపోష
కంబు నందూరి వారి వంశంబు మెఱయు. 9

వ. ఏతత్ప్రసిద్ధ వంశంబునకు గోత్రపతియైన మహామహుండు.

సీ. భవ రాక్షసీకంఠ పరిబంధనోద్దామ
పాశాభవ జటావైభవుండు
ఘనమోహ తిమిరప్రకాండ ఖండనచండ
భానూభవద్బ్రహ్మ వర్చసుండు
కామాదిషడ్వర్గ గ్రహణకానన దవా
గ్నీభవద్గాఢ నిష్ఠాపరుండు
శమదమాహింసాది సకల సద్గుణరత్న
మండలాబ్ధీ భవన్మానసుండు

గీ. శిష్టచరితుండుదారుండు చిద్విలాస
సౌమ్యశీలుండు ఘన తపస్యాయుతుండు
ప్రకటభూమీసురాన్వయ బాంధవుండు
పొలుచుఁ దులలేక శ్రీవత్సముని విభుండు. 10

వ. ఇట్టి శ్రీవత్సమౌని తమకుఁ గోత్రాధిపతిగా వెలుంగుచున్న నందూరి వంశసంభవులయందు.

క. కృతికర్తలు కృతిభర్తలు
క్షితివల్లభ సభల మంత్రిశేఖరులునై
కృతులైరి కొందఱీ స
న్నుతవంశమందుఁబుట్ట నోచిన ధీరుల్. 11

శా. ఆనందూరి కులీనులందు మణియై ప్రాంచద్గుణుండై యనూ
చానుండై సుపవిత్రుఁడై ప్రవిమలజ్ఞానాప్తి ధర్మక్రియా
నూనాశ్చక్తిఁ దనర్చి యీశ పదసేవోత్సాహియై లబ్ధసం
తానుండై బుధులక్కరాజు మిగులన్ భాసిల్లె నత్యున్నతిన్. 12

గీ. క్షేత్రములొసంగుపట్టల సేకరించి
యతిథులకుఁబెట్టు బుధతతి నాదరించు
నేర్చి విద్యప్రసంగముల్ నెఱపుచుండు
నమలచరితుండు నండూరి యక్కిరాజు. 13

ఉ. ఈరమణన్ నిరంతర సమృద్ధులఁదేలుచు పూతవర్తి నా
శ్రీరమణీయతా గుణగరిష్ఠతలొప్ప యశోవిభూతులన్
మీఱెటి సుశీల మూతమయి నెక్కెసభాసిలె నక్కిరాజు వి
ద్యారతుఁడైన ధైర్యధనుఁడై ఘనుఁడై నిజవంశకర్తయై. 14

వ. ఈవిధంబున నిఖిలజన మానసోత్సవకరంబుగా జీవయాత్ర నడపు
చున్న యయ్యక్కిరాజాఖ్య మహనీయ గుణోత్తరునకు నివాస
భూమి.

సీ. అమలినాత్రేయీ సమాఖ్యాన గౌతమీ
శాఖాసమీప దేశస్థితంబు
నశ్రాంత కలమధాన్య ప్రధానసమగ్ధ
సారవత్కేదార సంగతంబు
నారికేళరసాల నారంగ జంబీర
వనసమూహాంచిత పరిసరంబు
చిరసంప్రతిష్ఠా ప్రసిద్ధ స్థలీభూత
సోమేశ్వరాలయ శోభితంబు

గీ. నుత్తమాగన్యగో సంపమార్జితంబు
క్షీరదధిఘృత తర్పితక్షితిసురంబు
న విరతానూన వివిధవైభవ విశేష
పరిసమృద్ధంబు వెంటూరు పురవరంబు. 15

సీ. తనకు నిట్లు సుఖావాస ధామమగుచు
మెఱయు వెంటూరుపురికిఁ దాఁగరణమగుచు
ప్రజల యనురాగమును మెప్పుఁ బడయనేర్చి
ఖ్యాతచారిత్రుఁడై మించె నక్కరాజు. 16

వ. ఇట్లులత్యున్నతిం నిత్య సుఖానందంబులందేలు నయ్యక్కరాజు
నకుఁ గొంతకాలంబు సన్నంత,

చ. పొడమె గుణాకరుండొకఁడు పుత్రకుఁడెంతయు బ్రహ్మవర్చసం
బడరు ముఖంబుచూపఱకు హ్లాదముఁగూర్ప దనర్చు మేటి వె
ల్లడియగు సాధులక్షణములం బొలుపారుచుఁ దిమ్మరాజునాఁ
బుడమినిఁ బేరుగన్న పరిపూతచరిత్రుఁడు రమ్యమూర్తియై. 17

చం. ఘనుఁడల తిమ్మరాజు తగుకాలములంగళలెల్లనేర్చి స
ద్వినయవిధేయతాది గుణవిశ్రుతుఁడై గృహియై యశస్వియై
యనుపమ భక్తియుక్తి సుజనార్చకుఁడై నిజవంశకర్తయై
జనకునికన్న మిన్నయను సత్ప్రినకున్నెలపై కృతీంద్రుఁడై. 18

గీ. పుట్టిరాతనికంత నలువురు కుమాళ్లు
రాణఁగృష్ణయ్యయును దిమ్మరాజు మఱియు
సాధుమతులు మార్కండేయ జగ్గనాఖ్య
లను వెలుంగు మహాత్ములు వినయధనులు. 19

సీ. అగ్రిసంభవుఁడందు కృష్ణయమనీషి
సోదరులలోన మిగుల సంస్తూయమాన
చరితుఁడై సత్కళాఢ్యుఁడై సాటిలేని
మేటియై వంశకర్తయై మెఱసెఁగరము. 20

ఉ. అతనికుద్భవించి రమలాత్ములు నల్వురుపుత్రు లగ్రజుం
డాతతకీర్తి జగ్గన సమాఖ్యుఁడు పిమ్మటఁ దమ్మిరాజు వి

ఖ్యాతుఁడు తిమ్మరాజ సముపాహ్వయుఁడంతట లచ్చనాఖ్యుఁడీ
రీతి నెసంగు సద్గుణగరిష్ఠులుపోల్చిరి వారునల్వురున్. 21

గీ. ధీరుఁడా నల్వురందును దిమ్మరాజు
కళలఁబెంపార సద్ధర్మకలితుఁడగుచు
కడువదాన్యుడనంగ విఖ్యాతిఁగాంచి
మెఱసె నిజవంశకర్తయై మేల్మిదనర. 22

చ. తనయులు నల్వురాతనికి ధర్మపరాయణు లుద్భవించి ర
త్యనఘచరిత్రు లుత్తమకళాఢ్యులు ధీరులు ధన్యులాశ్రితా
వనవిని షక్తమానసులు పావనవర్తనులుల్ల సద్యశో
ధనులునునౌచుఁ గృష్ణయయుఁ దమ్మయ వీరయ బాపయాహ్వ
యుల్. 23

గీ. ఆతని పినతమ్ముఁడైన బాపయ మనీషి
గన్నసుత చతుష్టయమందుఁ గామరాజు
పూతచరితుండు ప్రబల విఖ్యాతియుతుఁడు
పార్థివాస్థానమంత్రియై పరిఢవిల్లె. 24

ఉ. నాటి యమాత్యులందుఁ గడునాడెపుఁబ్రజ్ఞయు సాహసమ్మునున్
మేటి వదాన్యతాగరిమ మిక్కిలియై తగు కార్యనైపుణీ
ధాటియు వీటిబోణి లలితంపుమగంటిమి యాజ్ఞబల్మియుం
దేటువహింప సామియయి నిస్తులుఁడై యతడొప్పె దీరతన్. 25

చ. నిరుపమ సాహసమ్మున కనేక మహత్తర కార్యసాధనా
కరమహనీయ చాతురి కఖండపు గుఱ్ఱపుస్వారిశక్తి క
చ్చెరువడి ఫాదుషాలు నుతిజేసి బిరుందులు మేటికాన్కలుం
గురియఁగ కామరాజు ప్రభుకుంజరుఁడోయన వెల్గునున్నతిన్. 26

గీ. నిత్యము మహేశ్వరార్చనల్ నెఱపుచుండు
నతిథులఁబెట్టు బంధుల నాదరించు

సక్తిమై ధర్మకార్యముల్ జరుపుచుండు
ఘనుఁడు నందూరికులమణి కామరాజు. 27

ఉ. ఏనుఁగువంశమందు జనియించిన లక్ష్మణనాముఁ డక్కవీ
శానుడు జాహ్నవీమహిమ సజ్జనులెన్న రచింప సత్కృతిం
దానల కామరాట్సచివనాథుడు పేర్మినిఁ జెట్టవట్టి స
మ్మానితకీర్తియై నిరుపమానుఁడునై వెలుఁగొందె నున్నతిన్. 28

గీ. పాత్రికటప్రజ్ఞచేఁ గళాప్రౌఢిచేత
సాహసౌదార్య ధైర్య ప్రశస్తిచేత
నాఱువేలనియోగి కోటీరమయ్యె
ఘనయశోనిధి నందూరి కామరాజు. 29

గీ. ఇతని పెదతండ్రి తమ్మయ యీకృతీంద్రు
డైన రాఘవరాజాభిధాను పూర్వు
లందు సర్వరీతులను విఖ్యాతుఁడగుచు
వంశకరుఁడయి వెల్గె సంపదయు బొదల. 30

వ. ఇట్టి శ్లాఘ్యజన్ముండైన తమ్మయామనీషి తన జనకునికి చతుర్భు
జంబులుం బోలె కార్యసాధకులైన నల్వురు కుమారులయుం
దును దాను.

గీ. ప్రాక్తన పవిత్రచరితచేఁ బడయఁగన్న
భూరిభాగ్యమ్ములను నెల్ల బుణ్యకార్య
ములకు వెచ్చించి లోకసంపూజ్యుఁడగుచు
ధన్యమొనరించికొననేర్చె తనభవమ్ము. 31

క. నిరతసురాతిథిపూజా
నిరతియు ధర్మక్రియైక నిష్ఠయు నతులా
దురవిశ్రాణన గరిమయు
స్ఫురితోత్సములుగ నతండు బొల్పారెఁగడున్. 32

ఉ. వారలలో వరిష్ఠగుణవంతుఁడు తమ్మయ శ్లాఘ్యమానమే
ధారమణీయ ధీయుతుఁడు దాతృకులైక విభుండు నిత్య వి
ద్యారతుఁ డన్నదానపరుఁ డార్యచరిత్రుఁడ నూనవైభవ
స్ఫారుఁడు కీర్తిధాముఁడయి భాసిలె బిట్టు మహోన్నతస్థితిన్ 33

గీ. అతని పినతమ్ముఁడైన బాపయ మనీషి
గన్నసుత చతుష్టయమందుఁ గామరాజు
ఖ్యాతచరితుఁడు ప్రబల విఖ్యాతియుతుఁడు
పార్థివాస్థానమంత్రియై పరిఢవిల్లె. 34

ఉ. ఆతఁడుగాంచె మువ్వురను నౌరసపుత్రుల ధీరచిత్తులన్
ఖ్యాతికిదావలంబయిన కమ్రచరిత్రులఁ నున్నమతత్కలా
నీతుల వీరశాంతరస విస్ఫురదాత్ముల సర్వవిష్టపా
తీత విదగ్ధతానిధుల తిమ్మయ ముత్తయ వీరనాఖ్యులన్. 35

ఉ. అందల తిమ్మయాఖ్యుఁ డమలాత్ముఁడు రాజసభాంతరాళికా
స్పందకళావిభాస్వరుఁడ జప్రసనాతన ధర్మశాలి స
ద్బృందములెన్న నిర్మలచరిత్రుఁడు సత్ప్రతిభావిశిష్టుఁడై
క్రందగుకీర్తి కిల్లయి విరాజిలఁజేసెను స్వీయవంశమున్. 36

ఉ. మూలయ నామధేయుఁడగు పుత్రకుఁ డాతనికిన్ జనించె వి
ద్యాలలితుండు ధీరుఁడు వదాన్యకదంబక శేఖరుండు ని
ర్మూలిత పాపసంచయుఁడు పూర్వులమించిన కార్యదక్షుఁడు
ద్వేలపరోపకార కవిస్థిరుఁడార్యుఁడు వంశమూలమై. 37

గీ. నిత్యసంతృప్తహృదయుండు నిర్మలుండు
ధర్మకర్మైక నిరతుం డుదారబుద్ధి
తండ్రికిన్ దీసిపోవని ధన్యతముఁడు
మూలయకుఁ దిమ్మయాఖ్యుండు బుట్టెసుతుఁడు. 38

మ. అల తిమ్మయ్య సమస్తవిద్యలకుఁ దానావాసమై ధర్మచిం
తలకుంబట్టయి పూతవర్తనము సత్కార్యైక తాత్పర్యమున్
విలసన్మేధయుఁ బ్రజ్ఞయున్ బ్రతిభయుం బెంపార భాసిల్లె న
గ్గలపున్ గీరితికిక్కరీంద్రములకున్ గ్రొవ్వేయుమైవర్తిలన్. 39

చ. అరిముడిఁగామరాజ సచివాగ్రణి కైదవదంతి మొవ్వనన్
దరమునఁబుట్టగన్న గుణధాముఁడు బాపయనామకుండు వి
స్ఫురితకలాకలాప పరిశోభితుఁడై కవిచంద్రుఁడై గణే
శ్వరచరితంబు నాంధ్రమునవ్రాసి వెలింగెను లోకమాన్యుఁడై.40

గీ. సర్వసౌఖ్య సమృద్ధులన్ జానుమీఱి
పరగు తిమ్మయ్య యిరువురఁ బడసె సుతులఁ
బరమపూజ్య చరిత్రుల భాగ్యయుతుల
వీరనయు తమ్మయయు నను ధీమతుల. 41

గీ. ఆసుతద్వయమందు తానవరజుండు
తమ్మయమనీషి. సంతత ధర్మరతుఁడు
స్ఫారకీర్తియు భాగ్యము సంధిలంగఁ
గరము రాజిల్లె నన్వయ కర్తయగుచు. 42

గీ. పొడమిరి తమ్మయాఖ్యునకు పుత్రులుమువ్వురు రమ్యవిగ్రహుల్
జడిగొని వ్రాలు విద్యలకు సంతతికిన్ దగు నాటపట్టులై
కడలకుఁబ్రాఁకు కీర్తుల నఖండ మహావిభవమ్ములం గడున్
బుడమిఁ గృతార్థులౌ ఘనులు మూలయ, తిమ్మయ రామయా
హ్వయుల్. 43

ఉ. ఆముగురుంగుమారకులయందుఁ గనిష్ఠుఁడు రామయాఖ్యుఁడు
ద్దామయశోధనుండునయి ధర్మరతుండు నిరంతరాతిథి
గ్రామసమర్చనాపరుఁడు ప్రాజ్యవిభూతియుతుండు సత్యస
ద్ధామ మహానీయవర్తనుఁడుదారుఁడుభాసిలె కార్యదక్షుఁడై, 44

చ. ధనమున మేటి యున్నతి నుదారచరిత్రను భూరివైభవ
మ్మునఁ దనకుద్దిలేని ఘనపుణ్యుఁడు రామయ సత్కులీనయై
దనరుసతిం గళత్రముగ దానుగ్రహించి గృహస్థుఁడై తుదిన్
గనెనొక పుత్రునిన్ గుణసనాథుని వేంకటరాయనామునిన్. 45

చ. విమల గుణాకరుండయిన వేంకటరాయఁడు సన్మనీషుఁడై
క్రమముగ విద్యలంగఱచి రమ్యగుణోచితిఁ బూతవర్తనం
బమర స్వధర్మనిష్ఠ హృదయమ్మున నెక్కొన నిత్యసత్క్రియా
సమదమముఖ్య సద్విధులసంగతి నున్నతిఁగాంచి భాసిలెన్. 46

ఉ. ఈవిధినెల్లభంగుల నేపువహించి యతండు నిర్మదుం
డై వివిధార్థలాభ సముదంచితుఁడై గృహమేధియై ఘనుం
డై విపులప్రశాంతనిధియై సుఖించుచు సర్వలోక సం
భావిత సత్క్రియాచరణ భాసురుఁడై నెలవయ్యెఁ గీర్తికిన్. 47

ఉ. పారణవెట్టు తానతిథి పంక్తులకున్ సతతమ్మునింట నా
ర్యారమణార్చనల్ నెఱపుఁ బ్రాపయునందఱ నాదరించుఁ బెం
పార నిజాప్తమిత్ర నివహమ్మునకుందగు ప్రాపొసంగు వెం
టూరుపురంబునందతఁడిటుల్ విహరించెఁ బ్రశస్తవైఖరిన్. 48

గీ. కులమునకు భూషణమ్మయి గుణకదంబ
మునకుఁ గ్రీడాగృహంబయి పురజనులకు
రక్షయైయొప్పు వేంకటరాయఁడంతఁ
బడసెనొకపుత్రు రామయాహ్వయుని ఘనుని. 49

మ. ఘనవిఖ్యాతినిఁ జేర్చి పూజ్యగుణ సాంగత్యమ్ము నందేటి తం
డ్రిని మించంగల ధీరుఁడై విమలసద్వృత్త ప్రకర్షంబునం
గొనియాడందగు భవ్యుఁడై యవిరతోత్కృష్టైక దానక్రియా
వినయస్ఫూర్తుల రామయాఖ్యుఁడుగడుం బెంపారెఁ గీర్త్యున్నతిన్.

గీ. ధర్మనిష్ఠాపరుండును నిర్మలుండు
నై యనూచానసంపత్తి నవధరించి
పూర్వులేగిన తెన్నునం బోవ గన్న
రామయమనీషి వంశమూర్ధన్యుఁడయ్యె. 51

గీ. సదమలాచార సంపత్తి సహితుఁడైన
మహిత నండూరికులుఁడు రామయమనీషి
యాత్మసతియైన సీతాంబ యందుఁబడసె
పుత్రకుల నల్వురను వంశభూషణులను. 52

గీ. ప్రథమభవుఁడందు వేంకటరావు తదవ
రజుఁడు రాఘవరాజు నారాయణాఖ్య
నలరువాఁ డుదారపరుఁడునై యొసంగుఁ
బరగుఁదుదిపట్టి సోమసుందరుఁ డనంగ. 53

ఉ. నవ్యమతీడ్యులై తనరు నల్వురయందు బుధప్రకాండ సం
స్తవ్యుఁడు సత్కళానిధి వదాన్యశిఖామణి దీనసంశ్రయుం
డవ్యయకీర్తిశాలి విమలాత్ముఁడు రాఘవరాజధీరుఁ డి
కావ్య వధూగ్రహీతగుణకంధి మహోన్నతుఁడెల్లభంగులన్. 54

గీ. చాంద్రమాన విరోధివర్షమున నాశ్వ
శ్వయుజ సితైకాదశిని దినేంద్రజదినంపు
నిశను నండూరి రామమనీషిసుతుఁడు
మహిత సీతాంబికాగర్భ మౌక్తికంబు. 55

మ. నవమక్షేత్రమునందుఁ జంద్రుఁడయిదింటన్ సౌమ్యుఁడేడింటఁ గే
తువు దేవేజ్యుఁడుమూఁట శుక్రకుజమందుల్ నాల్గిటన్ లోకబాం
ధవుఁడున్ లగ్నమునందు రాహువును నుద్యల్లీలశోభిల్ల రా
ఘవరా జుద్భవమందె నమ్మిథున లగ్నంబందు దీప్తాకృతిన్. 56

5–10–1889



శతభిషం—
రాహుమహాదశాశేషం—
సం. 15–11–4

చ. ఘనతరమేధఁగాంచి తగు కాలములం గళలం గ్రహించి పే
రనువగు ప్రజ్ఞఁ బేర్మి సముదంచితవిత్త యశోరమాసమా
ర్జనమునమించి సత్వరితసంపదఁ బెంపువహించి మేటిమ
న్ననలకుఁ దానకంబయి తనర్చెను రాఘవరాజు ధీరతన్. 57

ఉ. శ్లాఘకు నెక్క శాంతిగుణసంగతిఁ బ్రోన్నతి లోకసన్నుతా
మోఘవచప్రశస్తిఁ బరిపూర్ణనయాప్తి ప్రశాంతవస్తైక దీ
ర్ఘౌఘన ఖేలనానిరతి గాఢకళాకలనైకరక్తి నా
రాఘవుఁ డేయనంగఁ దగు రాఘవరాజితఁడీ యుగంబునన్. 58

ఉ. అంటినగందుసుందరి నుదారను సత్యవతింగుమారి నా
చంటకులామృతాంబునిధి చంద్రముఁ డార్యుఁడు రామమూర్తి పే
రంటపు వాయనమ్ము నటు రాఘవరాజమనీషికిచ్చి మి
న్నంటిన వానిలీలఁ బెనుపారె మహోన్నతుఁడై కృతార్థుఁడై. 59

గీ. ముగుదయాచంటకుల రామమూర్తిపుత్రి
దీప్తగుణకంధి సత్యవతీపురంధ్రి
శ్లాఘ్యచారిత్రతనకుఁ గళత్రమగుటఁ
బ్రథితుఁ డయ్యె రాఘవరాజుమిగుల. 60

క. విసుగక గొణుగక కరుణా
రసమొల్కఁగ నన్నపూర్ణరాణనుఁ దనప
తిన్న సదాగడంగి నతిథుల
విసరముల నహర్నిశంబు వెసమెసవించున్. 61

ఉ. ఈవిధి సద్గుణమ్ములకు నెంతయుఁదావయి మేటిసాధ్వియై
పావనశీల మున్నతికి వన్నియవెట్ట నిజేశు నిత్యసే
వా వినయ ప్రవర్తనల బల్విడిఁ దన్పుచు భూరికీర్తి ము
ద్రావతియై వెలుంగుఁగనె రాఘవరాట్సతి శ్లాఘ్యమానయై. 62

ఉ. అత్యమలాభిజత్య సముదంచితయై యకలంకశీలయై
సత్యవతీ సమాఖ్యయగు సాధ్విని పెండిలియాడి సంపదా
న్నత్యమపత్యలాభ మభినంద్యపదాప్తియునొప్ప మేటి దాం
పత్యసుఖైక పాత్రుఁడయి భాసిలె రాఘవరాజ ధన్యతన్. 63

ఉ. దేవసమర్చయందు నతిథిప్రజ బంధుగణాప్తవర్గ సం
భావనమందు సాంతతిక భర్తృపచారమునందు గాఢని
ష్ఠావహనమ్మునందు శ్రితసంఘసమాదరమందు భృత్య ర
క్షావిధియందు ముందు బలుకన్వలె సత్యవతీ సతీమణిన్. 64

చ. అతిథుల నాదరించు విబుధాప్తజనంబుల గారవించు నా
శ్రితుల వెతల్ దొలంచు యతిసింహులఁ బూజనొనర్చుగాయక
ప్రతతులఁజేరఁదీయుఁ గవిరత్నములం దలఁదాల్చునిష్ఠ స
ద్వ్రతముల నాచరించునడవళ్ళివి రాఘవరాణ్మనీషికిన్. 65

సీ. గడియించెఁ బ్రజ్ఞావిశస్వర ప్రౌఢిచే
నతిదుర్లభప్రశస్తార్థచయము
నాదరించెనజస్రమభయపూర్వకముగా
నండజేరిన బాంధవాప్తజనుల

నెలకొల్పెఁ గొప్పార్వ నిగ్గుదేఱి వెలుంగు
రఘువిలాసము పేరి రమ్యగృహము
పొందఁగానేర్చె సుబ్బందంపు వినుతికి
భాజనంబగు యశోవైభవమును

గీ. బొరసె నగరపంచాయితీ బోర్డునందు
నధికజయమేర్పడఁగ నుపాధ్యక్షపదవిఁ
బడసె గార్హస్థ్యఫలముగాఁ భవ్యుఁడనయు
రాణ నడూరి రాఘవరాజ విభుఁడు. 66

ఉ. బాంధవ వర్గపోషణకు భాసుర గానకళాభివృద్ధి కు
ద్గ్రంధములన్ రచించు కవిరాజుల యార్తి నివృత్తికిన్ మహా
బంధుర విత్తరాసులిడి భాసిలె రాఘవరాజు సర్వది
క్సింధుర కంఠహారమయి కేరుసుకీర్తికి నాలవాలమై. 67

క. సులలితమేధయుఁ బ్రజ్ఞా
బలమతులతోంతిదయయుఁ బ్రకృతిజములుగా
కలిత యశోధన భూధన
ముల రాఘవరాజు నేర్పు పొగడఁగడించెన్. 68

సీ. వర్ణింతురెవ్వాని వరగుణస్తోమంబు
విద్వత్ప్రకాండముల్ వేయినోళ్ల
వినుతింతురెవ్వాని వితరణౌచిత్యంబు
మార్గణప్రకరముల్ మహితరీతి
వాకొందు రెవ్వాని బహుళాదరణభంగి
బంధుమిత్రాతిధిప్రముఖజనులు
వివరింతురెవ్వాని విద్యాప్రియత్వంబు
ప్రాజ్ఞగోష్ఠి పరాభిజ్ఞతతులు

గీ. సరవి శివాని ధర్మసంశక్తిరమయు
భూతదయయును సామ్యముం బొరయ వెందు
నట్టి నందూరికులచంద్రుఁ డతులకీర్తి
ధనుఁడు రాఘవరాజు సాధారనుండె ? 69

సీ. యతులనురప్పించి యఖిలార్చనలఁదన్ని
వేదాంత వాదముల్ వెలయఁ జేయు
పౌరాణికులను రాబంచి మేలెంచి పు
రాణ సంశ్రవణ భద్రమ్ముఁబడయు
కవులను బండితాగ్రగణ్యులఁ జేర్చుచు
గోష్ఠిపరిసంగముల్ గొలఁ జేయు
గాయక ప్రవరులఁగడకమైఁ బిలిపించి
గానకళాసభల్ గలియఁగూర్చు

గీ. హరికథలవేల్పు టర్చలఁ గరము నెరపు
నిత్యమును వన్నదానంబు నియతిజరుపు
సరవి మహిళామణుల సభల్ సంఘటించు
రమ్యచరితుండు రాఘవరాజవిభుఁడు. 70

గీ. దేవపితృకార్యములపట్లఁ జేటితీరి
శ్రద్ధవహియించి భక్తిమై జరుపుగ్రియలఁ
బెద్దలందును ద్విజులందుఁ బెద్ద వినయ
గరిమఁ బ్రకటించునెపుడు సద్ఘనుఁడతండు. 71

చ. తనకు ననుంగునన్నయు, నుదారగుణాకరుఁ డార్యసన్నుతుం
డనఘుఁడు భ్రాతృవత్సలుఁడునై తగు వేంకటరాయవిజ్ఞుఁ డా
ననుపమభక్తిరక్తి వినయప్రియమ్ముల గారవించి పే
ర్మినిఁబితనట్లుగొల్చి యలరించెను రాఘవరాజున్రముఁడై. 72

గీ. అంతియేగాక యాతని యాత్మభవులఁ
దన తనూజులనట్లె నిత్యమును దాను
వత్సలత్వమ్ము దీపింపఁ బజ్జఁజేర్చి
కెలసములఁదీర్చి పంపుఁ జేరెలమిదొలుక. 73

చ. ప్రవిమల వర్తనుండయిన రాఘవరాజు మనోంతరాళ ప
ల్లవిత ముదంబునన్ రఘువిలాసమునన్ నెలకొల్పికొన్న స
ద్భవనము గోపురాఖ్యమగు పట్టణమందు వెలుంగు నెంతయున్
వివిధఫలప్రసూనయుత వృక్షలతాదులఁ బ్రేక్షణీయమై. 74

గీ. ఇది వినిర్మింపఁబడిన యూపృథుముహూర్త
మెట్టిదో కాని యాశ్చర్యమెసఁగు నిజము
పూటఁబూటను దప్పక ముప్పదుగురు
గడపుఁగొందరు తత్సౌధకుట్టిమమున. 75

మ. విలసద్ధర్మపరుం డతండెలమి నవ్యోంటూరు గ్రామంబునం
గల సోమేశ్వరదేవ నుత్సవమునుం గావించు నేటేట, సం
దిలు నుత్సాహము పేర్మిఁ బార్వమునఁ బత్నీరత్నమొప్పార బం
ధులునుం బౌరులుఁ జుట్టుగూడి విజయస్తోత్రంబులం జల్పఁగన్. 76

మ. పలుభంగుల్ గల మేటిప్రజ్ఞయు బుధుల్ వర్ణించు చాతుర్యమున్
బలవత్ప్రాక్తన పుణ్యసంగతిని ప్రాప్తంబైన విత్తంబు ను
జ్జ్వలులౌ పుత్రిక పౌత్రులుందగు మహాసామగ్రిగా నిత్యని
స్తులితానందనిదానమై యతఁడిటుల్ శోభిల్లనేర్చెన్ గదన్. 77

ఉ. భాస్వదమేయ పుణ్యఫలభాగుఁడు రాఘవరాజు తెల్గుసా
రస్వతమున్నఁబొంగి కృతిరాజములన్ బఠించి మెచ్చుఁ దే
జస్వియుఁగోవిదుండు ననజానయి ధర్మనిమిత్తమందు స
ర్వస్వమొసంగు మేటి యనురాణకు నెక్క వెలింగె నెంతయున్. 78

ఉ. శ్రీరమణన్ యథావిధిని వృత్త సమస్తగృహస్థధర్ముఁడై
భూరినిరంతరోత్సవ సమూహసమగ్ర విభూతివైభవ
శ్రీరవమానచిత్తుఁడయి చెన్నలరారుచుఁ గాంచె దీప్తిసం
భారవిభాసురాస్య సుకుమారశరీరుఁ గుమారునొక్కనిన్. 79

క. ఇట్టులాతండు గాంచిన యేకపుత్రుఁ
డాంగ్లభాషాచణుండు గాయకవరుండు
మహితధిషణుండు వినయ సంపద్యుతుండు
రామవేంకట సత్యనారాయణుండు. 80

గీ. ముద్దుముచ్చట గారాము మునుకొనంగ
నడకువయుమీఱ రామరావనఁగ లోక
మందు నామైక దేశవిఖ్యాతుఁడగుచుఁ
బెరిగె నాతండు విద్దెలఁ బెంపుమిగిలి. 81

చ. క్రమముగ నీతఁడాంగ్లమునఁ గౌశలిమీఱఁగ భట్టభద్రుఁడై
సుమహితగాన సత్కళను జొప్పడునాద్యతి పేర్మివీణయున్
దమితవిదగ్ధతం బొరసి హారివినోదవ విశేషధామమై
సముదిత కీర్తిశాలియయి సన్మతియై యలరించెఁ దండ్రినిన్. 82

చ. మరియు ననేకభంగులను మానితగానకళల్ ఘటించుచుం
గరముఁ బ్రవీణులై యెసఁగు గాయక చంద్రుల తోడిచెల్మినిం
బొరసి తదీయమర్మముల పోకడలెల్ల నెఱింగి దక్షుఁడై
గఱపఁదొడంగె నెందఱకో గానకళం జననాటనుండియున్. 83

వ. ఇట్టులగ్గీతకళా వినోదంబుపై నపరిమితోత్సాహంబు వాటించి మెలంగుచు

మ. ఘనవంశంబునఁబుట్టి మేలి తనురేఖాశోభకుందోడు మె
ప్పునకౌ సద్గుణదీప్తియుం బనుపడం బాలార్వరు లక్ష్మ్యన్నపూ

ర్ణను జాయామణిగా గ్రహించి గృహియై నానావిధానందభా
జనమై నండూరి రామరావు మిగులన్ జాన్గాందె సౌఖ్యోన్నతిన్

వ. ఇట్లు గృహమేధిధర్మంబులఁ బ్రవర్తించుచు మిగుల లేఁబ్రాయ
మొందె.

గీ. తాను బంధులు దనతల్లిదండ్రులాది
జనములెల్లరు మిగుల హర్షమునఁ దేలఁ
గరముశోభిల్లి పెంపొంది వెలుఁగ సుకృత
వంతుఁ డమ్మేటి సంతానవంతుడయ్యె. 85

గీ. పరవినిటు లుద్భవించిన సంతునందు
ముగురుపుత్రులు పుత్రికల్ మువ్వురగుచు
శుక్లపక్షంపు శశివోలె శోభమిగిలి
పెరుఁగఁజొచ్చిరి గారాము విస్తరిల్ల. 86

గీ. రామరాయని యుల సుతత్రయములోనఁ
బ్రథమజన్ముండు రాఘవరాజశర్మ
యవరజుఁడు సూర్యసత్యనారాయణుండు
రమణఁదుదిపట్టి వేంకటరాయశర్మ. 87

ఉ. వీరలు మువ్వురున్ మిగులఁ జిన్నలు సాధువులై మృగేంద్రకై
శోరములట్లు ధీరులయిచూడఁగ నొప్పుచు దీప్తబుద్ధి వి
స్ఫారత విద్యలెల్ల సులభమ్ముగ నేర్చుచు శాంతవర్తనో
దార విభూతిఁదండ్రికినిఁదాతకు హర్షదులైరినిత్యమున్. 88

వ. ఇట్లు ప్రివర్ధమానులగుచున్న దత్తనయులగు మువ్వురతోడం
గూడి.

మ. సిరికిందావయి జ్యేష్టపుత్రి యులరున్ సీతాకుమారాఖ్యయై
పరగున్ సత్యవతమ్మ మధ్యయయి నాపై బద్మినీదేవినాఁ

గరమొప్పారెఁ దృతీయపుత్రి యిటులా కన్యామణుల్ ముద్దులున్
మురిపెమ్ముల్ జిలికించువారయి కడుంబాల్యాంది రత్యున్నతిన్.

వ. ఇట్లు వినోదస్థానమై సమకూరిన సంతానముతోడ నెల్లవిధంబుల సుఖింపుచు తనకుఁ బిన్ననాటనుండియుం బరివర్ధమానమగుచున్న గీతకళాభిమానంబు పొంపిరివోవగాన పాఠశాలనొక్కండు నెలకొల్పుటకు మహాకుతూహలుండై యాతండు దమకించుచు, 90

ఆ. వె. తనదు జతనమునకుఁ దండ్రియుఁ దోడ్పాట
విత్తఁ మెంతయేని వెచ్చపెట్టి
గోపతటినిఁ గలుగు కొవ్వూరు పురమున
గాన పాఠశాల గడలుగొలిపె. 91

వ. ఇట్టి వినోదలీలలందలి స్వేచ్ఛానుగుణ పరివర్తనమున తొలంగుచు.

సీ. అఖిలవివిధచాతుర్య లోకానుభవము
విధినివర్తన విజ్ఞాన విస్తృతియును
సలరఁదండ్రికిఁ గుడిభుజంబట్లు సాయ
మై మెలంగఁగఁదగుప్రాయ మధిగమించె. 92

వ ఇట్లు సర్వవిధంబులఁ గనుపండువై, రమణీయుండై ఖరీసమేతంబయి యొప్పారు కాపురంబుతో నిర్వృతీంద్రుండైన రాఘవరాజ విభుండు. 93

మ. అనుగున్ బుత్రుఁడుఁ బౌత్రులుండదనకు నత్యంతపరిమోదోత్సులై
కని దానంబులుగా మెలంగ నల భోగవ్రాతముల్ దాసులై
దనుఁగొల్వన్ యతి బాంధవాతిథుల కత్యంతంబు నాధారమై
తనరెంగీర్తి సమున్నతుండయి గృహస్థత్వంబు ధన్యంబుగన్. 94

ఉ. వత్సరముల్ క్రమక్రమత వ్రాలుచు నబ్బదిదాట శాస్త్రధ
ర్మోత్సుకులైన బంధు సుహృదుత్తము లొక్కటవచ్చికూడ వి

ద్వ్యత్సముదాయ దీప్తమగు భవ్యసభన్ విధితోన షష్టిపూ
ర్త్యుత్సవభద్రుఁడై మెఱసె నూర్జితుఁ డిక్కృతినాథుఁ డున్నతిన్. 95

గీ. సుగుణరత్నాకరుండవు శోభనుఁడవు
ఆఱువేలనియోగి వంశాంకురుఁడవు
విభవశాలివి నినుమించు వేఱువరుఁడు
కలుగునే యింక మామక కన్నసుతకు. 96

వ. ఇట్లు గొంతకాలంబు సన్నంత నాతండు.

చ. ఒనరఁ బచేలిమంబగుచునున్న వయోధిషణా విధానముల్
మనమున నెన్ని ధర్మరతి మాటికినున్మరమై సెలంగఁ దా
ననిశము సత్క్రియాచరణమం దెని జార్ధముల్ వ్యయించుచున్
జనవినుతి ప్రశస్తి పెంచన్ మెలఁగం దొడఁగెం బ్రసన్నుఁడై 97

క. భూరివదాన్యతను మహా
ధీరతను వరాకవరద దీక్షను ముహురం
కూరత్త్రాక్వ్యదిరంసను
మా రాఘవరాజు సములు మఱి లేరెందున్. 98

గీ. ఆప్తకళలను సచ్చరిత్రాప్తి కలన
సతము నినుగెల్చు సత్పతీసుతులవలన
సఫల జనివగు నినువేఱఁ జాటనేల ?
ప్రథిత నండూరి రాఘవరాజధీర ! 99

ఉ. సూర్యుఁడనామయంబితర శోభనసంతతిఁ బాకశాసనా
చార్య ముఖాన్యఖేచరులు సంతసముల్ ఘటింప సత్కళా
ధుర్య విపశ్చితోఘ వినుతుల్ మిను ముట్టఁగ నీ విత్తోధికై
శ్వర్య యశప్రశస్తిఁగని వర్ధిలు రాఘవరాజ ధీమణీ. 100

గ్రంథకర్త:

కవిరత్న, అవధానిపంచానన

శ్రీయుత కాకర్ల కొండలరావుగారు

శతావధాని.

కృతిపతిప్రశంస

సీ. శ్రీకరాశేష దేవతానీకమందుఁ
దాను బ్రథమార్చకర్హుఁడై తనరుమేటి
విఘ్నవినిహంతమహాకావ్య విభునితాంత
విజయలక్ష్మిసమేతుఁ గావించుఁగాత. 1

శా. శ్రీకళ్యాణగుణాఢ్యుఁ డార్యనుతి పాత్రీభూతచారిత్రుఁడౌ
వైకుంఠాంశ భవుండు రాఘవుఁడు సద్భాగ్యాయురారోగ్య ల
క్ష్మీకీర్తుల్ ఘటియించి నండూరి కుల శ్రేష్ఠున్ సుధీబంధు సు
శ్లోకున్ రాఘవరాజ ధీరవరుఁ బ్రోచుంగాత మహాంతమున్. 2

సీ. శ్రీసరసిజాక్షి నీయింటఁ జెలఁగి తాను
గాపురము సేయుచుండునుగాత సతముఁ
దావకాఖిల కామితార్థప్రదాత్రి
యగుచు నానందరసము దొలఁకాడుచుండ. 3

ఉ. ఇచ్చెదనీకుఁ దెల్గునుడి నేనురచించిన విక్రమోర్వశీ
యోచ్చ సమాభిదంబయిన యోగ్యకృతి ప్రకరంబుదాని నీ
విచ్చనుఁజెట్టవట్టి సముదీర్ణకళానుభవాప్తి నూత్నహ
ర్షోచ్చయముప్ప నేలుకొను మున్నతి రాఘవరాజ ధీమణీ. 4

సీ. గానకళయును గవితాదికళలు నీకు
నాత్మ కత్యంత హర్షంబు నమరఁజేయు
సాధనంబులుగాఁగ నిచ్చలుమెలంగు
సార్థజన్ముని నిన్నుఁగొండాడఁ దరమె? 5

గీ. సవతినొక్కర్తుఁదెచ్చి మస్తమునఁబెట్టె
నీతఁడెవఁడంచు ననుఁగూర్చి యెంతయేనిఁ
గినుకవహింపవచ్చు నీ గృహిణికానఁ
దేర్పుమాపెను దగినట్లు ధీరచరిత ! 6

చ. సరసగుణాభిరామయయి చారువచఃపరిపాటిమీఱ వి
స్ఫురిత కళాప్రపూర్ణయయి బుద్ధిమదగ్రణులెల్ల మేలనం
బరగు మదీయకావ్య సుకుమారిని నిచ్చలు భూరిగౌరవా
దరముల నేలుకొమ్ము వసుధా విబుధాన్వయవార్ధిచంద్రమా! 7

ఉ. శ్లాఘకునెక్కు క్షాంతిగుణసంగతిఁబ్రోన్నతి లోకసన్నుతా
మోఘవచప్రశస్తిఁ బరిపూర్ణనయాప్తి శ్రితావనైక దీ
క్షాఘన ఖేలనానిరతి గాఢకళాకలనైకరక్తి నా
రాఘవుఁడేయనంగఁదగు రాఘవరాజితఁడీ యుగంబునన్. 8

గీ. ముగుద యావంటకుల రామమూర్తిపుత్రి
దీప్త గుణకంధి సత్యవతీపురంధ్రి
శ్లాఘ్యచారిత్రి తనకుఁ గళత్రమగుటఁ
బ్రథిత యశుఁడయ్యె రాఘవరాజుమిగుల. 9

ఉ. దేవసమర్చయందు నతిథి ప్రజబంధు గణాప్తవర్గసం
భావనమందు సాంతతిక భర్త్రుపచారమునందు గాఢ ని
ష్ఠావహనమ్మునందు శ్రితసంఘసమాదరమందు భృత్యర
క్షావిధియందు ముందుఁబలుకన్వలె సత్యవతీ సతీమణిన్. 10

చ. అతిథుల నాదరించు విబుధాప్తజనంబుల గారవించు నా
శ్రితుల వెతల్ దొలఁచు యతిసింహులఁ బూజయొనర్చు గాయక
ప్రితతులఁజేరఁదీయుఁ గవిరత్నములందలదాల్చునిష్ఠ స
ద్వ్రతములనాచరించునడవల్లివి రాఘవరాణ్మనీషికిన్. 11

ఉ. బాంధవవర్గపోషణకు భాసుర గానకళాభివృద్ధి కు
ద్గ్రంథములన్ రచించు కవిరాజులయార్తిని వృత్తికిన్ మహా
బంధురవిత్తరాసులిడి భాసిలు రాఘవరాజు సర్వది
క్సింధుర కంఠహారమయి కేరుసుకీర్తికి నాలవాలమై. 12

మ. నవమక్షేత్రమునందుఁ జంద్రుఁడయిదింటన్ సౌమ్యుఁడేడింటఁ గే
తువు దేవేజ్యుఁడు మూటశుక్రకుజమందుల్ నాల్గిటన్ లోకబాం
ధవుఁడున్ లగ్నమునందు రాహువును నుద్యల్లీలశోభిల్ల రా
ఘవరాజుద్భవమందె నమ్మఘునలగ్నంబందు దీప్తాకృతిన్. 13

సీ. యతులను రప్పించి యఖిలార్చనలఁదన్పి
వేదాంతముల్ వెలయఁజేయుఁ
పౌరాణికులనురావించి మేలెంచి పు
రాణసంశ్రవణభద్రమ్ముఁబడయుఁ
గవులను బండితాగ్రగణులఁ జేర్చుచు
గోష్ఠిప్రసంగముల్ గొఱలఁజేయు
గాయకప్రవరులఁ గడకమైఁ బలిపించి
గానకళాసభల్ గలియఁగూర్చు

తే. హరికథలవేల్పు టర్చలఁ గరమునెరపు
నిత్యమును నన్నదానంబు నియతిజరపు
సరవి మహిళామణులసభల్ సంఘటించు
రమ్యచరితుండు రాఘవరాజ విభుఁడు. 14

చ. ప్రవిమలవర్తనుండయిన రాఘవరాజమనోంతరాళ ప
ల్లవితముదంబునన్ రఘువిలాసమనన్ నెలకొల్పికొన్న స
ద్భవనము గోపురాఖ్యమగు పట్టణమందు వెలుంగునెంతయున్
వివిధఫలప్రసూనయుత వృక్షలతాదులఁ బ్రేక్షణీయమై. 15

ఉ. శ్రీరమణన్ యథావిధిని వృత్తసమస్త గృహస్థధర్ముఁడై
భూరినిరంతరోత్సవ సమూహసమగ్ర విభూతివైభవ
శ్రీరవమానచిత్తుడయి చెన్నలరారుచుఁగాంచె దీప్తిసం
భారవిభాసురాస్య సుకుమార శరీరుఁగుమారు నొక్కనిన్. 16

గీ. ఇట్టులాతండు గాంచిన యేకపుత్రుఁ
డాంగ్లభాషాచణుండు గాయకవరుండు
మహితధిషణుండు వినయ సంపద్యుతుండు
రామవేంకట సత్యనారాయణుండు. 17

చ. క్రమముగ నీతఁడాంగ్లమునఁ గాశలిమీఁజిఁగఁ పట్టభద్రుఁడై
సుమహితగాన సత్కళను జొప్పడు నాదృతి పేర్మి వీణయుం
దమితవిదగ్ధతంబొరసి హారివినోద విశేషధాముడై
సముదితకీర్తిశాలియయి సన్మతియై యలరించెఁ దండ్రికిన్. 18

గీ. తాను బంధులుఁ దనతల్లిదండ్రులాది
జనములెల్లరు మిగుల హర్షమునఁదేలఁ
గులము శోభిల్లి పెంపొంది వెలుఁగ సుకృత
వంతు నమ్మేటి సంతానవంతుఁడయ్యె. 19

మ. అనుగుంబుత్రుఁడుఁ బౌత్రిలుం దనకు నత్యంత ప్రమోదోత్సలై
కని దానంబులుగా మెలంగ నల భోగవ్రాతముల్ దాసులై
దనుగొల్వన్ యతిబాంధవాతిథుల కత్యంతంబు నాధారమై
తనరెం గీర్తిసమున్నతుండయి గృహస్థత్వంబు ధన్యంబుగన్. 20

షష్ఠ్యంతములు

క. ఏవంవిధ సుచరితునకు
శ్రీవిలసన్మందిరునకు సితకీర్తివృత

ద్యావాపృథివీకున కతి
పావన హృదయునకు సుకవివర్గాప్తునకున్. 21

క. ఘనకరుణాకరవీచీ
ప్రనిధౌతార్తవ్యథోరుపంకశ్రాతో
వినతతికి గుణికి నార్వే
ల నియోగికులైకమణికి లాలితమతికిన్. 22

క. విదలిత కల్మషునకు ని
ర్మదునకు మర్థితృ విరోధిమండలునకు స
త్యదయాశయ దమయుతునకు
సదమల నండూరివంశ జలధీందునకున్. 23

క. ప్రావేష్టదాప్త కవిసం
ఖ్యా వన్ముఖరాంతరాశయస్థలునకు సం
భావిత విశ్రాణనకల
శ్రీవత్సగోత్రునకు శ్రీనిలయమునకున్. 24

క. సత్యవచోదీక్షితునకు
భృత్యాయిత నిఖిలభోగవిసరునకు మహో
నిత్యాన్నదానపరునకు
సత్యవతీనాథునకుఁ బ్రసన్నాప్తునకున్. 25

క. ప్రకటద్విజదేవాతిథి
నికరార్చన తత్పరునకు నిరుపమ సకలా
విక సత్కవీంద్ర బాంధవు
నకు రాఘవరాజనామునకుఁ బ్రాజ్ఞునకున్. 26

క. నిర్వాసితగర్వునకు న
ఖర్వప్రజ్ఞునకు క్రోధకార్యోత్సుకకిం

కుర్వాణునకు విలోచన
పర్వప్రద రఘువిలాస వాసోత్కునకున్. 27

క. నిర్మలునకు నభయప్రద
వర్మర్ధర్మునకు నర్మవాక్చతురునకున్
దుర్మదదూరున కవిరత
శర్మద కర్మునకు భాగ్యసంపన్నునకున్. 28

అభ్యుదయ పరంపరాభివృద్ధిగా నాయొనర్చిన విక్ర
మోర్వశీయ నాటకంబు సమర్పణంబుఁ గావిం
చితిం గాన నేతత్కృతి పరమేశ్వరు కరుణా
కటాక్షంబున నాచంద్రతారా
ర్కంబు విలసిల్లుఁగాత.

ఇట్లు,
గ్రంథకర్త.

శ్రీ

విక్రమోర్వశీయము

నాంది

సీ. శ్రీ రోదసీపూర్ణ పూరుషుం డీతఁడే
యని వేదశిఖలు తన్నభినుతింప
నీశ్వరుండను శబ్ద మింకెందుఁ జెల్లక
తనయంద సార్థక్య మెనసి నిలువ
తనజాడఁ బసిగట్టఁ దలఁచి ముముక్షువుల్
ప్రాణముల్ బంధించి ప్రాఁకులాడ
పారవాచ్ఛములులేని స్థిరభక్తి యోగమ్ము
చెలికానిబలెఁ దన్ను జెట్టవట్ట

గీ. స్థాణువైయొప్పు నప్పర దైవతంబు
నిఖిల నిశ్శ్రేయ సశ్రీల నెగడఁజేసి
నీడయుంబోలె మీతోడి వాఁడనగుచు
బ్రీతినిమేషమ్ము మిమ్ముఁ గాపాడుఁగాత!

[నాంద్యంతమున సూత్రధారుఁడు ప్రవేశించుచున్నాడు.]

సూత్ర:—అతివిస్తరమేటికి? (తెరవంకఁజూచి) మారిషా! యిటు రమ్ము.

[పారిపార్శ్వకుఁడు ప్రవేశించును.]

పారి:—బావా! యిదిగో వచ్చితిని. ఏమి యాజ్ఞ?

సూత్ర:—మారిషా! ఈ సభాస్థానమందలి రసిక శేఖరులు పూర్వ కవుల నాటక ప్రయోగము లనేకములు చూచియున్నారు. కావున నే నిపుడు విక్రమోర్వశీయ మనెడు నూతన నాటకమును బ్రయోగించెదను. కావున నార్యమిత్రులగు నీ సభాసదులతో నిట్లు విన్నవించెదను. (నమస్కరించి) పూజ్యులారా!

చం. చరితయు నాయకుండును బ్రశంసకుఁ బాత్రములన్న మేటి సం
బరమునఁగాని మీరలని మన్ననఁ గోరుదు మేమటన్న నా
దరమునఁగాని మీరొలసి తత్పరతాసముపేత మానసాం
తరులయి కాళిదాస రచితమ్మగు నీకృతి నాలకింపుడీ!

పారి:—బావా! అట్లయిన మన మిపుడు ప్రయోగింపనున్నది తెలుఁగు నాటకముగదా! మఱి దీని దెనిఁగించిన దెవరు?

సూత్ర:—పనితొందరలో మరచితిని. మన ప్రయోగ మిప్పుడు దెనుఁగుననే. ఏతద్రచయిత యన్ననో

గీ. శ్లాఘ్య మేధామహిష్ఠ కలానిదానుఁ
డసమ కవితాభితోషిత రసిక విభుఁడు
ప్రథిత నండూరి రాఘవరాజ హితుఁడు
గేయ చరితుండు కొండలరాయ సుకవి!

ఈ యభిజ్ఞ శిఖామణి బాల్యమునుండి దాదాపు సమస్తాంధ్ర ప్రదేశ పర్యటనమొనర్చి పరశ్శతంబులగు శతావధానముల నెఱపి అవధాన పంచాననాద్యనేక బిరుదముల నంది యజ్ఞ మిల్లి నారాయణమూర్తి ప్రదత్త మృగేంద్ర కంకణయుగీ విభ్రాజమాన హస్తకుశేశయుండై అభిజ్ఞాన శాకుంతల, ప్రసన్నరాఘవ, తపతీ సంవరణాద్యనేక నాటకానువాదన కౌశలమ్మునఁ బ్రశస్తిం బడసి వన్నెంగాంచిన మేటి.

మఱియు,

ఉ. ఇంతనరాని వింత వెతయేచుచునున్నఁ దలంకబోక దు
ర్దాంత కృతాంత కల్పిత కరాళ దశాఫల సంగతిన్ మన
శ్శాంతికి దూరమయ్యుఁ గవిచంద్రుఁ డతం డలభాస్కరస్థవా
నంతరమందు వ్రాలెడు వయస్సునఁదేఱి రచించె నీకృతిన్.

పారి:—అట్లయిన సామాజికుల నలరించుటయన్న మనకింక సుకరమే.

సూత్ర:—ఇఁక నీవుబోయి పాత్రధారు లెల్లరు వారివారి పాఠములఁ జక్కగా వర్ణించి సిద్ధముగానుండున ట్లేర్పాటు గావింపుము.

పారి:—మీ యానతిఁ బొప్పునఁ జేసెదను.

(అని నిష్క్రమించును.)

[తెరలో]

రక్షింపవలయు రక్షింపవలయు. ఏ సురపక్షపాతియో యేగగన సంచార సంపత్ప్రాతుఁడో రక్షింపవలయు.

సూత్ర:—(చెవియొగ్గి) ఔరా! ఏమిది! పాత్రలను సిద్ధముచేయుటకు నాశ్యాలకుఁడు తరలినంతనే నాకసమున నేదియో గొత్త పిల్లల యార్పువంటి మొఱ్ఱయొకటి వినవచ్చినదే. ఇది యేదియై యుండునోగదా! (ఆలోచించి) ఆ! తెలిసినది,

చం. నరసఖుఁడై తనర్చు మునినాథుతోడన్ జనియించినట్టి ని
ర్జర చపలాక్షి యూర్వశి నృపధ్వజ మిత్రునిఁగొల్వనేగి క్రి
మ్మఱు తఱిఁద్రోవ దైత్యులలమానవతిం జెఱవట్ట దీనయై
శరణముఁగోరి మొఱ్ఱలిడసాగిరి సారెకునాపె నెచ్చెలుల్.

(అని నిష్క్రమించును.)

ఇది ప్రస్తావన.

శ్రీ

విక్రమోర్వశీయము

ప్రథమాంకము

[అంత రంభ మొదలగు నప్సరఃకాంతలు కొందఱు ప్రవేశించుచున్నారు.]

అప్సరసలు—రక్షింపవలయు. రక్షింపవలయు. ఏ సుర పక్షపాతియో యే గగన సంపతాప్రతుఁడో రక్షింపవలయు.

[అంత రథము నధిరోహించి పురూరవశ్చక్రవర్తియు, సూతుఁడును బ్రవేశించుచున్నారు.]

పురూ:—భయపడవలదు. భయపడవలదు. ఏడువకుఁడు. నేను సూర్యు నుపాసించి మఱలి వచ్చుచున్నాను. నా పేరు పూరూరవసు డందురు. కావున మీరిటకువచ్చి మిమ్ము దేనినుండి కాపాడవలయునో తెలుపుఁడు.

రంభ:—రాక్షసుల దండగమునుండి.

రాజు:—రాక్షసుల దండగమువలన మీకుఁగలిగిన హాని యెట్టిది?

రంభ:—మహారాజా! వినుము. అన్యుల తపోవిశేషమ్మునకు జంకొందు మహేంద్రునకు సుకుమారమగు నాయుధంబును, సౌందర్యగర్వితయగు లక్ష్మీదేవికి మచ్చరంపుఁదావును, స్వర్గమున కలంకారంబును, మాకు నెచ్చెలియు నగు నూర్వశి కుబేరుని కొల్వునుండి నేఁడు మఱలివచ్చుచుండ హిరణ్యపురవాసియగు కేశియను దైత్యాధముఁడు మధ్యమార్గమున నకస్మాత్తుగా నెదురుపడి చిత్రలేఖతోఁగూడ నామెను జెఱవట్టి గొంపోయెను.

రాజు:—ఆ దురాత్ముఁ డేదిక్కునఁ బోయెనో చెప్పఁగలుగుదురా?

సహజన్య:—ఈశాన్యదిశను బోయినాఁడు.

రాజు:—అట్లయిన మీరింక విషాదమును విడువుఁడు. మీ నెచ్చెలిని మఱల దెచ్చుటకుఁ బ్రయత్నించెదను.

అందఱు:—చంద్రపౌత్రుండవగు నీకిది తగిన చొప్పేకదా!

రాజు:—నేను మఱలివచ్చుదాక మీ రెచ్చట నుందురు.

అప్సరసలు:—ఈ హేమకూటంపు శిఖరముననే యుందుము.

రాజు:—(సూతునిఁజూచి) సారథీ! గుఱ్ఱముల నీశాన్యదిక్కునకుఁ ద్రిప్పి దవుడువాఱునట్లు తోలుము.

సూతు:—ఆయుష్మంతుని యానతిఁజొప్పునఁ జేసెదను.

(అని యట్లేచేయును.)

రాజు:—(రథవేగమును నిరూపించుచు) మేలు. మేలు. ఈ మన రథవేగము ముందరంబఱచు గరుత్మంతుని సయితము పందెము వైచి పట్టుకొనఁగలదు. ఇఁక నయ్యింద్రవిరోధియగు దైత్యాధమునిఁ బట్టుకొనుట లెక్కయా?

సీ. తునిసి జీమూతముల్ దూదిపింజలపోల్కి
తేరి ముందర రేగి తెరలుచుండ

కడువడిందిరుగు చక్రంపుటుద్ధతిఁ జేసి
జములుగొన్నటులాకుగములుదోఁప
తురగ శీర్షములపై దోరలు చామరలు చి
త్రిమ్ములోఁ బలె గదల్దక్కి నివుడ
దండాగ్రమునను బాంతమ్మునందును సమా
నంబుగా జెండాపటంబు దనర

గీ. మహిత జవసంపదనుమీఱి మాఱులేక
మెఱపు మెఱసినచందాన నురవడించి
పఱచుచున్నది చూచితే! యరదమిపుడు
స్ఫీతకౌశల్య కలనాసమేత! సూత!

(రథముతో సారథియు రాజును నిష్క్రమింతురు.)

రంభ:—సఖులారా! యీరాజర్షి తరలిపోయినాఁడు. మనమును సంకేతస్థానము జేరికొందము రండు.

తక్కినవారు:—సరే. (అందఱును పర్వతమునెక్కుట నిరూపించి నిలతురు.) It is not fit one on the stage.

రంభ:—సఖులారా! ఈ రాజర్షి మన హృదయములనుండి దుఃఖ శల్యమును లాఁగివైవగలుగునా?

మేనక:—సఖీ! నీవు సందేహింపనక్కఱలేదు. యుద్ధప్రసక్తిగలిగినపుడు మహేంద్రుఁడే మధ్యమలోకమునుండి యీ రాజర్షిని సబహుమానముగా రప్పించి జయార్థమై సేనాముఖంబున నియోగించుట గలదు.

రంభ:—అతనికీ విషయమునఁ దప్పక మిక్కిలి జయమగుఁగాక. (క్షణమాత్రమూరకుండి) సఖులారా! యూరడిల్లుఁ డూరడిల్లుడు. పై కెగురుచున్న హరిణకేతనంబుతోగూడ నాఁ-

జర్షి వరేణ్యుని సోమదత్తమైన రథంబదిగో కనుపట్టుచున్నది. కావున నాతఁడు కార్యమును సాధింపక మరలివచ్చువాఁడు గాఁడు.

(అందఱును గనులెత్తి చూచుచుందురు.)

[అంత రథంబుపై రాజును సారథియు చిత్రలేఖావలంబితయై కనులు మూసికొనియున్న నూర్వశియును బ్రవేశించుచున్నారు.]

చిత్ర:—ప్రియసఖి! తేరొ్కనుము. తేరొ్కనుము.

రాజు:—సుందరీ! యూరడిల్లుము. యూరడిల్లుము.

చం. తొలఁగె సురారిమూలమున దోఁచిన భీతి మృగాక్షి! రక్షయై
వెలయుఁగదా జగత్త్రయికి వేలుపుఱేని మహత్వశక్తి నీ
వెలమిఁ దొలంక నింక విరియింపుము నీదువెడంద చక్షువుల్
దెలతెలవాఱువేళ నలనీరజనీలత పద్మముం బలెన్.

చిత్ర:—ఔరా! కేవలము నూర్పులంబట్టియే యీపె జీవించియున్నదని భావింపవలసివచ్చినది. ఇంకను దెలివిని గోల్పోయి యున్నది.

రాజు:—ఈ పూజ్యురాలు మిక్కిలియు నడలిపోయినది.

గీ. పుష్పకోమలమైన యిప్పొలతి యెడఁద
వడకును దలంగకున్న దిప్పుడునుగూడ
సాలెఁ గుచమండలాంతరస్థలమునందు
జిట్టు హారిచందనంబె సూచించునిట్లు.

చిత్ర:—సఖీ యూర్వశీ! ధైర్యమవలంభించి స్థిమితపడుము. అప్సరల కిట్టిచొప్పు తగునా?

(ఊర్వశి తెలివిఁ బొందును.)

రాజు:—(హర్షముతో) చూడు. మీనెచ్చెలి తెలిఁబొందినది.

చం. చలువలఱేఁడు దోఁపఁగనె సంతమసంబునఁ బాయురేయి య
ట్టులు, నిశినిన్ రవుల్గొని గడుంబొగనే దినమంట పోల్కి వి
చ్చలవిడి గట్టుగూలఁ గలుషమ్మయి తేర్కొనుగంగ భంగనిం
దెలివి వహించె లోసొగపుఁ దీటినయట్లయి యీపె యియ్యెడన్.

చిత్ర:—సఖీ! శంకకుము. సురల కపకారమొనర్చిన దానవులు హతాశులై పరాభవింపబడి తొలఁగిపోయిరి.

ఊర్వశి:—(నేత్రములఁ దెఱచి) వారిని పరిభవించినది గతాగత వర్తమానంబుల నెఱుంగజాలిన మహేంద్రుఁడేనా?

చిత్ర:—మహేంద్రుఁడు కాదు. మహేంద్ర సమప్రభావ సంపన్నుఁడును రాజర్షియు నగు నీ పురూరవుఁడు.

ఊర్వశి:—(రాజునుజూచి తనలో) దానవు లుపకారమే చేసినారు.

రాజు:—(తేర్కొన్న యూర్వశినిఁజూచి తనలో) ఔరా! పూర్వము నారాయణుండను ఋషీంద్రుని వలపబోయి యప్సరసలాతని తొడనుండి జనించిన యీకాంతంజూచి సిగ్గుపడిరన్నమాట యొప్పుకొనవలసియే యున్నది. కాని యిది యొక తాపసుని సృష్టియనుటకును వలను గాకున్నది. ఏమన,

ఉ. చారుకలాఢ్యుఁ డవ్విధుఁడొ సర్వసుమాకరుఁ డమ్మధుండొ శృం
గారరసైకధాముఁ డల కాముఁడొ దీని సృజించెఁ బోలుఁగా
కారసిచూడ వేదజడుఁడై మునియై విషయప్రసక్తి చ
ల్లాఱిన తాత యిట్టి యసమాకృతి నెట్లు సృజింపనేరుచున్.

ఊర్వశి:—సఖీ! మన సఖీజను లిప్పు డెచ్చట నున్నవారోకదా!

చిత్ర:—నీ కభయమిచ్చిన మహారాజే దాని నెఱింగినవాఁడు.

రాజు:—(ఊర్వశినిఁజూచి) నీ సఖీజనమిప్పుడు గొప్ప విషాదమున మునిగియున్నారు. పూజ్యురాలవు చూతువుగాక.

చం. ఎవనియవంధ్య దృష్టికి యదృచ్ఛను నీవొకతూరి గోచరిం
తువొ యతడిక నగ్గముగఁ దోరపుటార్తికిఁ ద్వద్వియోగసం
భవమునసన్న నీపయినె ప్రాణములుంచి మెలంగు నీ సఖీ
నివహపుమాట నింక రమణీమణిరో! వచియింపనుండునే?

ఊర్వ:—(అపవారించి) ఈయనమాట కులోచితమై యున్నది. చంద్రునివలన అమృతధార స్రవించుననుట యాశ్చర్యమా! (ప్రకాశముగా) అందుచేతనే వారినిఁ జూచుటకు నాహృదయము త్వరపడుచున్నది.

రాజు:—(వ్రేలితోఁ జూపుచు)

గీ. హేమకూటంబునందుండి దిగో నీదు
నెచ్చెలులు చూచుచున్నారు నీముఖంబు
గ్రహణమును బాసి మఱల నిర్మలతఁగన్న
యిందు బింబంబునుంబోలె సుందరాంగి!

చిత్ర:—సఖీ! చూడు.

ఊర్వ:—(రాజును సస్పృహముగాఁ జూచుచు) నావలెనే తపించు కన్నుఁజేరలతో నన్ను జుఱ్ఱుకొనుచున్నట్లే యున్నది.

చిత్రి:—(సాభిప్రాయముగా) ఎవరే?

ఊర్వ:—సఖులే.

రంభ:—(సంతోషముతో) చిత్రలేఖాద్వితీయయై యున్న మన నెచ్చెలితోగూడి యీ రాజర్షి విశాఖాసహితుఁడైన చంద్రభగవానుడుంబోలె వేంచేయుచున్నవాఁడు.

మేనక:—(నిర్వర్ణించి) మనకు రెండు ప్రియములు చేకూరినవి. మన నెచ్చెలి మఱల మనకుఁ దక్కుటయు, మేనఁజెమర్పుగూడ లేక సుఖముగా నీరాజర్షి మరలివచ్చుటయు.

సహ:—సఖి! నీవన్నది నిజము. ఆ దానవులు ముక్కాకలుదీరిన యోధులు.

రాజు:—సారథీ! ఆ శైలశిఖర మిదిగో! రథము నిచ్చట దింపుము.

సూతు:—ఆయుష్మంతుని యానతిచొప్పునఁ జేసెదను.

(అని యట్లుచేయును.)

రాజు:—(అరదము కుదిలివడుటను నిరూపించి తనలో) ఈ రథ మీ మెగుడు దిగుడు తావున దిగుటయుఁగూడ నాకు మేలునే చేకూర్చినది. ఏమన,

గీ. కుదిలిపడినట్టి యరదంపు టదరుకతన
నువిదక్రొమ్మూర్మఁపు నామూఁపు నొరసితాఁకె
పులక పటలియునిదెలోనఁ బొటమరించె
పంచసాయకుఁ డిట్లంకురించెనేమొ!

ఊర్వ:—(సిగ్గుతో) సఖి! కొంచ మావలజరుగుము.

చిత్ర:—నేను జరుగలేను.

రంభ:—సఖులారా! మనకు మిక్కిలియు నుపకారియగు నీ రాజర్షిని గౌరవింతమురండు. (అందఱును సమీపింతురు.)

రాజు:—సూతా! ఇఁక రథము నాపుము.

గీ. ఉత్సుకత కగ్గమైన యీ యుత్పలాక్షి
కరము నుత్తలపాటుచే మరుగుచున్న
కూర్మిచెలి పిండుతోఁ గూడికొనునుగాక!
లతలతోఁగూడు నార్తవలక్ష్మిపోల్కి.

(సూతుఁడట్లు చేయును.)

అప్సరసలు:—(రాజుంజూచి) భాగ్యవశమున మహారాజుగారు జయలక్ష్మిసమేతులయి వర్ధిల్లుచున్నారు.

రాజు:—సఖీ సమాగమసమేతులై మీరును వర్ధిల్లుచున్నారుగదా!

ఊర్వశి:—(చిత్రలేఖచేతి నూతగాఁగొని రథమునుండి దిగి) సఖులారా! రండు. నన్ను గట్టిగాఁ గౌగలింపుడు. మఱల మిమ్ముఁ జూతునన్న యాశయే నాకు లేకుండెను.

(సఖులు శీఘ్రముగావచ్చి కౌఁగలించుకొందురు.)

రంభ:—తప్పకుండ మహారాజగారీ భూమి ననేక బ్రహ్మకల్పముల వఱకుఁ బాలించుచుందురుగాక!

సూతు:—ఆయుష్మంతుఁడా! వేగముగ వచ్చుచున్న యొకానొక యరదంపు మ్రోఁత తూర్పుదిక్కునుండి వినవచ్చుచున్నది.

గీ. ఉప్పరమునుండి యిదె యొకానొకఁడెవండొ
తప్తచామీకరాంగద దీప్తభుజుఁడు
దిగుచున్నాఁడు శైలాగ్రదేశమునకు
మెఱపుతోఁ గూడికొన్నట్టి మేఘుడట్లు.

అప్సరసలు:—(చూచి) ఓహో! చిత్రరథుఁడే!

[అంత చిత్రరథుఁడు ప్రవేశించుచున్నాఁడు.]

చిత్రరథుఁడు:—(రాజును జూచి బహుమాన పురస్సరముగా) మధ్యమలోకపాలా! మహేంద్రు ననుకరింపఁజాలిన యవక్రవిక్రమంబుచే వర్ధిల్లుచున్నావుగదా!

రాజు:—ఓయీ గంధర్వరాజా! ప్రియమిత్రుఁడవైన నీకిదే స్వాగతము.

(ఒకరిచేతులొకరు స్పృశింతురు.)

చిత్ర:—మిత్రమా! ఊర్వశిని కేశిదానవుఁడు చెఱపట్టిన వార్త మహేంద్రుఁడు నారదునివలన విని యామెను విడిపించి తెచ్చుటకై గంధర్వసేనను నియోగించినాఁడు. పిమ్మట

మేము వచ్చునంతలో మార్గమధ్యమున చారణులు నీ జయ వార్తను నివేదింప నీవిచ్చట నుండుట దెలిసివచ్చి కలిసి కొంటిమి. కావున నీవిప్పు డీపెను పురస్కరించుకొని మాతో గూడ వచ్చి మహేంద్రు దర్శించుట ముఖ్యకర్తవ్యము. పూజ్యుఁడగు మహేంద్రునకు నీవొనర్చిన యుపకారము కొనియాడదగినదిగదా! చూడు.

గీ. తొలుత నారాయణర్షి యిజ్జలజముఖిని
విడిచిపుచ్చెను నైలింప విభునికొఱకు
దనుజహస్తమునుండి బల్మిని గ్రహించి
యిచ్చి తీపెను సఖుఁడవీవిపుడు మఱల.

రాజు:—అట్లుకాదు,

చం. హరికగువారు శాత్రచయంబుల గెల్తురటన్న నద్ది త
ద్గురుతర వీర్యశక్తి నొనగూడిన సిద్ధియగాక వేఱొకో!
గిరిగుహనుండి యుప్పతిలు కేసరి గర్జల మాఱుమ్రోఁత యే
కరి నివహంపుగూడి యల కండలనొక్కడ వ్రక్కలింపదే.

చిత్ర:—అవును. విక్రమ విశేషంబునకు వన్నెదెచ్చునది యడంకువయేగదా!

రాజు:—వయస్యా! నేనిపుడు మహేంద్రుని సందర్శించుటకు సమయము గాకున్నది. కావున నీవే యీపెను గొంపోయి ప్రభువున కర్పింపుము.

చిత్ర:—నీయిష్టముచొప్పుననే చేసెదను. (అప్సరలనుజూఁచి రండిక పోదము.)

ఊర్వ:—(జనాంతికముగా) సఖీ! చిత్రలేఖా! మహోపకారియై యున్నను నేనీరాజర్షి యొద్ద సెలవుబుచ్చుకొనఁ జాలకున్నాను. కావున నా పక్షమున నీవాపని నెరవేర్పుము.

చిత్రలేఖ:—(రాజును సమీపించి) మహారాజా! దేవరవారి కీర్తిని ప్రియసఖింబోలె దేవలోకంబునకుఁ గొంపోవ నుద్యమించి యుండి యూర్వశి తమ యనుజ్ఞకై వేచియున్నది.

(అందఱును గంధర్వునితోఁగూడ నాకాశమున కెగురుట నిరూపింతురు.)

ఊర్వ:—(ఎగురఁబోయి భంగమును నిరూపించి) కట్టా! తీవకొమ్మల యందు నీముత్యాలపేరు దవుల్కొన్నది. (వెనుదిరిగి మిషతో రాజును జూచును) చిత్రలేఖా! దీనిని విడదీయుము.

చిత్ర:—(నవ్వుచు) గట్టిగానే దవుల్కొన్నది. ఇఁక విడదీయుట బ్రహ్మదేవునికిఁగూడ సాధ్యముగాదని తోఁచుచున్నది.

ఊర్వ:—(నవ్వి) సఖి! యీమాటనే జ్ఞాపకముంచుకొనుము.

చిత్ర:—(విడిపించుట నటించును.)

చం. దనెడు మృగాక్షి నొక్కనిమిషమ్మపుడిట్లరికట్టినిల్పి నా
కొనరిచితీవు మేటి ప్రియమోలతికా! యది మెట్లటన్న వా
ల్గనుల నపాంగపంక్తు లెసగంగలలిం దనయాన నార్థమున్
వెనుమరలించినట్టి తరుణిం మఱలం గనుగొంటి నిమ్మెడన్.

సూతు:—ఆయుష్మంతుఁడా!

చం. సురపతి కెగ్గొనర్చుటకె సూచు దురాత్ముల ఘోరదైత్యులన్
గిరగిర ద్రిప్పి యాలవణ నీరధిలోపలఁ బాఱవైచి తా
నణీముఱిఁ దావకీన పవనాస్త్రము క్రిమ్మరివచ్చి మానవే
శ్వర! పొదిఁజొచ్చె రంధ్రమునఁ జయ్యనఁజొచ్చు మహోరగ
మ్మటుల్.

రాజు:—అట్లయిన నిఁక రథమ్ము నిటు గొని తెమ్ము.

సూతు:—ఇదిగో తెచ్చుచున్నాను. (అట్లుచేయును.)

(రాజెక్కుటను నటించును. చెలులతోఁగూడ నూర్వశియు వారితోడనె చిత్రరథుడును నిష్క్రమింతురు.)

రాజు:—(ఊర్వశి పోయిన మార్గముననే జూచుచు) ఔరా! యేమి యీ మదనుని వెట్టి? అందని మ్రానిపండ్ల కఱ్ఱుసాచించును గదా!

చం. నడిగగనంబునం జనుచు నాదు శరీరమునుండి డెందమున్
గడిమినిబట్టి యవ్విబుధ కంజవిలోచన, వెంటగొంచుఁబో
దొడఁగె నయారె ప్రీలికొన దున్నిన తామరతూటినుండి వె
ల్వడు నునుదారముఁగొనుచు పైకిఁ బరుంగిడునంచ కైవడిన్.

(అందఱును నిష్క్రమింతురు.)

ప్రథమాంకము

సమాప్తము.

శ్రీ

విక్రమోర్వశీయము

ద్వితీయాంకము

[అంత విదూషకుడు ప్రవేశించుచున్నాఁడు.]

విదూషకుఁడు:—బలె! బలె! పొట్టబ్రద్దలగునట్లు పాయసముమెక్కిన నిమంత్రిత బ్రాహ్మణుఁడుబలె నేను రాజరహస్యమును లోన నిముడ్చుకొనలేక యుక్కిరిబిక్కిరినై యీగుంపులో నాలుక నుకట్టి యాపలేకపోవుచున్నాను. కావున నే నిపుడు పూజ్యుఁడగు వయస్యుఁడు కారాసనమునుండి లేచివచ్చువఱకును విరళ జనసంచారమగు విమానపరిచ్ఛందమనెడు రాజభవనము చెంత నిల్చియుండెదను.

(పరిక్రమించి యిచ్చట నిల్చును.)

[అంత చేటి ప్రవేశించుచున్నది.]

చేటి:—దేవియగు కాశీరాజుపుత్రి నన్నుఁబిలిచి "ఓసీ! నిపుణిక! ఆర్యపుత్రుఁడు భగవానుఁడగు సూర్యదేవుని కుపస్థాన మొనర్చి

మరలివచ్చినద్దాది యేలొకో హృదయములేనిద్దానివలెగన్పట్టు చున్నాడు. కావున వారి ప్రియవయస్యుఁడగు నార్యమాణవ కునిచే ప్రభువుగారి యుత్కంఠకు కారణ మేమైయుండు నదియు తెలిసికొమ్ము” అని నా కాజ్ఞాపించినది. కాన నేనా బాపని నెట్లువచింపగలుగుదును. కాని గడ్డిపోచ తుదను నిలి చిన మంచుకణమువలె యితనియందు రాజుగారి రహస్య మెంతోసేపు దాగనేరదు. కావున నాతని వెదకెదను. (పరిక్రమించిచూచి) ఇడిగో! పటములో చిత్రింపబడిన కోతివలె నార్యుడగు మాణవకుఁడు నోట మాటలేక యూరక నిలిచి యున్నాడు. కావున నీతని సమీపించెదను. (ఉపక్రమించి) ఆర్యా! దండము.

విదూ:—మేలగుగాక! (తనలో) ఈ పాడుముండను చేటికను చూడ గనే రాజుగారి రహస్యము నాకడుపును భేదించుకొని వెడలి వచ్చుచున్నది. (ప్రకాశముగా) నిపుణికా సంగీతప్రసంగము మాని యెచ్చటకు బయలుదేరితివి.

నిపుణిక:—దేవిగారి యానతిబట్టుకొని యార్యుని దర్శించుటకు.

విదూ:—పూజ్యురాలగు దేవిగారి యానతి యెట్టిది?

నిపు:—దేవిగారు “ఆర్యుడుయుం డెప్పుడును పక్షపాతియె. అనుచిత వేదనచే దుఃఖితనగు నన్నతఁడుపేక్షింపడు” అని పలికినది.

విదూ:—(ఆలోచనముతో) ఒకవేళ వయస్యుఁడు దేవిగారి మానసము నేమేని నొప్పించియుండునా?

నిపు:—ఆర్యా! ఎవతెనుగూర్చి తాము తలచుచున్నారో యామె పేరుతో ప్రభువుగారు దేవిగారిని పిలిచినారు.

విదూ:—(తనలో) ఏమిది? మహారాజుగారే రహస్యమును బయలు పరచెనా? అట్లైన నేనీవిధముగా నాల్కనుకట్టి బాధపడనేటికి

(ప్రకాశముగా) ఏమీ? దేవిగారిని "ఊర్వశీ" యని పిలిచెనా? ఆ యప్సరసను చూచినప్పటినుండి మహారాజున్మత్తుఁడై యేవినోదమ్మునెడను మనసు బోనీయక కేవలము దేవిగారినేగాక నన్నును మిక్కిలి పీడించుచున్నారు.

నిపు:—(తనలో) ఎట్లో ప్రభువుగారి రహస్యమను కోటను ఛేదించితిని. (ప్రకాశముగా) ఆర్యా! దేవిగారితో ఏమని విన్నవింపుమందువు.

విదూ:—ఎండమావునుండి వయస్యుని మరలించుటకు బ్రయత్నించెదను. అటుపిమ్మట దేవిగారిముఖమును చూచెదనని దేవిగారితో విన్నవింపుము.

నిపు:—మీ సెలవు ప్రకారమే చేసెదను.

(అని నిష్క్రమించును.)

[తెరలో వైతాళికుడు]

జయము! జయము! దేవరవారికి.

విదూ:—(చెవియొగ్గి) ఇదిగో కార్యాసనమునుండి లేచి వయస్యుఁడిటే వచ్చుచున్నాఁడు. కావున యితనిప్రక్కకు చేరికొనియెదను.

(అని నిష్క్రమించును.)

ఇది ప్రవేశకము.

[అంత నుత్కంఠితుఁడగు రాజును విదూషకుఁడును ప్రవేశించుచున్నారు.]

రాజు:—గీ. కడు నమోఘుని పాతమై యడరునట్టి
విశిఖమునఁ బంచశరుఁడుగావింపఁ గన్న

దారివెంటనసొచ్చె మన్మనమునందు
దర్శనంబొది యద్దివ్య తరళనేత్ర.

విదూ:—(ఆత్మగతము) అమాయికురాలగు నకాశీరాజుపుత్రి వేదనకు పాలొనర్పఁబడినదికాదా!

రాజు:—వయస్యా! రహస్యనిక్షేపమును కాపాడుచున్నావా?

విదూ:—(సవిషాదముగా) ఛీ, ఛీ ఆదుష్టదాసి నన్ను వంచించినది గదా! లేకున్న వయస్యుఁడు నన్నిట్లు ప్రశ్నింపఁడు.

రాజు:—(శంకతో) పలుకవేమి?

విదూ:—నీకు వెంటనే ప్రత్యుత్తరమిచ్చుటకు వీలులేనంత దిట్టముగా నాలుకను కట్టియుంచితిని.

రాజు:—అట్లైనసరే. ఇఁక నిప్పుడెచ్చటికిఁబోయి వినోదింతము.

విదూ:—వంటయింటికి పోవుదము.

రాజు:—అందేమున్నది.

విదూ:—అందు సంభారములు పేకూర్పఁబడియున్న పంచవిధాన్నములు కూడికను విలోకించుచు నుత్కంఠ నవ్వల ద్రోయవచ్చును.

రాజు:—(నవ్వుచు) కోరిక సిద్ధించునుగావున నీవందు క్రీడింతువు. నేనన్ననో దుర్లభమైన కోర్కెగల యాత్మనెట్లు వినోదింపఁ జేయుదును.

విదూ:—నీవు పూజ్యురాలగు నూర్వశికి దృష్టిగోచరుఁడవైతివా?

రాజు:—ఉఁ అట్లైననేమి?

విదూ:—అట్లైన నాపె దుర్లభగాదని తలచెదను.

రాజు:—ఇది నీకు భిక్షుపాత్రమని తెలిసికొమ్ము.

విదూ:—నీవిట్లనుటచేత నాకొక వింతయూహ పెంపొందుచున్నది. వికృతాకారముగల నేనుబలెఁ బూజ్యురాలగు నూర్వశియు రూపమున నద్వితీయయేనా?

రాజు:—మాణవకా! ఆమెను గూర్చి ప్రత్యవయవవర్ణనము శక్యము గాదు. సంక్షేపముగా చెప్పెదను వినుము.

విదూ:—సావధానుడ నైతిని.

రాజు:—గీ. భూషణమ్ములకెల్ల దాభూషణమ్ము
నవ్యమండనవిధికి మండన విశేష
ముపమకొప్పినయట్టి ప్రత్యుపమ యగుచు
నెచ్చెలీ! యూపె నెమ్మేను నెగడుఁజూవె.

విదూ:—అందుచేతనేగదా నీవు దివ్యరసాభిలాషివై వైచాతకవ్రతమును స్వీకరించితివి.

రాజు:—ఉత్కంఠితున కేకాంకితముదప్ప వేరుశరణములేదు. కావున నీవు ప్రమదవనమునకు మార్గము చూపింపుము.

విదూ:—(తనలో) ఇంక గతియేమి! (ప్రకాశముగా) ఇటు ఇటు (పరిక్రమించి) ఈ ప్రమదవనముచేత ప్రేరేపింపబడెనో యన దక్షిణ మారుత మాగంతకుడ వగు నీకెదురోకలు నెరపు చున్నది.

రాజు:—ఈ విశేషణమీవాయునకు తగియే యున్నది. ఇదిగో చూడుము.

గీ. మాధవీమంజరిని ముట్టి మధురసమ్ము
వెల్లివిరియించి మల్లికావల్లి నెనసి
చెలఁగి యాడించి స్నేహదాక్షిణ్యయోగ
కలన నీతండు కామినాఁ గానుపించె.

విదూ:—నీయభినివేశముకూడ యిట్టిదే యగుఁగాక! (కొంచెము నడచి) ఇది ప్రమదవనద్వారము ప్రవేశింతువుగాక!

రాజు:—ముందు నీవు ప్రవేశింపుము (ఇద్దఱును బ్రవేశింతురు.)

రాజు:—(ఎదుటచూచి) వయస్యా నేనాపదనుండి తప్పించుకొనుటకే ప్రమదవన ప్రవేశమునుగూర్చి చక్కగా నాలోచించిన వాఁడనుగాను.

గీ. సత్వరము నేను తాపోపశాంతిఁబడయఁ
బ్రమదవనవాటికా భ్యంతరాళమునకుఁ
జేరికొన గోరినట్టి యీతీరు సఖుఁడ!
వరద కెదురీదుటయెగాక మఱియుఁ గేమి?

విదూ:—అదెట్లు?

చం. సులువుగ బొందరానిదగు చోద్యపువస్తువు నాససేయుటం
జెలఁగి మథించె నాయెదనుజిత్తజుఁ డప్పుడెయిప్పుడన్ననో
యల మలయానిలుండు డుగుటాకుల డుల్పఁజిగుళ్ళుదోచె ను
జ్జ్వలముగఁ గేళికావన రసాలములందిఁక చెప్పనున్నదే.

విదూ:—దురపిల్లకము. కొలదికాలముననే మన్మథుడు నీకిష్టసంపాదియై సుఖమును జేకూర్పగలడు.

రాజు:—బ్రాహ్మణవాక్యము ప్రతిగ్రహించితిని.

(పరిక్రమింతురు.)

విదూ:—వసంతుడవతరించెనని సూచించుచున్న ప్రమదవన రామణీయమును దిలకింపుము.

రాజు:—ఎల్లతావులను దిలకించుచున్నాను. ఇదిగో ఇక్కడ.

ఉ. కేళివనస్థల్లైనె తుదలస్త్రీసఖమల్లెరుపమ్యో గోరుటల్
జేవురుడాలుఁగీలుకొన చిన్నియశోకము విచ్చనయ్యెఁ గ్రొ
మ్మావిగుళుచ్చమిప్డిపుడె మైకొను పుప్పొడినొప్పె ముగ్ధతా
యావనమధ్య సంధిగతమై మధురలక్ష్మియెసంగెఁజూచితె.

విదూ:—గండుతుమ్మెదల త్రొక్కిడిచే రాలిన కుసుమపరంపరలచే బరపై స్వయముగా నిన్ను పచరించుచున్నట్లు దోఁచుచు మణి శిలాపట్టమమర్పబడియున్న యీమాధవీ లతామండపము నీకొఱకు నిరీక్షించుచున్నది. కావున దీని ననుగ్రహింపుము.

రాజు:—నీవుకోరినట్లే చేసెదను.

(పరిక్రమించి కూర్చుందురు.)

విదూ:—ఇచ్చట సుఖాసీనుఁడవై సుకుమార లతావిలాసముల విలోకించుచు నూర్వశినిగూర్చిన నుత్కంఠను గ్రోఁశిసేసి మరతువుగాక.

రాజు:—(నిశ్వాసమువిడిచి)

చం. ప్రమదవనంపుఁ దీవలివె వంగినకొమ్మలఁ బువ్వురెమ్మలన్
దమిని ఘటింపజాలినను నాటకమున్నది వీనిపైని తా
శమును మదీయదృష్టి యల సామనసాంబురుహేక్షణా సురూ
పముగనుటాది స్థైర్యమును బాయఁగ నోటనుజేసి నెచ్చెలీ!

కావున నేను సఫలమనోరథుడనగునట్లు నుపాయ మాలోచింపుము.

విదూ:—(నవ్వి) ఓహో! పూర్వ మహల్యాకాముకుండైన మహేంద్రునకు వైద్యుడైన చంద్రుడును నీకె నిప్పుడూర్వశికై నుత్తలపడెదు నాకు నే నున్మత్తులము.

రాజు:—అట్లుకాదు. అతిస్నేహము కార్యదర్శియగును.

విదూ:—ఇదిగో ఆలోచించెదను. కాని నీవు విలపించుచు నా సమాధిని భంగమొనర్పకుము. (అని ధ్యానము నటించును.)

రాజు:—(నిమిత్తమును సూచించి తనలో)

గీ. తలపనిది మన్మథుని చేష్టితంబకాని
సులభగాదల్ల సంపూర్ణసోమవదన!

ప్రార్థనాసిద్ధి యెన్నరైన పట్లఁగాలె
నెనసె నిర్వృతి నొక్కమ్మడిని మనంబు.

(ఆశతో నుండును.)

[అంత నాకాశయానమున నూర్వశియుఁ జిత్రలేఖయు బ్రవేశింతురు]

చిత్ర:—చెలీ! అకారణముగా బయలు దేరితి వెచ్చటికి?

ఊర్వ:—సఖీ! అప్పుడు హేమకూటశిఖరమున క్షణము సేపు లతా విటపము నా యాకాశగమనమునకు నడ్డుగలిగించినప్పుడు నన్నుఁజూచి నీ వపహసింతివిగదా! ఇప్పుడు నన్ను బ్రశ్నించ దవేమి?

చిత్ర:—ఓహో రాజర్షియగు నప్పురూరవుని చెంతకా యిప్పుడు బయలు దేరితివి?

ఊర్వ:—ఇది నేను సిగ్గువిడచి చేసినప్రయత్నము.

చిత్ర:—అట్లయిన ముందుగా నెవరిని పంపితివి?

ఊర్వ:—హృదయమును.

చిత్ర:—అట్లయిన నీవే ముందుగా దూరమాలోచించుకొనుము.

ఊర్వ:—నన్ను నియోగించినవాఁడు మదనుఁడుగదా! కావున నిందు నేను నిశ్చయించదగిన దేమున్నది.

చిత్ర:—ఇక నేను చెప్పదగిన దేదియు లేదు.

ఊర్వ:—కావున నొకమార్గముపదేశింపుము దానివలన మనకెట్టి యంతరాయమును కలుగకుండుఁగాక!

చిత్ర:—అట్లయిన నిశ్శంకముగ నుండుము. మఱచితివా యేమి? దేవతాగురుండగు భగవానుడు బృహస్పతి "అపరాజిత" యనెడు శిఖాబంధనవిద్యను మన కుపదేశించి దేవశత్రువులు మనల నేమియు చేయకుండునట్లు సేసినాఁడుగదా!

ఊర్వ:—నేను హ్రీయముననే మఱచిపోయితిని.

[సిద్ధులమార్గమున పరివేశించి]

చిత్ర:—సఖి ఇదిగో భగవతియగు భాగీరథీతో యమున సంగమించుటచే మిగుల పావనములైన జలములయందు తన్నుచూచికొనుచున్నదో యన జూపట్టుచు ప్రతిష్ఠాన నగరమునకు శిఖామణిభూతమగు నారాజర్షి భవనమునకు చేరికొంటిమి.

ఊర్వ:—(చూచి) స్థానాంతరమున బొందిన స్వర్గమని చెప్పవలయునుగదా! (విచారించి) సఖి ఆపన్నులయెడ జాలిబూనెడు రాజర్షి యెచటనుండును?

చిత్ర:—నందనవనమున నొకభాగమనదగు నీప్రమదవనమున డిగ్గి తెలిసికొందము.

(ఇద్దరును దిగుదురు.)

చిత్ర:—(రాజనుచూచి సంతోషించి) సఖి ఇదిగో ఇతడు తొలుత నుదయించిన చంద్రభగవానుడువలె వెలుగొందుచు వెన్నలయోయన నోప్పునీకొఱకు నిరీక్షించుచున్నాడు.

ఊర్వ:—(చూచి) సఖి! ఇప్పుడు తొలుత చూచినప్పటికంటె మహారాజు మిగుల ధర్శనీయుడై కనపట్టుచున్నాడు.

చిత్ర:—అవును. కావున సమీపింతము రమ్ము.

ఊర్వ:—సఖి ప్రక్కనచేరియున్న వయస్యునితో నేకాంతమున జేరి యేదియో ముచ్చటించుచున్నాడు. కావున నేను తిరస్కరిణిచే మాటొడినదాననై యీయనప్రక్కనుచేరి విందునుగాక.

చిత్ర:—నీకిష్టమైనట్లు చేయుము.

(యథోక్తముగా నుందురు.)

విదూ:—వయస్యా దుర్లభప్రణయినీ సమాగమోపాయము నాలో చించితిని.

రాజు:—(ఊరకుండును.)

ఊర్వ:—ఈయనచే నర్థింపబడు దనయంతటిది ఇకలేదని భావించు కొనుచున్న ఈస్త్రీ యెవ్వతెయుండునో?

చిత్ర:—మానుషస్వభావము నవలంబించుచున్న దానవేమి?

ఊర్వ:—వెంటనే పరిభావముచేత తెలిసికొనుటకు జంకుచున్నాను.

చిత్ర:—ఉపాయ మాలోచించితినని చెప్పుచున్నాడుగదా!

రాజు:—అట్లయిన చెప్పుము.

విదూ:—నిద్రపొమ్ము స్వప్నమున సమాగమము గల్గును. లేనిచో పూజ్యురాలగు నూర్వశిని "జిత్తరువున" జిత్రించి చూచు చుండుము.

ఊర్వ:—(సంతోషముతో) తేలికహృదయమా! ఊరడిల్లు మూర డిల్లుము.

రాజు:—ఈరెండును సంభవములే.

మ. నళినాస్త్రప్రదరాళి నీహృదయమంతశ్శల్యమై దూలుటన్
గలలోఁ బొత్తునుగూర్చు నిద్రయెటు గల్గన్నేఱుచున్నాడు? న
చ్చెలువం జిత్రితఁజేయఁబోఁనడుమనే శీఘ్రింబుగానుర్లు న
శ్రులు నేత్రమ్ములఁ గ్రమ్మకుండ ననుబెచ్చో లేదుగా నెచ్చెలీ!

చిత్ర:—సఖి! వింటివా?

ఊర్వ:—వింటిని. కాని హృదయమునకిది చాలదు.

విదూ:—నామతివైభవమంతటిదే.

రాజు:—(నిశ్వాసముతో)

చ. ఎఱుగదొబిట్టుగాటమయి యేర్చెడు నాహృదయయార్తి నీపైనై
ర్జరమహిమమ్ముచే మదనురాగమెఱింగియురోసెనో ననున్
స్మరుఁడననింక నాపెదెసఁ జాగుమదీయ సమాగమేచ్ఛలన్
బరిణతికిందొలంచి నెఱిమాన్చి కృతార్థతఁ జెందుఁగావుతన్.

చిత్ర:—వింటివా!

ఊర్వ:—ఇసీ! ఇసీ! నన్నిట్లు భావించినాఁడు. ఎదుటబడి యీయ నకు ప్రత్యుత్తరమొసంగుటకు సమర్థురాలనైతిని. ప్రభావ ముచే కల్పింపబడిన భూర్జరపత్రిమూలమున ప్రత్యుత్తరమును సంఘటింపగోరుచున్నాను.

చిత్ర:—ఇది నాకిష్టమే.

ఊర్వ:—(తొందరబాటుతో బూర్జరపత్రమును పుచ్చుకొని చెప్పి నట్లుచేయును.)

విదూ:—(చూచి) బాబోయ్! బాబోయ్! యిదేమిటి పాముకుబు సమువోలె మనయెదుటబడినది.

రాజు:—(ఆలోచించి) అక్షరములు లిఖంపబడియున్న భూర్జర పత్రిమది.

విదూ:—పూజ్యురాలగు నూర్వశిమాౖెయుండి నీమొఱ్ఱవిని సమాను రాగసూచకము గాన నక్షరములువ్రాసి పడవేసియుండును గదా!

రాజు:—మనోరథములకు గతి కలుగకపోదు. (పుచ్చుకొని చదివి సంతోషముచే) వయస్యా! నీయూహ సరియైనదే.

విదూ:—అట్లయిన నీవు ఇప్పుడు శాంతింపవచ్చును. అందేమి లిఖంప బడియున్నదో వినగోరుచున్నాను.

ఊర్వ:—ఆర్యా మేలు. మేలు. నాగరకుడవైతివి.

రాజు:—వినుము (చదువుచున్నాడు.)

సీ. నీవు తలపోసినట్టుల నేను దేవ
యీవిధమ్ముగ నాదెస నీవులోన
నూనుననురక్తి నెఱుగనిదాననగుట
నిక్కమనుదేని యుదెవిను మొక్కమాట

గీ. లలితనందన వనవాయువులిటు సోఁక
కుమిలిపోనేల నాశరీరముకరమ్ము
మఱియుమామక తల్పాయమాన పారి
జాతములు నిట్లు కమిలిపో హేతువేమి?

ఊర్వ:—ఇఁక నిప్పుడేమనునోగదా!

చిత్ర:—కమళనాళములుగానైన యవయవములే చెప్పుచున్నవి గదా!

విదూ:—భాగ్యవశమయిన యాకలిగొన్న నాకు నిమంత్రణము దొఱకునట్లు నీకును నాశ్వాసనము సంప్రాప్తించినది.

రాజు:—ఆశ్వాసమని చెప్పెడిదేమి?

చం. సమహృదయానురాగ పరిశంసకమై లలితార్థబంధమై
యమరికరావరోల్లిఖితమై తగు పత్రికతోక్తియొప్ప బ
ద్ధమ్ముమెగుపొంద విస్తరిలుకన్నులుగల్గు మదాననంబుతో
సుమిళితమై యొసంగు నలసుందరియాననమోయనర్ఘసఖా!

ఊర్వ:—ఇప్పుడు మనమిద్దరమును ప్రేమను సమముగా పంచుకొంటిమి.

రాజు:—వయస్యా వ్రేళ్ళయందలి చెమటచే నక్షరములు చెదరిపోవచ్చును. కావున ప్రియస్వహస్తపు పత్రమును నీవు దాచియుంచుము.

విదూ:—(పుచ్చుకొని) పూజ్యురాలగు నూర్వశి యిప్పుడు నీమనో రథమునకు పూవుని చూపించి ఫలవిషయమున విపరీతముగా ప్రవర్తించునా ?

ఊర్వ:—నెచ్చెలీ! యిచ్చటికి చేరుకొనుటచేఁ గల్గిన జంకుచే నొగిలి యున్న హృదయమును నేను చక్కబఱచుకొనునంతలో నీవు యీయనకుఁ గన్పించి నేనుఁ బల్కుటకుదగిన దానిని వ్రాసివ్వుము.

చిత్ర:—అట్లే (అని తిరస్కరణిని తీసివైచి రాజును సమీపించి) జయము, జయముమహారాజుగారికి.

రాజు:—(హర్షముతో) స్వాగతము నీకు శోభనవతీ !

గీ. అల చెలింబాసి యిటులొంటివగుట నాఁటి
మొలమిఁ గూరుపలేవైతివిపుడు నాకుఁ
బ్రథమమునఁగూడలింజూడఁబడి యనంత
రమున గంగవినాదోఁచు యమునవోలె.

చిత్ర:—మొదట మేఘమును పిమ్మట మెరపునుంగాదా కానఁబడును.

విదూ:—(అపవారించి) ఏమి ఈమె యూర్వశిగాదా ఆపూజ్యురాలి కిష్టురాలగు నెచ్చెలియా ?

చిత్ర:—ఊర్వశి మహారాజుగారికి శిరమువంచి నమస్కరించి యిట్లు విన్నవించుకొనుచున్నది.

రాజు:—ఏమని ఆజ్ఞాపించినది.

చిత్ర:—"దుష్టరాక్షసునిచే కలిగిన సంకటపాటున నాఁడు మహారాజుగారే నాకు శరణమైరి. అట్టి నేను మీదర్శనముచే మదనుని బారికగ్గమై చెప్పరానిబాధకు లోనైతిని. కావున మఱల నేనిప్పుడు మహారాజుగారి జాలిపాటునకు పాత్రమునై యున్నాను" అని.

రాజు:—భద్రముఖీ !

చం. కనుఁగవపండువైన యలకాంత సముత్సుకతయ్యెనంచు వా
కొనెదవుగాని యాపెకయిశుండు పురూరవుఁజూడ వీస్మర
ప్రణయము తుల్యమిర్వురకుఁ గ్రాగిన యిన్మనుఁగ్రాఁగినట్టిదా
నినుమున మేళవించుటది యెంతయుఁ బోలునుగాదె మానినీ.

చిత్ర:—(ఊర్వశిని సమీపించి) సఖీ! రమ్మ. నీకంటెను మిక్కిలి నిర్దయుడైన మన్మథునిఁజూచి నేనిప్పుడు నీప్రియతమునికి దూతికనైతిని.

ఊర్వ:—(తిరస్కరిణిని దీసివైచి) నన్నప్పుడే విడిచితివేమి ?

చిత్ర:—ఇఁక నొకముహూర్తమున నెవరినివిడుతురో తెలిసికొననై యున్నాను లెమ్మ.

ఊర్వ:—(రాజును సమీపించి సిగ్గుతో) జయము, జయము మహారాజుగారికి.

రాజు:—సుందరీ !

గీ. ఆ సహస్రాక్షునకుఁదక్క నన్యజనున
కెవనికొదవని జయశబ్ద మెవనిఁగూర్చి
వ్యవహరించితివీవిప్పు డట్టినేను
నిరుపమాన జయమ్ముచే నెగడఁగంటి.

(చేతితో బట్టి కూర్చుండఁబెట్టికొనును.)

విదూ:—పూజ్యురాలా ! రాజునకు ప్రియసఖుడగు నీ బ్రాహ్మణునకు నమస్కరింపనక్కరలేదా ?

ఊర్వ:—(నవ్వుచు నమస్కరించును.)

విదూ:—స్వస్తియగుగాక !

[తెరలో దేవదూత]

చం. భరతమునీంద్రుఁడష్టరస భాసురమై తగునే ప్రయోగముం
గఱపెనో మీకు నిప్పుడది కమ్రతరాభినయోల్లసత్కళా
గరిమవిశేషసంగతముగాఁ బ్రకటింపఁబడంగ దాని న
బ్బురముగఁ జూడఁగోరెఁగ్రతు భుక్పతి దిక్పతివర్గయుక్తుఁడై.

(అందరును చెవియొగ్గుదురు ఊర్వశి విషాదము నటించును.)

చిత్ర:—ప్రియసఖి దేవదూతమాటను వినిపించుకొనెనా? (రాజును చేరి) మహారాజుగా రనుమతింతురుగాక!

ఊర్వ:—నానోట మాటవచ్చుటలేదు.

చిత్ర:—మహారాజా! ఈపె పరాధీనురాలుకాదా! కావున మహారాజుగారిచే ననుమతింపబడి దేవతలవలని యపరాధమునుండి తొలగుగాక!

రాజు:—(ఎట్లో మాటనుసవరించుకొని) మీయొడయుని నియోగమునకు నేనెప్పుడును ప్రత్యర్థినిగాను. నేను మీకు స్మరింపదగినవాడను.

ఊర్వ:—(వియోగదుఃఖమును నిరూపించుచు సఖితోగూడ నిష్క్రమించును.)

రాజు:—(నిట్టూర్పుతో) వయస్యా! నేత్రములకిప్పుడు వైఫల్యము ఘటిల్లినదన్నమాటయే.

విదూ:—(పత్రమును చూపగోరును) – ఇదిమఱి – (అర్ధోక్తియందే తనలో) ఛీ! ఛీ! ఊర్వశీదర్శనముచేత భ్రమచెంది నేను చేతినుండి భూర్జపత్రము తెలిసికొననేరనైతిని.

రాజు:—శోభనుడా! ఏమియో చెప్పబోయినట్లున్నావే.

విదూ:—నీవు నిరాశుఁడవుగాకుము. ఊర్వశి నీయందు గాటముగా భావమును నెలకొల్పియున్నది. నీయందలి యనురాగము నాపె సడలించుకొనదు.

రాజు:—నాఅభిప్రాయమును నిదియే. ఆపె తరలిపోవునప్పుడు

గీ. ఒడలిపైఁ దనకధికార మొదవకుంట
తనకువశమైనహృదిమాత్రము వయస్య
పొలతినాయందు నిలిపిన పొలుపుదోఁచెఁ
జనదు కంపానుమేయని శ్వసితకలన.

విదూ:—(తనలో) ఇక నిప్పుడు పూజ్యుడగు వయస్యుడు భూర్జ పత్రిముమాట తలపెట్టునని నాకు గుండెలు తల్లడిల్లుపోవు చున్నవి.

రాజు:—ఇప్పుడీక నాదృష్టిని దేనియందు లగ్న మొనర్తును? (స్మరించి) ఆఁ అవును. ఆ భూర్జపత్రము నిటుదెమ్ము.

విదూ:—(విషాదము నటించును) హారా! కనుపట్టుటలేదు. ఊర్వశి మార్గమునే యనుసరించిపోయినది.

రాజు:—మూఢుఁడెప్పుడును ప్రమాదముననే పడుచుండును. వెదకి చూడుము.

విదూ:—(లేచి) ఇక్కడ నుండవచ్చును. నిక్కడ నుండవచ్చును. (వెదకుట నభినయించును.)

[దేవియగు కాశీరాజపుత్రి సపరివారముగ ప్రవేశించును.]

దేవి:—ఓసి! నిపుణిక ఆర్యుడగు మాణవకునితోఁకూడుకొని యార్య పుత్రుడిపుడీ లతాగృహమున ప్రవేశించెనని నీవు చెప్పిన మాట నిక్కమేనా?

నిపు:—దేవీ! నేనెప్పుడైన వేఱుగా విన్నవించి యెఱుగుదునా?

దేవి:—అట్లయిన నేనిప్పుడీ తీవలమాటు నిలిచి వీరి నర్మలాపము లను విందునుగాక. నీవుచెప్పినది నిజమా కాదా యని యప్పుడు నిశ్చయించుకొందును.

నిపు:—దేవిగారి చిత్తము.

దేవి:—(పరిక్రమించి) నిపుణికా! ఇదేమిటి? మలయానిలవేగమున పాతగుడ్డపేలికవలె నేదో యిటు కొనివచ్చుచున్నది.

నిపు:—(ఆలోచించి) భట్టినీ! త్రిప్పిచూడగా నక్షరములు గనబట్టుచున్న భూర్జపత్రమిది. కట్టా! ఇది దేవిగారి కాలియందే తగుల్కొన్నది. (పుచ్చుకొని) చదువుదునా!

దేవి:—ఊఁ చదువుము. విరుద్ధముగాలేనిచో వినెదను.

నిపు:—(అట్లుచేసి) భట్టినీ! ఇదె వదంతిగానున్నది. ఇది మహారాజుగారినిగూర్చి యూర్వశి రచించిన కావ్యబంధమని తోచెడిని. ఆర్యుడగు మాణవకుని ప్రమాదమున నిది మనచేతిలోపడినది.

దేవి:—అట్లయిన దీనియర్థమును గ్రహించుకొందును.

నిపు:—(రాజుచదివినదేచదువును.)

దేవి:—నేనిప్పుడిదియే కానుకగాబెట్టి యాయప్సరఃకాముకుని దర్శించెదను. (అని పరిజనసహితముగా లతాగృహమునుగూర్చి పరిక్రమించును.)

విదూ:—ఓహో వయస్యా! ఇదేమిటి? గాలివశమున కొట్టఁకొనిపోవుచుఁ బ్రమదవన సమీపమందలి క్రీడాపర్వత ప్రాంతమున గనుపట్టుచున్నది.

రాజు:—(లేచి) భగవానుడా! వసంతప్రియుడా! దక్షిణమారుతుడా!

చం. సురభినిరాశియూ సుమ రజోభరముంగొనిపొమ్ము తావికై
యుఱకహరింపనేల వలపోడుచు మద్దయితా స్వహస్తమున్
బఱుపగు నుత్తలమ్ముడిపి మన్మథస్మరార్తుల నిట్టివంచు నీ
వెఱుగవె తొల్లిఁగామకుఁడవేగద నీవును నంజనార్థమై.

నిపు:—దేవీ నీకొఱకే వెదకులాట జరుగుచున్నది.

దేవి:—చూచుచున్నాను.

విదూ:—వాడిన కేసరపుష్పమువంటి కాంతిగల నెమలికన్నుచే మోసపోయితిని.

రాజు:—నేనెల్లవిధములం జెడితిని.

దేవి:—(సమీపించి) ఆర్యపుత్రా! తొందరపాటు వలదు. ఆభూర్జపత్రి మిదిగో.

రాజు:—(సంభ్రమముతో) ఓహో దేవియా! దేవీస్వాగతము.

విదూ:—(అపవారించి) దురాగతము సంభవించినది.

రాజు:—(జనాంతికముగా) వయస్యా! యిపుడు చేయదగిన ప్రతివిధానమేమి?

విదూ:—దొంగసొత్తుతోగూడ పట్టుబడిన కుంభీరకుడు నోరెత్తుటకున్నదా?

రాజు:—(అపవారించి) మూఢా ఇది వెటకారమునకు సమయము గాదు. (ప్రకాశముగా) దేవీ! దీనికొఱకుగాదు. నా వెదకులాట ఈప్రయత్నము మఱియొకదానికొఱకు.

దేవి:—ఆత్మసౌభాగ్యమును కిది తగియేయున్నది.

విదూ:—పూజ్యురాలా! యీయనకు భోజనప్రయత్నము శీఘ్రముగా చేయుము. దానిచేగాని యీయనకు పైత్యము తగ్గదు.

దేవి:—నిపుణికా వయస్యునికి బ్రాహ్మణుఁ డూరట గల్గించుచున్నాడు. ఇది శుభమేగదా.

విదూ:—పూజ్యురాలా భూతముఁగూడ భోజనముచే నూరట బొందునుగదా.

రాజు:—మూర్ఖా! నన్ను బలాత్కారమున నపరాధి నొనర్చుచున్నావు.

దేవి:—మీనేరమేమియులేదు నేనే నేరముచేసినదానను. ఎట్లన మీకు వెగటుగల్గునట్లు మీయెదుటబడి నిలిచితిని. (అని కోపమున బయలుదేరును.)

రాజు:—గీ. నేరమొనరించిన జనుండ నేనుగాన
కోపమునువీడి యిపుడు దేర్కొనుము దేవి
సేవ్యజనములు కినియఁగాంచెదరయేని
తప్పు దాసునదేయంటఁ దగవుఁగాదె?

దేవి:—నేను తేలికహృదయముగలదానను గాన నీయనునయము నాదరింపఁజాలనున్నాను. కాని యిట్లెపుడు నిర్దాక్షిణ్యనై పిమ్మట పశ్చాత్తాపపడనగుదునేమోయని జంకుచున్నాను. (రాజునువిడిచి పరివారముతోఁగూడ నిష్క్రమించును.)

విదూ:—వర్షాకాలపు నదివలె దేవి తేర్కొనకయే వెడలినది. కావున లెమ్ము.

రాజు:—(లేచి) వయస్యా యీచొప్పులోకమునను్న దేచూడు.

చం. ప్రణయరసమ్ము చిప్పిలని వట్టిప్రియోక్తులు వేయియేనియుం
బను పడడాసివల్లభులొనర్చెఁడు లాలనలొక్కలేశముం
జొనుపరు దద్విధిజ్ఞులగు జోషలు నెమ్మదినెట్టిపట్టునన్
గొనబులులేకరాగరమకుండికవెల్గెడు రత్నముంబలెన్.

విదూ:—పూజ్యుడవగు నీకిది తగియేయున్నది. కండ్లకలకచే మిడి కేడువాడెదుట వెలుగు దీపమును సహించలేడుగదా.

రాజు:—అట్లుగాదు. ఊర్వశీగతమానసుడనై యున్నను దేవియెడ నెప్పుడును తొల్లిటియప్పుడును యట్టి బహుమానముగలవాడనే. కాని ప్రణిపాతమును నుల్లంఘించినదికావున నాపెదెస నేను ధైర్యమవలంబించవలసినది.

విదూ:—నీకట్టి ధైర్యమే కలుగునుగాక! ఆకలిగొన్న బ్రాహ్మణుని జీవితము నిలబెట్టెదవుగాక! స్నానభోజనములకిది సమయము గదా!

రాజు:—(మీదికిచూచి) పగలు సగపాలుగడచినది.

చం. చొరెదఱుమూలసీమ వడ స్రుక్కి మయూరము, కొండగోఁగు గ్రో
వ్విరి మొనవ్రిచ్చియుండొడిగె భృంగము బిట్టుకుకుందునీరముం
దొరగుచు మెట్టదామరను దూరెను బెగ్గురుసొక్కి పంజరాం
తర శుకమూససేసె జలధారకుఁ గేళిగృహాంగణస్థలిన్.

ద్వితీయాంకము

సమాప్తము.

శ్రీ

విక్రమోర్వశీయము

తృతీయాంకము

[అంత భరతశిష్యు లిద్దఱు ప్రవేశించుచున్నారు.]

ప్రథ:—మిత్రమా! పల్లవా! మన గురువుగారు మహేంద్రసదనమున కేగుచు తన్ను వెంబడించుటకు (మూటమోయుటకు) నిన్నును, యగ్నిశరణ పరిరక్షణకు నన్నును నియోగించిరి గదా! కావున నిన్నివిషయ మడుగుచున్నాను. గురువుగారి ప్రయోగముచే దివ్యసభ సంతోషించెనా?

ద్వితీ:—గాలవా! సంతోషించెనో లేదో నేనెఱుఁగను. సరస్వతి విరచిత లక్ష్మీస్వయంవరమను కావ్యబంధముగల తత్ప్రయోగము జరుగునప్పుడా యూరసాంతరములందు సభమాత్రము తన్మయమాయెను. కానీ,

ప్రథ:—నీవాక్యాశేషము దోషమున కవకాశ మిచ్చుచున్నట్లు కనపట్టుచున్నదే!

ద్వితీ:—అవును, అప్రియోగమం దూర్వశినోట వెలువడిన యొకా నొకమాట ప్రమాదముచే దోషయుక్తమయ్యెను.

పరిధ:—అదెట్లు?

ద్వితీ:—వారుణీభూమికను ధరించిన మేనక లక్ష్మీభూమికను ధరించిన యూర్వశినిజూచి, సఖీ, త్రిలోకములయందలి మేటి పూరుషులును, కేశవునితోగూడ దిక్పాలకూటను నిపుడిచట సమాగతులైరి. కావున నీభావ మెవ్వరియందు లగ్నమైనది? అని యడిగెను?

పరిధ:—తరువాత, తరువాత.

ద్వితీ:—అపుడామె పురుషోత్తమునియందని చెప్పుటకుమారు పురూరవునియందని చెప్పెను.

పరిధ:—ఇంద్రియములు భవితవ్యత ననుసరించియే యుండునుగదా! గురువుగారప్పు డామెపై గోపింపలేదా?

ద్వితీ:—గురువుగా రామెను శపించిరి. అంత మహేంద్రుఁ డామె ననుగ్రహించెను.

పరిధ:—అదెట్లు?

ద్వితీ:—"నీవు నాయుపదేశము నతిక్రమించితివి గావున దేవతా సంబంధమైన స్థానము నీకు లేకపోవునుగాక!" ఇది యూర్వశినిగూర్చి గురువుగారి శాపము. అంత ప్రేక్షణావసానమున మహేంద్రుఁడు లజ్జచే మొగము వంచియున్న యూర్వశిని జూచి "నీవెవ్వనియందు భావమును నిల్పితివో యాతఁడు నాకు రణసహాయుఁడు. ఆరాజర్షికి నీవిఁక బ్రియమాచరింపుము. సంతానవంతుఁ డగువఱకును నాపురూరవునిఁజెంత నుండుము." అని పలికెను.

ప్రథ:—పురుషాంతర చిత్తవృత్తి నెఱుంగనేర్చిన మహేంద్రునకిది తగినచొప్పు.

ద్వితీ:—(సూర్యునిజూచి) మనము కథాప్రసంగమున నభిషేకవేళను మఱచి గురువుగారి కపచారము మొనర్చితిమి. కావున వారి చెంతకే చేరుదము. రమ్ము.

(నిష్క్రమింతురు.)

ఇది విష్కంభము.

[అంత కంచుకి ప్రవేశించుచున్నాఁడు.]

కంచు:—

మ. తొలిప్రాయమ్మున నర్థలబ్ధికయి గేస్తుల్ సాలయత్నింతు ర
వ్వల విశ్రాంతివహింతు రాత్మజులపై భారంబర్పించి, కే
వల సేవాకృతిచొప్పు మామకవయఃపాకంబనన్ మేనిని
చ్చలుఁ బీడించునయారె! యంతిపురి రక్షావృత్తి కష్టంబహో!

(పరిక్రమించి)

నియమమును బూనియున్న కాశీరాజపుత్రి నన్నుబిలిచి "నేను వ్రతపరిపూర్తికొఱకు గోపమును విడచిపెట్టి నిపుణికాముఖమున మహారాజుగారిని యిదివఱకే ప్రార్థించియుంటిని. నామాటగా నీవిప్పుడు మఱల దానినే మహారాజుగారికి విన్నవింపుము" అని యాజ్ఞాపించెను. కావున నేనిపుడు సంధ్యాజపమును ముగించికొనియున్న మహారాజుగారిని చూచెదను. (పరిక్రమించిచూచి) ఔరా! రాజగృహమునందు, సంధ్యా

కాలవ్యాపారము మిక్కిలి రమణీయము గదా! ఇదిగో యిచ్చట,

చం. మలచిన బొమ్మలోయన నెమళ్లులగూర్కెను వాసయష్టులన్
వెలువడు ధూపధూమములు నెక్కొనెజూర్లను గువ్వలోయనన్
నిలిపిరి చేర్మినంతిపురి నిర్మలవృద్ధుల మేలిపూఁబలు
ల్వ్యాలిచెడుచోట్ల సంజనిదె! ప్రోజ్వలమంగళ దీపకావళుల్.
(తెరవంకజూచి) ఓహో! దేవరవారిటే వచ్చుచున్నారు.

చం. పరిజనభామినీ నికరపాణికతోజ్జ్వల దీపకావళీ
పరివృతుఁడైన యీనృపుఁడు భాసిలజొచ్చి నయూరె సానులం
బెరిగిన కొండగొఁగు విరిపిండులుచుట్టు నెంసంగ భక్షము
ల్గొరవడనట్టి మేటినడగొండవిధమ్మున దర్శనీయుఁడై.
కావున యితనిదృష్టి పథముననిలిచి నిరీక్షించుచుందు.

[అంత చెప్పబడినచొప్పున రాజును, విదూషకుఁడును ప్రవేశింతురు.]

రాజు:—(తనలో)

గీ. కార్యధురిలోన నుత్కంఠ గలిసిపోవ
వెతకుఁబొల్గాక వెడలబుచ్చితిని బవలు
నిర్వినోదతకతన బల్విడుపుఁజెందు
ప్రహరములతోడి నిశనెట్లు పాయఁద్రోతు.

కంచుకి:—(సమీపించి) దేవా! జయము, జయము! దేవి యిట్లు విన్నవించుచున్నది. "మణిహర్మ్యమను సౌధశిఖరమున చంద్ర భగవానుఁడు చక్కగాఁ గనఁబడును. అచ్చటికిఁ జేరవచ్చిన దేవరవారితో గలిసి నేను రోహిణి సంయోగమగువఱకును నిరీక్షింపనై యుందును." అని

రాజు:—ఆర్యా! లాతవ్యా! నీయిష్టముచొప్పునఁ బ్రవర్తింపవచ్చు నని దేవితో విన్నవింపుము.

కంచుకి:—చిత్తమట్లే (నిష్క్రమించును.)

విదూ:—వయస్యా! దేవివ్రతముకైఁబూనిన యీప్రియత్నము పరమార్థతతోకూడినదేనా? పూజ్యురాలగు దేవి పశ్చాత్తాపము నొందినదై వ్రతమను మిషచేతనీ ప్రణిపాత నిరాకరణమును మాపుకొనఁగోరియున్నదని తలచెదను.

రాజు:—నీవుచెప్పినది సరియైనదే.

చం. పదములఁ్రవాలి వేడికొను పట్టునఁబట్టినపట్టు లేశము
న్వదలక త్రోసిపుచ్చి పిదపన్ దయతానుపయోక్తులంగడున్
హృదయము తప్యమానమయి యెంతయు నొచ్చినగూడసైచియె
య్యదొ మిషచేతమాత్రమె బయల్పడసేతురు లజ్జమానినుల్.

ఇకను మణిహర్మ్య సౌధమ్ముమీఁదికి దారిఁజూపుము.

విదూ:—ఇటునిటు: ఇదిగో! గంగాతరంగమునకు సాటివచ్చు శోభగల మా స్ఫటికసోపానంపు మార్గమున ప్రదోషసమయమున రమణీయమగు మా మణిహర్మ్యము నధిరోహింపుము.

రాజు:—నీవు ముందధిరోహింపుము.

(అందరును సోపానారోహణమును నటింతురు.)

విదూ:—(నిరూపించి) ఓహో! చంద్రోదయము సమీపించినట్లే యున్నది. చీఁకటి తొలగిపోవుచుండుటచేఁ బ్రాచీముఖము మనోజ్ఞమై కనుపట్టుచున్నది.

రాజు:—నీవు చక్కఁగాఁ జెప్పితివి.

గీ. ఉదయగిరి ప్రాంతమాటయియున్న విధుని
కరకదంబము చీకట్లఁ దరిమియైవ

ముంగురులనెత్తికట్టిన మురువుఁదోప
జెలగెఁ గనుపండువగుచుఁ బ్రాచీముఖమ్ము.

విదూష:—ఓహో! యిదిగో పులకండపుఁగుడుమునకు సాటివచ్చు శోభతో ద్విజాతులరాజు పొడ తెంచినాడు.

రాజు:—(నవ్వుచు) ఎల్లప్పుడు కుక్షింభరులకు తిండిమీద నేధ్యానము (దోయిలివట్టి నమస్కరించుచు) భగవానుఁడా! యోమవతీ కళత్రా!

మ. రవిలోఁజొత్తువు శిష్టులౌ బుధులకర్మశ్రేణిసాగంగ, తృ
ప్తివడంజేతువు, దేవతాపితృతతిం బీయూషమర్పించి, చీ
ల్తువు రేలం బరిజృంభమాణమగునస్తోకాంధకారంబు, ని
ల్తువు భూతేశుతలన్, సుధాకిరణ! మోద్దుంగేలు నీకియ్యదే.

(అని నిలచును.)

విదూ:—బ్రాహ్మణునిద్వారా తెలుపఁబడుచున్న స్వవాక్యములు గల నాపితామహునిచేత ననుజ్ఞాతుండవయి యాసనమున గూర్చుండుము. నేనును సుఖాసీనుఁడ నయ్యెదను.

రాజు:—(విదూషకుని మాటచొప్పున కూర్చుండి పరిజనమునఁజూచి) చక్కగా వెన్నెల వ్యాపించుచున్నది. కావున నీకరదీపికలతో పనిలేదు. కావున మీరు విరమింపుడు.

పరిజనులు:—దేవర యాజ్ఞాపించినట్లే చేయుదుము.

(అని నిష్క్రమింతురు.)

రాజు:—(చంద్రునిజూచి) వయస్యా! యిఁక నొక్కముహూర్తములో దేవి యిచ్చటకు రాగలదు. ఇంతలో నేకాంతమున నాయవస్థ నీకు దెలిపెదను.

విదూ:—ఆపె కనబడినదాయేమి? అట్టి యనురాగమును దలంచి ప్రాణము లుగ్గబట్టియుండుట సాధ్యమేకదా!

రాజు:—అగునుగాక! నామనఃపరితాపము ప్రబలమైనది.

గీ. విషమ పాషాణ సంకట వీథియందు
వడిపడల మిట్టిపడు నేటి వఱదవోలె
కూటమికి నడ్డుగలిగించి కుసుమశరుఁడు
వేయిమడుగులు పెరిగి జృంభింపఁజొచ్చె.

విదూ:—ఇట్లు మిగుల కృశించిన గాత్రములతో శోభిల్లుచున్నావు గావున నీకచిరకాలముననే ప్రియాసమాగమము చేకూర వచ్చునని నాకు దోచుచున్నది.

రాజు:—(నిమిత్తమును సూచించి)

గీ. ఆసపుట్టింపఁజాలినయట్టి మేలి
నుడులనీవట్టు లీనాఁడు కుడిభుజాగ్ర
మదరుటలచేత నూరట నొదవఁజేసె
నధికతాపార్తి కిటు లగ్నమైననాకు.

విదూ:—బ్రాహ్మణవచన మమోఘముగదా!

రాజు:—(ప్రత్యాశతో చూచును.)

[అంత నాకాశయానమున నభిసారికావేషముతో
నూర్వశియు చిత్రలేఖయుఁ బ్రవేశింతురు.]

ఊర్వ:—(తన్నుజూచుకొని) నెచ్చెలీ! చిత్రలేఖా! కొలది యాభరణములతోడను నల్లని చీరతోడను నలవరించి కొనఁబడిన యీనా యభిసారికావేషము నీకింపుగా నున్నదా?

చిత్ర:—దానినిఁబొగడుటకు తగినంత వాగ్వైభవము నాకడలేదు. కాని, నేను పురూరవుఁడను గాకపోయితినిగదా యని చింతించుచున్నాను.

ఊర్వ:—సఖీ! శీఘ్రముగా నన్నా శుభగుని నివాసమునకుఁ జేర్పుము. ఇది మన్మథుని యాజ్ఞయని యెఱుగుదువుగదా!

చిత్ర:—సఖీ! యిదిగో మార్పుచెందిన కైలాసశిఖరమోయనఁ జూపట్టు నీప్రియతముని సౌధమును జేరికొంటిమి.

ఊర్వ:—అట్లయిన నాహృదయము నపహరించిన యాచోరుడిప్పు డెచ్చట నున్నాఁడో, యేమి సేయుచున్నాఁడో ప్రభావమునఁ దెలసి చెప్పుము.

చిత్ర:—(ధ్యానించి తనలో) అగుగాక! దీనితో కొంతసేపు క్రీడించెదను. (ప్రకాశముగా) సఖీ! యితఁడు మనోరథలబ్ధమైన ప్రియాసమాగమసుఖము ననుభవించుచు భోగించుట కను వైన యవకాశమున నున్నాఁడు.

ఊర్వ:—(విషాదమును నటించును.)

చిత్ర:—ఈతని ప్రియాసమాగమచింత వేరెద్దియై యుండును.

ఊర్వ:—సందిగ్ధము నివారించుకొనుటకు నాహృదయము సమర్థ మైనదికాదు.

చిత్ర:—(చూచి) ఇదిగో! మణిహర్మ్యసౌధాగ్రమున నారాజ ఋషి కేవలమొక వయస్యునితోఁ మాత్రమే కూడియున్నాఁడు. కావున నీయనను సమీపింతము రమ్ము.

(ఇద్దరును దిగుదురు.)

రాజు:—వయస్యా! నా మదనబాధ యీరాత్రి యత్లేవిజృంభించు చున్నది.

ఊర్వ:—అర్థము ప్రకటముగానట్టి యీయనివాక్యము విని నాహృదయము కంపించుచున్నది. మనసంశయము నివారణమగువర కును మాటుననే యుండి యీయన స్వైరాలాపములను విందము.

చిత్ర:—అట్లేకానిమ్ము.

విదూ:—అమృతమును బిందుచున్న యీ చంద్రకిరణములను సేవింపుము.

రాజు:—వయస్యా! యిట్టివానితోఁ దీరునదిగాదీబాధ ఇటువినుము.

చం. పనుపడునట్టి క్రొవ్విరులపాన్పును, జంద్రకరమ్ము లెల్లమే
ననుదగుచందనమ్ము రతనాలసరమ్ములు నేరవింతయు
య్యనిమిషకాంత నాదు మదనార్తిని మాపునులేకయే కత
మ్మనగు తత్ప్రశంస భరముం గుదియింపగనోపు నెచ్చెలీ!

ఊర్వ:—హృదయమా! నీవు నన్నువిడచి యీయనయందు సంక్రమించినందులకు నీవిప్పుడు ఫలమును బొందితివి.

విదూ:—అవును. నేనును, శిఖరణిగాని, రసాలములుగాని లభింపని యప్పుడు వానిపేరు తలపెట్టుచో వానికొఱకువ్విళ్లూరుచు నూరట బొందుచుందును.

రాజు:—అవి నీకు లభింపగలవు.

విదూ:—నీవును నచిరకాలమునే యీవిడను బొందగలవు.

రాజు:—మిత్రమా! నేనిట్లు తలచెదను.

చిత్ర:—విను. విను. అసంతుష్టురాలా! విను.

విదూ:—ఎట్లు.

రాజు:—గీ. కుదిలిపడినట్టి యరదంపు కుదుపుకతన
నా పెయుంపంటినట్టి నామూఁపొకండె
ధన్యమైనది యలు నాదు తనువునందు
నికను దక్కినదెల్ల భూమికి భరంబు.

చిత్ర:—సఖి! యింకను నాలసించెదవేమి?

ఊర్వ:—(సవేగముగా సమీపించి) సఖి! నేనెదుట నిలచినను మహారాజుగారుదాసీనులైయున్నట్లు కనపట్టుచున్నది.

చిత్ర:—(నవ్వుచు) మిక్కిలి తొందరలో తిరస్కరణిని తీయుట మర చితివి.

[తెరలో]

ఇటునిటు దేవీ! (అందరును చెవియొగ్గుదురు.)

(సఖితోగూడ నూర్వశి విషణ్ణయగును.)

విదూ:—అయ్యబాబోయ్! దేవి సమీపించినది: కావున నోరు మూసుకొనియుండుము.

రాజు:—నీవును దాగియుండుము.

ఊర్వ:—సఖి! యిప్పుడు చేయదగినదేమి?

చిత్ర:—తొందరపడకుము. మనము మాటువడియున్నాముగదా! యీరాజర్షి పట్టపుదేవి యుపవాస నియమమును సూచించు వేషముతో వచ్చినచందము తోచుచున్నది. కావున నీపె యిచ్చట చాలాసేపు నిలువదు.

[అంత పూజాద్రవ్యములను బట్టుకొనియున్న పరిజనముతో దేవి ప్రవేశించుచున్నది.]

దేవి:—(చంద్రునిజూచి) ఓసీ! నిపుణిక! రోహిణీసమాగతుడై యీచంద్రభగవాను డిప్పుడు మిగుల శోభించుచున్నాడు.

నిపు:—అవును. దేవీసహితుడై మహారాజుగారును మిగుల రమణీ యముగనే గన్పట్టుదురుగదా!

విదూ:—(చూచి) ఓహో! నాకు సీమంతిణము దొరకునోలేదో తెలియకున్నది. ఒకవేళ దేవి పాదపతితుని నిన్ను దెగడిన దోషమును తొలగించుకొనుటకు వ్రతమనుమిష వహించినట్లు దోచుచున్నది. ఇప్పుడు దేవి నాకనులకు మిక్కిలి శుభదర్శినియై కనుపట్టుచున్నది.

రాజు:—(నవ్వుచు) నీవుచెప్పినది రెండును సంభవములే! ఒకవేళ నీవు తరువాతచెప్పినది.

చం. తెలిపరిధానమూని నెఱదీక్షను మంగళమాత్రభూషణ
మ్ములఁదగిపూత దూర్వలను ముంగురులన్నెలకొల్పి యీవ్రత
చ్ఛలమున దేవిగర్వమును జార్చినమేనన వెల్లడించె లోఁ
గలకలఁకందొరంగి సుముఖత్వము నాదెస నూరుచందమున్.

దేవి:—(సమీపించి) జయము, జయమార్యపుత్రునకు.

నిపు:—ఏలినవారికి జయమగుగాక!

దేవి:—నీకు శుభమగుగాక.

రాజు:—దేవికి స్వాగతము (అని యామెను చేతితోఁ పట్టుకొని కూర్చుండబెట్టును.)

ఊర్వ:—చెలీ! యుచితమేగదా! యీమెను దేవీశబ్దముచే గౌర వించుచున్నాడు. ఈమె దీప్తివిశేషమున శచీదేవికి లేశమును దీసిపోవదు.

చిత్ర:—మేలు. అసూయనువిడిచి పలికితివి.

దేవి:—ఆర్యపుత్రుని మున్నిడుకొని నేనొకవ్రతవిశేషమును నెరప నెంచితిని. కావున నొక ముహూర్తముసేపు పరోధమును సహింపగోరెదను.

రాజు:—అట్లనకుము. ఉపరోధముగాదిది. యనుగ్రహము.

విదూ:—ఇట్టి యుపహారముతోఁగూడిన యుపరోధము పలుమారు గలుగుగాక!

రాజు:—దేవితలపెట్టిన యీవ్రతముపేరేమి?

దేవి:—(నిపుణికను జూచును.)

నిపు:—దేవరా! "ప్రియానుప్రసాదన" యని దీనిపేరు.

రాజు:—(దేవినిజూచి) అట్లైన,

చం. స్ఫురితమృణాళమట్లు గడు సున్నితమౌ తనువీవ్రతమ్ముచే
గరముఁదపింపఁజేసెద వకారణమిట్టులిదేల? యెవ్వఁడా
తరుడయి నిన్ను దేర్చుటకు దోహలమొందునొ యట్టివాడు కిం
కరునిఁ బ్రసన్నుఁ జేయఁదగు కర్జమున్నదె? నీకు మానినీ!

ఊర్వ:—ఈపెయందీయనకు బహుమానమెందు.

చిత్ర:—ఓసీ! ముద్దురాలా! యితరాంగనలయందుఁ బ్రేమను సంక్రమింపజేయు నేర్పరులకు స్త్రీలను దీర్చుటయందుఁగౌశల్య మెక్కుడు.

దేవి:—(నవ్వుచు) ఈవ్రతప్రభావముచేతనేగదా. యార్యపుత్రుఁ డీమాత్రమైనను భాషింపగలుగుట!

విదూ:—నీవూరకుండుము. సుభాషితమును నిరాకరించుట మంచిది కాదు.

దేవి:—దారికా! పూజాసామగ్రి నిటు గొనితెమ్ము. మణిహర్మ్య సౌధమ్ముపై బ్రసరించి వెలుగొందు చంద్రభగవానుని పాదముల నర్చించెదను.

పరిజనము:—చిత్తమమ్మ. గంధకుసుమాది పూజాద్రవ్యములివిగో.

దేవి:—(గంధ కుసుమాదులచే చంద్రపాదముల నర్చించినటుల నటించి) ఓసీ! యీ యుపహారపుఁ గుడుములను నార్యుఁడగు మాణవకునకిడుము.

పరిజనము:—చిత్తమమ్మ. (విదూషకునిజూచి) ఆర్యా! మాణవక! యిదిగో. యివిమీకు.

విదూ:—(కుడుములపళ్లెమును బుచ్చుకొని) మీకు శుభమగుగాక! యీయుపవాసమునకు ఫలమనంతమగుఁగాక!

దేవి:—ఆర్యపుత్రా! యిటు దయసేయుడు.

రాజు:—యిదిగో వచ్చితిని.

దేవి:—(రాజును పూజించినట్లు నటించి దోయిలివట్టి నమస్కరించి) ఈ నేను దివ్యదంపతులగు రోహిణీచంద్రభగవానుల సాక్షిగా నార్యపుత్రుని ప్రసన్నుని జేయుచున్నాను. మరియు నిదిమొదలార్యపుత్రుఁ డేయువతిని గోరునో లేక యేకాంతార్యపుత్రుని గలియఁగోరునో యాకాంతతోఁగూడి నేను ప్రేమబంధముతో మెలఁగుదునని వక్కాణించుచున్నాను.

ఊర్వ:—ఔరా! యీవిడమాటకు తాత్పర్యము బోధపడకున్నది. అయినను నాహృదయముమాత్రము నమ్మనముచే నిర్మలమైనది.

చిత్ర:—సఖి! మహాపతివ్రతయు పతివ్రతయు నగు యీమె యనుమతించుటచే నీప్రియసమాగమమున కిఁక నెట్టి యాటంకమును గలుగనేరదు.

విదూ:—(అపవారించి) చేతినుండి చేప జారిపోయినపుడు బెస్తవాడు నిర్విణ్ణుడై నాకు పుణ్యము కలుగుగాకయని పలుకుట గలదు. (ప్రకాశముగా) దేవీ! మహారాజుగారియందు నీకిట్టిదేనా దయ?

దేవి:—మూఢా! నేను నాసుఖమునుగూడ వదలుకొని యార్యపుత్రుని శరీరమునకు శాంతిగలిగింపగోరుచున్నాను. కావున నిది దయయగునో కాదో నీవే యాలోచింపుము.

అగుదువుగాక. కాకపోదువుగాక. నేను దలపెట్టినట్లు ప్రియాప్రసాదనమను వ్రతముమాత్రము నెఱవేరినది. (పరిజనమును జూచి) ఓసీ! రండు పోవుదము. (అని దేవి జయులుదేరును.)

రాజు:—ప్రేయసీ! నన్నిట్లు విడచిపోదువేని నేను ప్రసన్నుడనుగా జాలనుగదా!

దేవి:—ఆర్యపుత్రా! నేనెప్పుడును నాజ్ఞ యుల్లంఘించి యెఱుగను గదా! (అని పరిజనముతోకూడ దేవి నిష్క్రమించును.)

ఊర్వ:—నెచ్చెలీ! కళత్రమన్న నీరాజర్షికి మిక్కిలి ప్రీతిగదా! అయినను యీహృదయమును మరలించుకొనజాలకున్నాను.

చిత్ర:—నీవిట్లు నిరాశవు కాదగినంతపనియే మిగిలినది.

రాజు:—(ఆసనమునకుఁజేరికొని) వయస్యా! దేవి యింకను దూరము సాగలేదుగదా!

విదూ:—నీవు చెప్పదలచికొన్నదానిని యథేచ్ఛముగాఁ జెప్పుము. అసాధ్యమని రోగిని వైద్యుఁడు వదలినట్లు దేవి యథేచ్ఛముగా నిన్ను వదలిపోయినది.

రాజు:—ఇఁక నూర్వశియన్ననో—

ఊర్వ:—ఇప్పుడు కృతార్థురాలగునుగాత.

రాజు:—(కనుమూసి చెవికందెఘల్లయిన)

మ. కనరా కందెలమ్రోఁతనేనిఁ జెవి సోఁకంజేయునుంగాత, మె
ల్లన వెన్వెన్కనువచ్చి నేత్రములఁ గేలన్మూయునుంగాత, మొ
య్యన నిమ్మేడనుడిగ్గిజంకి వెనుదీయన్ బల్మినల్కల్పి నే
ర్పున నన్నుంజెలి మాటికిన్నడుపజేరుంగాత నాచెంతకున్.

ఊర్వ:—చెలీ! నేనిప్పుడిఁక నీయన కోర్కెను తీర్చెదను. (అని వెనుకనుండి రాజును సమీపించి కనులు మూయును.)

చిత్ర:—(విదూషకునకు సంజ్ఞ చేయును.)

రాజు:—(స్పర్శమును నిరూపించి) వయస్యా! నారాయణముని యూరువునుండి జన్మించిన యావరారోహయే యీపె.

విదూ:—నీవెట్లు తెలిసికొంటివి.

రాజు:—ఇందుఁ దెలియనేరని దేమున్నది.

గీ. మరుఁడుదూల్చిన నామెను మఱియొకర్తు
వలనిచే తాఁకుడున సుఖంపడుదు నిజము
విధుకరమ్ములచేఁగాక వేరొకఁటి
కైరవము దేఱి మేల్కొనంగనునె యెందు.

ఊర్వ:—(చేతులుతొలగించి కొంచెము ప్రక్కకుజరిగి) జయమగు గాక! మహారాజుగారికి జయమగుగాక.

రాజు:—సుందరీ! స్వాగతము. (అనియేకాసనమున గూర్చుండబెట్టు కొనును.)

చిత్ర:—వయస్యునికి సుఖమేకదా!

రాజు:—ఇదిగో కలిగినదిగదా యిప్పుడు.

ఊర్వ:—చెలీ! దేవి మహారాజుగారిని మనకిచ్చినది. కావున నాపె నెచ్చెలిఁబోలె నీయన శరీరసంపర్కమును బొందితిని. కావున నన్ను పురోభాగినిగా నెన్నకుము.

విదూ:—ఇదేమి? మీకు సూర్యుఁ డిచ్చటనే (అస్తమించెనా?

రాజు:—(ఊర్వశినిజూచి)

గీ. దేవియిచ్చినదనియె మద్దేహమందు
నిట్టివ్యాపారమున కుత్సహించితేనిఁ
బూర్వమెవ్వరి యానతిం బొంది యపహ
రింపనేర్చితివీ నాదు హృదయమీవు?

చిత్ర:—వయస్యా! యీపె నిరుత్తరమైనది. ఇఁక నిప్పుడు నాసేయు విన్నపము నాలకింతువుగాక!

రాజు:—అవహితుఁడనై తిని.

చిత్ర:—వసంతానంతరమునవచ్చు గ్రీష్మసమయమున నేను సూర్య భగవాను నుపచరింపఁ బోవలసియున్నది. కావున నీప్రియసఖ స్వర్గముకోఱకు నుత్తలపాటు చెందకుండునట్లు నీవు ప్రవర్తింతువుగాక !

విదూ:—స్వర్గమందంత స్మరింపదగిన దేమున్నది? తినునదిలేదు. త్రాగునదిలేదు. రెప్పపాటులేని లోచనములతో చేపవలె నుండవలసినదేగదా !

రాజు:—శోభనవతీ !

గీ. పలుకులకు నందరానిది స్వర్గసుఖము
దానిమఱపింప నెవఁడోపునైనవినుము
యెల్లసతులకు మిన్నగానెన్ని తన్ను
గోరి భజియించు భటుఁడీ పురూరవుండు.

చిత్ర:—ఇది మహానుగ్రహము. చెలీ ! యూర్వశీ ! జంకుగొనక నన్నిక వీడ్కొనుము.

ఊర్వ:—(చిత్రలేఖను కౌగలించుకొని) సఖీ ! నన్ను మఱవకుము.

చిత్ర:—(నవ్వుచు) వయస్యునితోఁగూడియున్న నిన్ను యీవిధముగా వేడుకొనవలసినదానను నేనుగదా ! అని రాజుగారికి నమస్కరించి నిష్క్రమించును.)

విదూ:—వయస్యా ! భాగ్యవశమున మనోరథసిద్ధి కలుగుటచేవర్ధిల్లుచున్నావుగదా !

రాజు:—వర్ధనమని చెప్పెడిదేమి ?

ఉ. నేనిపుడీ ప్రియాచరణనీరరుహమ్ముల యానతిం దలం
బూనుచుఁగన్న జన్మఫలముంగననోపనుజూవె మిత్రవ
ర్యా ! నృపచక్రకాళి మణిరంజిత శాసనపత్రమై ప్రతిం
గానని సర్వధాత్రిరశనావలయాధిపతిత్వ సంపదన్.

ఊర్వ:—నాకింతకన్నఁ బ్రియతరమైన వైభవము మఱొండులేదు.

రాజు:—(ఊర్వశినిహస్తముతో బట్టుకొని) ఔరా! యీప్సితలాభ మెంత విరుద్ధార్థములను జేకూర్చినది!

చం. అలశశి దీప్తులప్పటివె హాయి ఘటించెను మేనఁబూవులై
చెలగెనెడందనప్పటివె చిత్తజుతూపులు, తొల్లినెవ్వి పే
రలుకను రూక్షణమ్ములన నయ్యెనొ నేడవి నీదు కూటమిన్
లలనరో! నాదుపాలిటికి లాలనలై యెసలారె వింతగన్.

ఊర్వ:—ఆలశించుటంజేసి మహారాజుగారి కపచారమొనర్చితిని.

రాజు:—అట్లుగాదు;

గీ. దుఃఖమెడలినపిమ్మటం దోచునట్టి
సుఖము రసవత్తరంబయి శోభఁగాంచు
నెండ నుడికినవానికే యెంతయేని
నిర్వృతింగూర్చుగద! చెట్టునీడతరుణి!

విదూ:—మేలుప్రదోష రమణీయములగు చంద్రికిరణములను సేవించుట ముఁగిసినదికదా! కావున నీవిఁక వాసగృహప్రవేశమున కిది సమయము.

రాజు:—అట్లయిన నిపుడు నెచ్చెలికి మార్గమును జూపుము.

విదూ:—అమ్మా! ఇటునిటు. (అని పరిక్రమింతురు.)

రాజు:—సుందరీ! ఇపుడు నేనిట్లు కోరుచున్నాను.

ఊర్వ:—ఎట్లు?

రాజు:—గీ. అనుపలబ్ధాభిలాషుండనైన నాకుఁ
దొల్లి నూఱింతలనఁ దోఁచి తొలఁగెరాత్రి
యిపుడు త్వత్సంగమమ్మున నిందువదన!
యట్లె యెదుగొందునెడఁ గృతినగుదునేను.

(అందఱు నిష్క్రమింతురు.)

తృ తీ యాం క ము

స మా ప్త ము.

విక్రమోర్వశీయము

చతుర్థాంకము

[అంత విమనస్కయగు చిత్రలేఖయు సహజన్యయు ప్రవేశింతురు.]

సహజన్య:—(చిత్రలేఖనుజూచి) సఖీ! వాడిపోయిన విరిదమ్మిపూవుం బోలెడు నీమోమునందలి నీడ హృదయవేదనను సూచించుచున్నది. కావున నీ నిర్వేదమునకు కారణము దెలుపుము. నీదుఃఖమును నేనును పంచుకోదలచితిని.

చిత్ర:—సఖీ! నేనిపుడప్సరలవంతునుబట్టి శ్రీ సూర్యభగవానుని పాదమూలోపస్థానమున వర్తించుచు నూర్వశికై మిక్కిలి యుమ్మరికగొని యున్నదానను.

సహ:—మీయిద్దరిల స్నేహబంధమును నేనెఱుగుదును. తరువాత జెప్పుము.

చిత్ర:—వర్తమానములగు నీదినములలో నచ్చటివృత్తాంతమేమయి యుండునని నేను ధ్యానమున మునిగియుండి తుదకు మహాభయమును బొందగంటిని.

సహ:—(తొందరపాటుతో) ఆభయ మెట్టిది?

చిత్ర:—ఊర్వశియన్నచో మంత్రులపై రాజ్యభారమునుపెట్టించి రతి సహాయుఁడగు నా రాజర్షిని గైకొని యథేచ్ఛముగా విహరించుటకు గంధమాదన పర్వతమునకు దరలిపోయెను.

సహ:—అట్టి ప్రదేశములయందు గలిగినదేగదా! భోగము. తరువాత-తరువాత.

చిత్ర:—అచ్చట మందాకినీ తీరమందలి యిసుకతిన్నెలయందు దాపుడుపుల్లలాడుచున్న "ఉదయవతి" యను కన్యకను నా రాజర్షి చాలాసేపు పరికించిచూచెనని యూర్వశి మిక్కిలి మండిపడెను.

సహ:—దైవనియోగమిట్టిదె! గాటముగ బాదుకొనిపోయిన ప్రేమ దోషలేశమును సైతము సహింపనేరదు. తరువాతనేమి?

చిత్ర:—అంత వల్లభుని యనునయమునుగూడ లెక్కింపక యూర్వశి గురుశాపముచేత యజ్ఞానమున జిక్కినదిగావున దేవతా సంకేతమును మఱచి స్త్రీజనము చేరరాని కుమారవనమున ప్రవేశించెను. తరువాత నాపెరూప మొకానొక యడవితీవియగా మారెను.

సహ:—విధి కసాధ్యమైనది లేదుకదా! అంతటి యనురాగమునకు నొక్కపెట్టున నీయనర్థము సంభవించినది. ఇక రాజర్షి యవస్థయేమి?

చిత్ర:—ఆయరణ్యమునందే యాతడు ప్రియసిని వెదకుచు నహోరాత్రములు వెడలుబుచ్చుచున్నాడు. అంతియగాక సుఖవంతులకుసైత ముత్కంఠను గలిగించు నిక్కారుమెయిలు పొడసూపుచే మిక్కిలి యనర్థమునకు గుఱికాగలడు.

సహ:—సఖి! అట్టి యాకారవిశేషములు చిరకాలములు దుఃఖభాజనములు కానేరవు. కావున తప్పక యేదో యనుగ్రహావిశే

షము పునస్సమాగమమునకు కారణముకాగలదు. కావున రమ్ము. దయోన్ముఖుండయిన సూర్యభగవానుని సేవింతము.

(అని నిష్క్రమింతురు.)

ఇది విష్కంభము.

[అంత నున్మత్తవేషముతో రాజు ప్రవేశించుచున్నాఁడు.]

రాజు:—ఓరీ! దురాత్మా! రాక్షసాధమా! నిలువుము. నా ప్రియసిని దీసికొని యెచ్చటికి బోయెదవు? కట్టా పర్వతాగ్రము నుండి యాకసమున కెగసి నన్ను బాణవర్షమున ముంచుచున్నాఁడు (చక్కగానాలోచించి)

ఉ। కారుఘనమ్ముగానియిది కాదలదృప్తనిశాటిదేహమా
సారధనుస్సుగాని యిది సాగిన చాపముగాదు సంతతా
సారముగాని యిద్ది శరసంతతి గాదిది పైడి గీటటుల్
సారగు శంపగాని సువలగ్నమ దూర్వశిగాదు మాయురే!

(చింతించి) నా ప్రియసి యెచ్చటికిఁ బోయియుండును?

చం. అలుకఁ బ్రభావ సంవిహితయయ్యెనటన్నఁ జిరాగ్రహమ్ము తా
నోలయదు, సల్పెనాకమున కుత్సతనమ్మనటన్న నాదెసన్
వలపధికమ్ము, నాయెదుట వర్తిలఁ దన్ను హరింపలేరు సోఁ
కులునటుగానఁ బ్రేయసి యగోచరయాట కదేమిహేతువో!

(దిక్కులనుజూఁచి నిట్టూర్పుతో) అదృష్టము పెడమొగమై నపుడు దుఃఖమువెంట దుఃఖము సంభవించుచుండును.

గీ. అధిక దుస్సహమైన ప్రియావియోగ
దుఃఖమును నెండలందొల్చి తొడరుకారు

మొయిలు సుఖమిచ్చు నీ దినమ్ములను నొక్క-
పెట్టు ఘటియిల్లె నాకిప్పుడిట్టులకట !

(సవిస్మ) వృద్ధిపొందెడు మనఃపరితాపమును నేనిట్లు వ్యర్థముగ నుపేక్షించుచున్నాను. రాజేకాలమునకు కారణమని మునులు గూడ బల్కు-దురు. నేనిప్పుడీ వర్షాకాలము నేల నిరాకరింప రాదు ? అవును. నాకిప్పుడీ వర్షకాల చిహ్నములచేతనే రాజోపచారము సంఘటిల్లుచున్నది. ఎట్లన,

చం. మెఱపను కాంచన ద్యుతినిమించెడు మేఘము శ్రీనెసంగు పం
దిరి, నిచులంపు మంజరులు నిగ్గగుచామరముల్, నిదాఘము
క్క-ఱుఱపటుస్ఫుటారవములై మెసలారునె మళ్లమాగధో
త్క-ఱములు, వృష్టిసారమయధారలగూర్చు గిరుల్ వణిగ్జనుల్.

అగుగాక ! ఇట్టి సాధనసంపత్తినిగూర్చి శ్లాఘించుకొనిన లాభ మేమి ? కావున నీయరణ్యమున ప్రేయసిని వెదకి చూచెదను గాక ! (చూచి) ఈవిధముగా వెదకుట కుద్యుక్తుడనైన నాకిది దుఃఖోద్రేకకారణమైనదికదా ! ఎట్లన,

గీ. మిగుల నెఱపైన జీరల మెఱుఁగు నూత్న
సలిల గర్భమ్ములగు పూలజెలగు నూత్న
భూకదళియిద్ది నాతలంపునకుఁ దెచ్చె
గినుక గన్నీరులూరు నవ్వనిత కనుల.

ఆపూజ్యురాలీవైపుపోయినదని నేనెట్లు తెలిసికొనఁగలను.

ఉ॥ ఆరమణీలలామ తనయంఘ్రిల భూమిని మోపునేని యా
సారనిషిక్త వాలుకనెసంగు వనస్థలులందు వెన్క- వి
స్తార కటీనతమ్ములయి సారచతుద్రివమంటుకొన్న త
చ్చారు పదాంబుజాతముల జాడలుగన్పడి తీరునెట్టులున్.

(పరిక్రమించి చూచి హర్షముతో) గుఱుతు దొరికినది. దీనిని
బట్టి యాభామినిపోయిన మార్గము నూహించుకొనగలను.

ఉ॥ చిందుచు మోవిపై దొరలి చన్జిగినొందిన బాష్పబిందువుల్
పొందుపడన్ శుకోదరముపోలికి శ్యామమమై కృదోద్ధతిం
దొందరగొన్న నెన్నడల తుళ్లినసీమెడ స్రస్తమైన యా
య్యందు ముఖీకుచావరణమిద్దియ సంశయమెల్ల భంగులన్.

(చక్కగాజూచి) ఓహో! యిది యింద్రగోపములతో గూడిన
లేఁజచ్చికబయలు. నిర్జనంబయిన యీ వనప్రదేశమున ప్రియా
వృత్తాంతము తెలుసుకొనునట్లు (చూచి) ఔరా! వర్షపాతమ్ముచే
నుబ్బలు వెడలగ్రిక్కి నిక్కొండయందలి తాతలమ్మునెక్కి

గీ. ఎదురుగాలినిఁ దలకుచ్చు చెదరి విరియ
మోర నిడుపొనరించి కేకారవమ్ము
మెఁడు కొనఁజూచుచున్నది మేఘములను
గాతుకముమీఱ సిదిగో! యిగ్గండు నెమలి.

కావున దీనినడిగెదను (సమీపించి)

గీ. నిడుద కంఠమ్ము బొడవగు నేత్రములును
దనరఁగను విందొసఁగు నాదువనిత నీకుఁ
గానఁబడె నేమి యిమ్మహాకాననమున?
నీలకంఠా! శిఖాపాగ! నిజముసెపుమ!

ఔరా! ఏమిది? ప్రత్యుత్తరమొసంగకయె యిది నాట్యమొనర్ప
జొచ్చినది. ఇపుడు దీనికొదవిన హర్షకారణమేమయియుండును.
(ఆలోచించి) అవును. తెలిసినది.

చం. నునుపవనమ్ముదాఁకుట ననూనవికాసముజెంది సొంపు పెం
పున దళుకొత్తు దీని పురిమొత్తము మత్ప్రియలేమి నిప్పుడెం

దును బ్రితిలేనిదయ్యె సుమనోయుతమా సతికొప్ప దర్పకా
జని ముడివీడి విస్తృతిఁజెందుడు నీ శిఖగర్వమేమగున్.

పోనిమ్ము పరవ్యసనమునసుఖించు దీనినింక నడగను. (పరిక్రమించి) వేసవియతిక్రమించుటచే పొంగులువారెడు మదమ్ముతో జెలరేగుచు నేరేటికొమ్మపై జేరియున్న కోకిలరమణియిది. పక్షులలో దీనిది పండితజాతి. కావున దీనినడిగెదను. పూజ్యరాలా!

చం. పలుకుదురల్ల కాముకులు భావజదూతికవంచు నిన్ను యో
షల పొలయల్క మాపుటకుఁ జాలు నమోఘశరంబవీవు కో
కిల! కొనితెమ్ము మత్ప్రియను శీఘ్రము నాదరికీవు య
చ్చెలువ మెలంగు తావునకుఁ జేర్పుము నన్నయినన్ క్షణమ్మునన్.

ఏమంటివి. ఇంతటి మహాప్రణయమునువహించియున్న నిన్నెట్లు విడిచిపోయినదనియా? ఇటు వినుము.

గీ. తాను గోపించునేగాక తనదు మదిని
గలుగు కోపకారణముననేఁ దెలియనెపుడు
వల్లభులదెస సతులూను ప్రభుతకకటా!
ప్రణయలంఘనములతోడఁ బనియుకలదె?

గీ. లోన జుంజుమ్మనుచు గుములొకన్న చంచ
రీకములుమోయియు నిష్పందతీకమకటా!
యేనువాతెఱనొక్క సీత్కృతులమించు
నబలమోమట్లు దనరి నన్నడ్డుకొనియె.

అగుగాక! కమలగర్భమున జేరియున్న యిమ్మధువ్రతమునే యాచించెదనుగాక!

చం. తెలుపగదోయి నాదు సుదతీమణివార్త మిళింద! నీదు చూ
పులఁబడలేదా యేమొయలముద్దియమాయురె! యింపునింపు న

వ్రేలదుకయూర్ధ్వదావులఁ జవిఁగొనుటొకడ నీవు నాఁడె యీ
జలజముపైని గల్గు నెఱసక్తి సమస్తము వీడకుండువే.

ఇఁక ముందునకు సాగెదనుగాక (పరిక్రమించిచూచి) ఇదిగో యిచ్చటఁ గడిమిచెట్టుమ్రానఁ దొండమునానించి తన కరినితో గూడి యొకానొక గజేంద్రము సూపట్టుచున్నది. దీనివలన బ్రియావృత్తాంతమును దెలిసికొనియెదను. (చూచి) అయినను దొందరపడరాదు.

గీ. ఇప్పుడిప్పుడపాడము లేయిగుళు లెసఁగ
హాలెబలె తీయనగు రసమ్మతిశయిల్ల
ప్రియకరేణు, కరానీతమయి తనర్చు
నందు గుంగొమ్మనిది దొల్త నందుగాక!

(నిముసము సేపూరకుండిచూచి) ఔరా! ఇది భోజనము ముగించుకొన్నది. కావున నిఁక నడిగిచూచెదను.

చం. మదగజయూథనాథ! యల మానవతీకుల చంద్రరేఖయై
పొదలుచు నిత్యయౌవనపుఁ బొల్పుననిగ్గయి యూథికా సుమా
స్పదమగు వేణిచిత్రమయి భాసిలఁజూడ్కికి విందుగూర్చు మ
త్సుదతిని దూరమందయిన జూచు విధమ్మది నీకుగల్గెనే.

(వినినట్లభినయించి హర్షముతో) మధురగంభీరమై యీగర్జితముచేత నవ్వలపులాడిజాడఁ దెలుపబడినట్లులే యూరటబొందితిని. మఱియు నా తోఁడిసాధర్మ్యముచేతగూడ నీయందు నాకుఁ బ్రీతి మెండు. ఎట్లన,

ఔరా! కథాచ్ఛేదకారిణియై యిది తనకార్యమందే నిమగ్నమై యున్నది.

ఉ. ఎంతటిదేని యొడ్ల వెతనెందును శీతలమంట బోలుఁ బె
న్వంతను దోఁగు నాదు నెఱప్రార్థనమిద్ది గణింపకే మదా

క్రాంతతఁ గన్నుగానక ధరమ్మ్రనటుల్ గడుగోలజొచ్చె ని
క్లింతయుఁ జేర్చి పాకదశకిప్పుడె వచ్చిన రాజజంబువున్.

ఇది పలుకకపోయినను మత్ప్రేయసివోలె మంజులాలాప గాన దీనిపై గోపింపను. (ముందుకు నడచి, చెవి యొగ్గి) ఔరా! యీ దక్షిణదిశను ప్రేయసి యడుగిడుటను సూచించెడియందియల మ్రోత వినవచ్చుచున్నది. కావున నచ్చటికిఁ బోయెదను. (పరిక్రమించి) ఛీ, ఛీ! యిదేమి?

గీ. జలదనీలములైన దిక్కులను జూచి
మానసముపైనిఁ దమిగొన్న మానసముల
జెలఁగు రాయంచగముల కూచితముగాని
కాదు మంజీర శింజాన నాదమిద్ది.

అవుగాక. మానసోత్సుకమ్ములైయున్న యీపక్షులీ సరస్సు నుండి పైకెగకమున్నె వీనివలన మత్ప్రేయసీవృత్తాంతముఁ దెలిసికొనుట మేలు. (సమీపించి) ఓయీ! జలజవిహంగమ రాజా!

చం. అరుగగవచ్చు మానససరోవని కావలనీవు ముందిటం
దొరగుము దారిబత్తెమగు తూటినిగైకొనవచ్చు గ్రిమ్మజం
దరుణి ప్రవృత్తిఁ దెల్పియిట నావనటం దొలగింపు మున్నుగన్
వరమతులాశ్రితక్రియను స్వక్రియకెక్కుడటందు రెయ్యెడన్.

ఇది మోరనెత్తి పైకిఁ జూచుచున్నదిగావున "మానసపసరస్సునందుత్సుకము గొనియున్న నేను నీప్రేయసిని జూడలేదు" అని పలుకునట్లు గన్పట్టుచున్నది.

చం. అలజలజాక్షి మత్ప్రియ సరోంతిక దేశమునందు నీదు చూ
పులఁబడి యుండదేని మదముగ్ధనితాంత సలీలపాద సం

కలనము పేర్మినింపెసఁగు కామినియానవిభూతి నంతయుం
దలకొని యిట్లు దోచికొన దారియునుండునెనీకుఁ? దస్కరా!

కావున,

గీ. హంసమా! నాకు మత్ప్రియ నప్పగింపు
మపహరించితిగద! చెప్పు న్యాయమొదవ
దొంగసొత్తున నొక్కండు దొరకెనేని
తక్కినదిగూడ, గ్రక్కంగఁ దగునుగాదె!

(నవ్వి) ఇతఁడు దొంగలను శిక్షించు రాజేంద్రుఁడని యిది యెగిరిపోయినది (పరిక్రమించి) యిది ప్రియసింగూడియున్న యొకానొక చక్రవాకము. దీనినడిగెదనుగాక.

గీ. ఓ రథాంగమ! తద్రథాంగోపమాన
కటివియోగమ్మచే బిట్టుఁగలఁగువాఁడు
తతమనోరథశత పరీవృతుఁడురథియు
నగు నొకానొకఁడిదిగో! నిన్నడుగునిట్లు.

ఏమి? "ఎవడవీ వెవ్వడవనియా" యనుచుంటివి. నన్నది యెరుగదుగాబోలు.

గీ. చండభానుండు మాతామహుండుగాగ
నమృతకరుఁడు పితామహుండై తనర్ప
నుర్వియును నుర్వశియు నిర్వురొప్పిదమున
గోరి వరియింప విభుఁడైన గొఱలువాఁడ.

ఏమిది పలుకకున్నది. కానిమ్ము దీనినెత్తి పొడిచెదనుగాక!

చం. సరసిని దామరాకు గమి చాటునెయున్నను కాంతదవ్వటో
యరిగినవన్న నమ్మలికనార్తవు తద్గతరిక్తి నీద్వడ
న్వ్యభతువు నేనిటుల్ విరహ విద్ధుఁడనై సతివార్తగోరి ప
ల్మఱు నినువేఁడ నీవిటులు మార్గ్మముం బ్రకటింపఁ బాడియే!

ఎల్లవిధముల తల్లక్రిందులైన మద్భాగధేయముల భావ ప్రకటన మిది. కావున మరొక యవకాశమునకై ప్రాకులాడెదనుగాక! (ఒక్క-అడుగువైచి) ఇంక సుంతేని ముందుకుసాగను.

ఉ. ఏనువిభుండ భూపులకు నీవు గజాళికి, సంతతస్ఫుర
ద్దానుడవీవు తాద్రుసుండ దధ్యము నేనును, స్త్రీలలో బ్రియ
మ్మైనది నాకు నూర్వశి ఘటావళి నవ్వశనీకు, నిట్లునా
తోనెన మైతివన్నట; వధూవిరహార్తికిఁ బాలుగాకుమీ!

గజేంద్రా సుఖముగా వర్ధిల్లుము. ఇంక ముందునకు సాగెదను. (పరిక్రమించి ప్రక్క-కు దృష్టి నివుడించి) ఔరా! విశేషరమణీ యమైు సురభికందరమను పేరుగల పర్వతరాజమిదిగో యీ వైపున గానవచ్చుచున్నది. అప్సరసలకెల్ల నిది ప్రీతిస్థానము. ఇక్కొండయందలి నెత్తంబున మత్ప్రేయసి యగబట్టునా? (పరిక్రమించిచూచి) కట్టా! నాదుర్విధిప్రభావమున నిచ్చట మేఘుఁడుగూడ మెఱపుతోఁడి కూడికకు వెలియైయున్నవాఁడు. ఐనను యిక్కొండ నడుగకుండ నిచ్చటనుండి కదలను.

గీ. అబల, నతపర్వ యల్ప కుచాంతరాళ,
పృథునితంబ, యనంగ పరిగ్రహంబు
గాంతయగుపట్టెనా యివ్వనాంతరమున
నెఱుఁగఁబలుకుము పర్వతా! పృథునితంబ!

ఏమియిది యూరకున్నది. దూరమందున్నది గావున నామాట దీనికి వినబడకపోవచ్చును. కావున సమీపమునకుఁ జేరికొని యడిగెదను (పరిక్రమించి)

చం. తనులతనుండిదోఁచు లలితంపు మెఱుంగులు దిక్తటంబులం
దనుగకనాకు దవ్వయివనస్థలినెంచో వెలుంగనైన బా

లను నిఖిలాంగనాకుల లలామ నొకానొక చంచలేక్షణం
గను కెటు ఘటిల్లెనాకు ధరకాంతుఁడ! యింతయు వింటివేగదా!
(వినుటభినయించి హర్షముతో) ఇదియేమి? ఈతఁడుఁచూచి తిననివరుసదప్పకుండ నావాక్యమునే యప్పగించినాడు. (ఇంత కన్న మనోజ్ఞమగుదానిని నీవును విందువుగాక!) కావున నా ప్రియతమ మెచ్చుటయున్నది. (తెరలో అదేవిని) ఛీ, ఛీ, కట్టా! ఈగిరిగుహనుండి నామాటయే ప్రతిధ్వనించినది. (విషాదమును నిరూపించి) అలసిపోయితిని. ఈగిరినుండి ప్రవహించు సెలయేటితీరమున నిల్చి తరంగములనుండిఁ బరతెంచు చల్లని గాలిని సేవింతునుగాక! క్రొత్తనీటిచే కలగిపోయియున్నను యీతరంగిణిని జూచుటచే నామానసముఁ దేరొ్కన్నది.

చం. కెరటములల్ల భ్రూకుటులు "గీ" యను పుల్గులపంక్తికాంచగా
స్ఫురితరుషాశ్లథంబయిన పుట్టమునుంబలె ఫేనపుంజెముం
సరగునలాగి కొంచుహృది నాయపరాధమునిల్పి మూఁకిడన్
దరలె ననన్ ధునీత్వమునుదాలిచెఁ గోపనయూపెయేయిటుల్.

కానిమ్ము దీనినడిగిచూచెదనుగాక! (దోయిలివట్టి)

గీ. భావమెల్లను నీయందె పదిలపఱచి
ప్రణయ భంగ పరాంగ్ముఖ స్వాంతమొలయు
నెపుడు బ్రియువాదినగు నీదు భృత్యునన్ను
నేమి నెఱసెన్నివిడచితో యిందువదన!

ఒకవేళ యిది యదార్థస్రవంతియే మైయుండును. ఏలయన నూర్వశి పురూరవునివిడచి యిట్లు సముద్రాభిసారిణియై పోవదు. కానిమ్ము సైరణచేగదా శ్రేయములు చేకూరుట! కావున నేప్రదేశమున జేరియసినా నేత్రములకుఁ గనబడకుండఁ దిరోహితమైపోయెనో యాప్రదేశమునకే చేరికొందునుగాక (పరిక్ర

మించి చూచి) ఔరా! యాపెవోయిన మార్గంపుగుర్తు దొరకినది.

గీ. ఎదుగుఁదల బూర్తిఁచెందమి నెగుడుదిగుడు
నైన కింజల్కములు తపోత్యయముఁ దెలుప
దీని యేక ప్రసూనముందీసి సిగను
కలికి ముడిచెనో యల్ల కెంగడిమియిద్ది.

(చూచి) ఇదిగో యిచ్చట ప్రేయసీవృత్తాంతము నెఱిగించుటకు కారణమనందగిన యొకానొక సారంగము కూర్చుండి యున్నది. దీని నడిగెదనుగాక.

గీ. వనవిభూతిని దిలకింపఁ బంపఁబడిన
హారి కాంతారలక్ష్మి కటాక్షమనఁగ
గృష్ణ శారద్యుతులు సుట్టు గెరలుచుండఁ
గానబడుచున్నదీ కురంగమ్ము బళిరె!

(చూచి) ఏమిది! నన్ను నిరాకరించుచున్నదోయన్నట్లు పెడ ముగమైయున్నది (చూచి)

గీ. చన్నుగుడిచెడు కూనతో జాగితన్ను
దరియ బరతెంచు మృగినిరోధమ్ముఁగనుట
దృష్టి వేరొంటనిలుపక గ్రీవనెత్తి
కేవలము దానినే సమీక్షించునిద్ది.

ఓయీ!

ఉ. కాననవీథి నెందయినఁగాని గనంబడనేమినీకు మ
న్మానిని యూథనాథ! వినుమావచియించెద గుర్తొకండు నీ
చానయుఁబోలె నాపెయు విశాలములై తగుకన్నులెత్తి యెం
తేని విలాస ముట్టిపడుతీరునఁజూచు మిటారిచూడ్కులన్.

ఏమిది? నామాటను లెక్కింపకయే తన కళత్రమునకెదురై నిల్చియున్నది. అవునిదియుక్తమె. దశావైపరీత్యము పరిభవమునకు స్థానముగదా! ఇఁక నేను సాగదనుగాక (తారాడుచు చూచి) బీటలువాఱిన యీఱాతిపగులునందు మిక్కిలియు నెఱ్ఱనై కన్నట్టుచున్నదే! ఇదేమి?

చం. హతమృగమాంస ఖండ మగునన్న భ్రమఁ బక్షి సృజియించెడు న్దివిన్
హుతవహుమిణ్గురన్న జడియూఁపుదొలంగిన దిప్పుడిప్పుడే
(చక్కగాచూచి) ఔరా! తెలిసినది,
ద్యుతుల నశోకగుచ్ఛమునుదూల్చు మహామణియిద్ది పూషఁసా
రితకరుఁడౌచు దీనిని హరించెడునోయనదోచె నియ్యెడన్.

ఇది నామనస్సు నాకర్షించుచున్నది. దీనినెత్తి తీసికొనియెదను గాక. కాని,

గీ. రమ్యమందార కుసుమ సౌరభముఁగొలుపు
నెవరిధమ్మిల్లమున నిద్ది యెక్కఁదగునొ
యట్టి మత్ప్రేయసియె లేనిదగుట నిప్పు
డుఱక గన్నిట దీనినే జెఱుపనేల?

(తెరలో)

వత్సా! తీసికొనుము. తీసికొనుము.

గీ. మహిత సంగమనీయ నామమ్మదనర
హిమవదాత్మజ చరణ రాగముననుండి
సంభవించిన మణియిద్ది సత్వరమ్మ
సంఘటించును బ్రియజన సంగమమ్ము.

రాజు:—(చెవియొగ్గి) ఎవరీతఁడు. నన్నిట్లు శాసించుచున్నాడు. (దిక్కులనుజూచి) ఔరా! మృగచర్మధారియగు యొకానొక

మునీంద్రుఁడు నాపై జాలినెఱపుచున్నాడు. భగవానుడా! నీయుపదేశమున నేను దేర్కొంటిని. (మణిని గైకొని) ఆహా! సంగమనీయమా!

గీ. అలవరాంగీ వియుక్తిచేఁ దలరునాకు
గూడికను గ్రిమ్మఱను నీవు గూర్తువేని
దాల్తునేఁడల నిన్ను నిత్యమును నేను
నగసుతానేత బాల చంద్రమునిఁబోలె.

(పరిక్రమించి చూచి ఔరా! ఏమిది. పువ్వులు లేకయున్నను నీలతనుజూచుచున్న నాకుత్సాహముప్పొంగుచున్నది. ఒకవేళ యిది నామనోరమయేయన్నను యుక్తమమనియే తోచుచున్నది. ఎట్లన,

చం. పద పతితున్ననుందెగడిపై బరితాపముజెంది యశ్రులం
బడ నగుమోవితో విగతమండనయై నుడిమాని మాఱె న
మ్మ్రదితయె యిట్లనంగ జలముగ్గలసిక్త కిసాలనిస్సమా
స్పద విరతాళిరావయయి వాటిలెనీలతదూర చైత్రితన్.

కావున ప్రేయసి ననుకరించుచున్న దీనిని గౌఁగలించికొనఁ గోరుచున్నాను. (అని కౌగలించును)

(అంత నాస్థానమందే యూర్వశి ప్రవేశించుచున్నది).

రాజు:—(కనులుమూసికొనియే స్పర్శమును నిరూపించి) ఆహా! యూర్వశీ గాత్రసంపర్కముచేతబోలె నాశరీరము మిక్కిలి హాయినొందినది. అయినను నాకు నమ్మకము గల్గుటలేదు. ఏలయన,

ఉ. ఇందుముఖిన్గుఱించి తొలినేఁ దలపోసెడిదెల్ల మాఱుపుం
జెంది నిమేషమందె హావణిల్లుట గల్గె మఱొక్కరీతిగా

నందెరువంగ గోర నయనమ్ముల నప్పుడె నేను స్పర్శమా
త్రిం దరళాక్షియే యిటఁ దార్కొనినట్టి విధమ్ముదోచుటన్.

(మెల్లగా కనులుదెరచి) ఇదియేమి? నిక్కముగనే ప్రియతమ యయినదే.

ఊర్వశి:—(కన్నీరు దుడిచికొని) జయము! జయము! మహారాజా! జయము.

రాజు:—

గీ. కాంతరో! నీ వియోగాంధకార పటలి
నెంతయును గ్రుంకువడిన నేనిపుడు మఱల
భాగ్యవశమున నిన్నిట్లు బడయఁగంటి
మృతుఁడు గ్రమ్మఱ జీవమ్ము నెసఁగినట్లు.

ఊర్వ:—నేటివఱకును మాటువడియున్న యవయవములతోడి దాన నైయున్న నేనిపుడు మహారాజుగారికి యథార్థముడు ప్రత్యక్షీకరించితిని.

రాజు:—"మాటువడియున్న యవయవములతోడిదాన" నను నీదు వచనార్థము నాకు బోధపడలేదు.

ఊర్వశి:—అట్లైన చెప్పెదను. కోపవివశీకృతనై నేను గలిగించిన యవస్థాంతరమున కిట్లు గురియైయున్న మహారాజుగారు ముందు ప్రసన్నులగుదురుగాక!

రాజు:—కల్యాణీ! నన్ను నీవు దేర్పవలసిన పనిలేదు. నీ దర్శనమాత్రముననే బహిరింద్రియములతోగూడ నంతరాత్మ ప్రసన్నతను బొందినది. కావున నింత కాలమును నేను లేకుండ నీవెట్లుంటివో చెప్పుము.

ఊర్వ:—మహారాజా! వినుము. భగవానుఁడగు కుమారస్వామి "అకలుష" మనెడు గంధమాదమునందలి కొలనితీరమున జేరి

శాశ్వత బ్రహ్మచర్యమున నిలుదలచినవాఁడై యీనియమము నేర్పరచెను.

రాజు:—ఆ నియమమెట్టిది?

ఊర్వశి:—"ఏవనిత యీప్రదేశమున బ్రవేశించునో యాపె వెంటనే లతాత్వమును బొందును. మఱియు గౌరీచరణ రాగ సంభవం బగు మణి చేతదక్క మఱి దేనిచేతనుగూడ దానినుండి విడుపు బొందనేరదు" అని ఆనాఁడు నేను గురుశాపముచేత జీకటిలో మునిగిపోయినదాననై నీ యనునయమును గ్రహింపక దేవతా నియమమును మఱచి యీ కుమారవనమునఁ బ్రవేశించితిని. ప్రవేశించినవెంటనే బండి గురివెంద తీవగా మాఱితిని.

రాజు:—అంతయును యుక్తముగానే యున్నది. కాని,

గీ. సొరత ఖేదాలసుండనై సౌఖ్యనిద్రఁ
జెందుమాత్రినె బ్రోషితునిగాఁగ
నెన్నుచుండెడు నీవిప్పుడిమ్మదీయ
చిరవియోగమ్మునెటు సహించితివి? రమణి!

పోనిమ్ము. పైని జెప్పబడినట్లు భవత్సంగమ కారణమైన మణిని నేను మునీశ్వరునిచేఁ బడసి తత్ప్రభావమున మఱల నిను నేను బొందఁగంటిని (అని మణిని జూపును.)

ఊర్వశి:—ఓహో! సంగమనీయమా యిది! దీనిమూలముననేగదా నన్నుఁ గౌఁగలించిన మాత్రముననే స్వస్వరూపమును బొందితిని. (మణినిదీసికొని తలపై ధరించును)

రాజు:—ఔనట్లే! సుందరీ! క్షణమాత్రమాగుము.

గీ. నుదుట ధగధగ లాడుచుంబొదలు చున్న
యీమణిం బుట్టు నతి తరోద్దామ రాగ

మలముటను నీదుమోము బాలాతపమున
నెఱ్ఱవడు తమ్మి పూశోభ నెనసెనిపుడు.

ఊర్వ:—ప్రియంవదుడా! ప్రతిష్ఠానపురమునుండి నీవు వెడలివచ్చిన పిదప మిక్కిలి దీర్ఘకాలము గడచిపోయినదిగదా! ప్రజలు నాపై నసూయను వహింతురు. కావున మఱలిపోవుదము రమ్ము.

రాజు:—పూజ్యరాలవగు నీవాజ్ఞాపించినట్లే చేసెదను.

ఊర్వ:—మహారాజా! రాజధానికీవిధమునఁ జేరఁగోరితివి.

రాజు:—

చం. మెఱుపులబుట్టు విస్ఫురణమే ధ్వజమై యొసలార నుల్ల స
త్సురధను వేనవీనతను శోభిలు చిత్రరురేఖగాఁగ ని
త్తఱిని సలీలయాన! గమిత ప్రథమాన విమాన రూపతం
బరగు పయోదుసాయమున వైళమ నన్నిలుసేర్పుమియ్యెడన్.

చతుర్థాంకము — సంపూర్ణము.

విక్రమోర్వశీయము

పంచమాంకము

[అంత పరితుష్టుఁడయిన విదూషకుఁడు ప్రవేశించుచున్నాఁడు]

విదూ:—దైవవశమున వయస్యుఁ డూర్వశితోఁ గూడి నందనవన ప్రముఖములైన దేవతారణ్యములందు విహరించి చిరకాలమున కిపుడింటికి మరలివచ్చినాడు. ఇపుడు సత్కారోపచారులగు ప్రజలచే రంజింపఁబడినవాడగుచు రాజ్యపాలన మొనర్చుచున్నాఁడు. సంతానము లేమియనుటొక్కటిదక్క నిపుడీతని కెట్టిలోపమును లేదు. నేఁడేదో పర్వవిశేషమని దేవేరులతోఁ గూడి భగవంతులగు గంగా యమునానదుల సంగమమునందు స్నానమొనర్చి వచ్చి యిపుడే పటకుటీరమును జేరికొన్నాఁడు. కావునఁ బూజ్యుఁడగు వయస్యుని యలంకరణవిధానమున నేనిపుడు తొలిభాగమును స్వీకరింతుగాక!

(అని పరిక్రమించును)

(తెరలో)

అయ్యయ్యో! దుకూలోత్తరీయమున గప్పఁబడియున్న తాల వృంతముపైనుంచి నేనిప్పుడేలినవారి యంతఃపురకాంత లావ

లందాల్చు శిఖామణివంటి రత్నమును దెచ్చుచుండ మాంస మను శంకచే నొకానొక గ్రద్ద తన్నుకొనిపోయినది.

విదూ:—(చెవియొగ్గి) ఓహో! మిక్కిలి భయకారణమిది. సంగమనీయ మనెడు నీ చూడామణి వయస్యునికి మిక్కిలి బహుమతమైనది. అందుచేతనే పూజ్యుఁడగు నీతఁడలంకరణవిధానము ముగియ కుండగనే లేచి యిటే వచ్చుచున్నాఁడు. కావున నే నిష్ణుఁడీతని ప్రక్కను చేరికొందును.

(తొందరపాటుతోఁగూడిన పరిజనముతో ప్రవేశించుచున్నాఁడు)

రాజు:—

గీ. తనవధమ్మును దాఁ దెచ్చికొనినయట్టి
పులుఁగు ముచ్చది యెచ్చోట మెలఁగునిపుడు?
యిదియె తొలిగాఁగ రక్షకు నింటియందె
దొంగతనమున కొడిగట్టె తులువయిద్ది!

కిరాతి:—దేవరా! యిదిగో, యిదిగో. ముక్కుకొనను గమిచిపట్టిన బంగారుదారమునుండి వ్రేలుచున్న మణితోఁగూడ నాగ్రద్ద యాకసమునంటి యొరసి పరిభ్రమించుచున్నది.

రాజు:—అవును, దానిని జూచుచునేయున్నాను.

గీ. తాను గమిచినహేమ సూత్రంపుఁ గొనను
వ్రేలు మణితోడఁ బిట్ట గిర్రనుదిరుగ
సంఘటిల్లిన తత్ప్రభాచక్రమలరె
భ్రామితంబగు ముంజంపు వలయుమట్లు.

ఇపుడు కర్తవ్యమేమి?

విదూ:—(సమీపించి) దీనియందేమాత్రమును దయ జూపరాదు. తప్పొనర్చినవానికి శిక్ష దప్పదుగదా!

రాజు:—బాగుగాజెప్పితివి. ధనువు. ధనువు. (ధనువునందించి యతఁడు నిష్క్రమించును) వయస్యా! విహంగముగను పట్టుట లేదా.

విదూ:—దక్షిణదిక్కునుండి పీనుగు దిండియగు నిప్పుల్లు వెడలి పోయినది.

రాజు:—(మఱలచూచి) కనుపట్టుచున్నదిప్పుడు.

గీ. పల్లవితమాచుఁ బరిసరించు పరిభలమెఱయు
మణియశోక గుళుచ్ఛమ్ముమాడ్కి దనరి
హానరఁజేసెను దిఙ్ముఖమ్మునకు నిపుడు
భాసమానవతంస సంపదను భళిరె!

(చాపహస్తయగు యవని ప్రవేశించును)

యవ:—దేవరా! చేతికట్టుతోఁగూడిన విల్లిదిగో.

రాజు:—ఇపుడీధనస్సుతోఁ బనియేమి? ఈగ్రద్ద యిపుడు బాణపథము నతిక్రమించిపోయినది. ఇదిగో,

గీ. గగనవీథిక నిప్పుల్లుమిగుల దూర
మునకుఁజేర్చిన యిమ్మణి పుంగవంబు
మెఱయుచున్నది నిశి సాంద్రమేఘ ఖండ
యుక్తఁడైవెల్గు భూజన్మనోజ నిదిగొ.

(కంచుకునిజూచి) లాతవ్యా! సాయంకాలమిప్పలుగు దొంగ నివాస వృక్షమునుజేరినపిదప దానిని వెదకుమని నాకరికునితో నామాటగాఁ జెప్పుము.

కంచు:—దేవా! చిత్తమట్లే (నిష్క్రమించును)

విదూ:—వయస్యా! నీవిక గూర్చుండుము. ఆమణిదొంగ మెచ్చుటికెఁ బోయినీ శాసనమునుఁ దప్పించుకొనగలుగును!

రాజు:—(విదూషకునితో గూర్చుండి)

గీ. అల్ల విహంగమ్ము గొంపోయినట్టి మణికి
నాస్థ నేఁగొంటయది రత్నమనుచుఁ గాదు
కలిపెనదెనన్నుఁ గాంతతోఁ గ్రుమ్మఱంగ
నద్ది సంగమనీయ సార్థాఖ్య నెసఁగు.

విదూ:—ఇందలి యథార్థము నాకిప్పుడు బోధపఱచితివి.

(అంత బాణముతోఁగూడ మణినిబట్టికొని కంచుకి ప్రవేశించుచున్నాడు)

కంచుకి:—దేవా! జయము. జయము.

గీ. సాయకాకృతిఁగొన్న నీశక్తి కతన
వధ్యఖగమిద్ది తగుశాస్తిఁబడసి యిదిగో
మేనుదెగి వ్రయ్యలై పోవమింటి నుండి
మౌళి రత్నంబుతోఁగూడ మహినిఁబడియె.

(అందఱును విస్మయమును నటింతురు.)

కంచు:—నీళ్లతోఁ గడిగితెచ్చితిని. ఈమణి నెవరికిత్తును.

రాజు:—కిరాతీ! దీని కగ్నిశుద్ధిగావించి పెట్టెయందుంపుము.

కిరాతి:—ఏలినవారానతిచ్చినట్లే చేసెదను. (మణిని దీసికొని నిష్క్ర-
మించును)

రాజు:—లాతవ్యా! యీబాణమెవరిదో నీకుఁదెలియునా?

కంచు:—దీనిపై నేదో పేరు గనుపట్టుచున్నది. కాని చూపు మంద
గించుటచే నక్కరములను గుర్తింపనేరకున్నాను.

రాజు:—అట్లయిన నాచేతికిమ్ము.

కంచు:—(అట్లుచేయును)

రాజు:—(పేరును దనలోఁదానే చదివికొనుచు సంతానమునుబొందిన
సంతోషమును సూచించుచున్నాడు.)

కంచు:—నేనిఁక పోయి నాపనిని జూచుకొనియెదను.

విదూ:—పూజ్యుఁడవగు నీవాలోచించున దేమి?

రాజు:—ఈబాణమును వదలినవాని పేరును దొలుతవినుము. (అని చదువుచున్నాఁడు)

గీ. ఐలునకు నూర్వశికిఁ బుత్రుఁడై జనించి
చండ కోదండధారియై శౌర్యపటిమఁ
గుటిల రిపువీర కాలాంతకుండనంగ
వఱలు నాయుష్కుమారుని బాణమిద్ది.

విదూ:—ఇది నిక్కముగ నానందింపదగిన విషయము. ఏలయన పూజ్యుఁడవగు నీవు పుత్రలాభముచే వర్ధిల్లుచున్నావు.

రాజు:—వయస్యా! యిదియెట్లు? మున్ను నైమిశారణ్యమున యజ్ఞము జరుగుచున్న కాలమునదక్క నేనెపుడూర్వశినెడబాసి యెఱుఁగను. మఱియు నాపె గర్భవతియైన చిహ్నముగూడ నేనెప్పుడును గుఱుతింపలేదు. కావున నాపె యింతలో పుత్రునిగనుట యెట్లుగలుగును? కాని.

గీ. లలిత లవలీ దళమ్ములీలను మొగమ్ము
తెల్లవడిపోమెఁ జన్మొనల్ నల్లవడియెఁ
జూపులును మందగించిన చొప్పదోఁచెఁ
గొలదికాలమె యీరీతి గొమ్మదోఁచె

విదూ:—మర్త్యులయందుండు గుణములన్నియు నీవు దేవతాస్త్రీలకుఁ గట్టిపెట్టనక్కఱలేదు. వారిచేత లాక్షీయశక్తిచే మరుగుపడి మనకెఱుఁగరాకయుండును.

రాజు:—నీవన్నది సరియేయగుగాక. అయినను పూజ్యురాలగు నాపె తన కుమారుని దాచియుంచుటకుఁ గారణమేమి?

విదూ:—దేవతాస్త్రీల రహస్యము లెట్టివో యెవరు గుర్తింపగలరు!

(అంత కంచుకి ప్రవేశించుచున్నాడు)

కంచు:—మహారాజా! జయము. జయము. దేవా యెవరో యొక తాపసిని చ్యవనమహర్షి గాశ్రమమునుండి యొకానొక బాలకునితో నిచ్చటకుఁ జేరవచ్చి మహారాజుగారిని దర్శింపగోరుచున్నది.

రాజు:—వారినిద్దఱను లోపలఁ బ్రవేశింపఁజేయుము.

కంచు:—చిత్తమట్లే (అని నిష్క్రమించి యొక తాపసియు నొక బాలకుఁడును దన్ను వెంటనంట చేతనొక పేటికను బట్టికొని మరల బ్రవేశించి) పూజ్యురాలా! యిటునిటు.

(అందఱును బ్రదక్షిణింతురు)

విదూ:—(చూచుచు) అర్ధచంద్రాకారముగల బాణమున లక్ష్యభూతమగు గ్రద్దను వధించిన యాధీరక్షత్రియ బాలకుఁడీతఁడే యైయుండునా?

రాజు:—కావచ్చు. అందుచేత నేగాబోలు,

ఉ. నానయినమ్మ వీనిపయినాట మహాశ్రులు వెల్లిగట్టెఁ దో
డ్తోన నెదండ వత్సలతతోఁ బెనగొందె; మనమ్ము హోయికిం
పానకమయ్యెఁ దాలిమియణంగ నిటుల్ వణకొందు గాత్ర సం
తానముతోడ నేనితనిఁ దద్దయుఁ గౌఁగిట నొత్త,గోరెదన్.

కంచుకి:—భగవతీ! మీరీవైపుననుండుడు

(తాపసియును బాలకుఁడును సమీపమున నిల్తురు)

రాజు:—అమ్మా! నీకు నమస్కరించుచున్నాను.

తాప:—మహాభాగా! చంద్రవంశమును విస్తరింపఁజేయువాఁడవుగమ్ము. (తనలో) ఔరా! చెప్పబడకయే యితడిప్పుడీకుమారుని యౌరస సంబంధమును తెలిసికొనఁగలిగెను. (ప్రకాశముగా) వత్సా! నీతండ్రికి నమస్కరింపుము.

కుమా:—(చాపముతోఁగూడఁ జేతులదోయిలించును)

రాజు:—ఆయుష్మంతుఁడవుగమ్ము,

కుమా:—(తనలో)

గీ. తండ్రియీతఁడు నాకు నీతనికి నేను
దనుభవుఁడననవికి మాత్రతనఘులిల్లు
ప్రణయమిదియేని యుత్సంగవర్ధితులకు
గురులదెసనింక నగుప్రేమ నెఱుఁగఁదరమె?

రాజు:—భగవతీ! యిపుడిచటికి నీరాకకు కారణమేద్ది?

తాప:—మహారాజా! వినుము. ఈదీర్ఘాయువగు నాయువు జన్మించిన తోడనే యూర్వశి యేకారణముననో యిల్లడగా నీతని నాచేతి యందుంచెను. అంత క్షత్రియకుమారోచితములైన జాతకర్మ విధానమ్ములనన్నింటిని భగవానుఁడగు చ్యవనమహర్షి నెఱ పెను. విద్యలగ్రహించినపిదప భగవానుఁడీతని ధనుర్విద్యా వినీతుని గావించెను.

రాజు:—మేలు. దిక్కుగలవాడైనాడు.

తాప:—నేఁడీతఁడు సమిధలను దర్భలను గొనితెచ్చుటకై ఋషికుమారులతోఁగలసిపోయి యాశ్రమవిరుద్ధమైన కార్యమొనర్చినాడు.

విదూ:—(తొందరపాటు) ఏమొనర్చెను?

తాప:—ఇతఁడు కార్ముకమును బుచ్చుకొని వృక్షాగ్రమందు జేరి యున్న యొకానొక గ్రద్దను తనబాణమునకు గురిచేసినాడు.

విదూ:—(రాజును జూచును)

రాజు:—తరువాత. తరువాత.

తాప:—పిదప నీవృత్తాంతమును విని భగవానుఁడగు చ్యవనమహర్షి నన్నుఁబిలిచి "ఈయిల్లడనప్పగించిరమ్ము" అని యాదేశించెను. కావున నేనిపుడూర్వశిని జూడగోరుచున్నాను.

రాజు:—అట్లయినపూజ్యురాలవగు నీవాసనమును స్వీకరింపుము.

తాప:—(తేబడిన యాసనమందుఁ గూర్చుండును.)

కంచు:—చిత్తమట్లే (అని నిష్క్రమించును.)

రాజు:—(కుమారుని చూచి) రమ్మి వత్సా! రమ్మి!

గీ. ఆత్మజులస్పర్శసుఖము సర్వాంగములను
దవిలి విరియునటందు రద్దాననిపుడు
పరపు మత్యధికాహ్లాద భరమునాకు
నమృతకరరోచి యిందుకాంతమునకట్లు.

తాప:—కుట్టా! జనకునానందింపఁజేయుము.

కుమా:—(రాజును సమీపించి పాదముల బట్టుకొనును.)

రాజు:—(కుమారుని గౌగలించి పాదపీఠమున గూర్చుండబెట్టి) వత్సా! యిదిగో! నీతండ్రికి ప్రియసఖుడైన నీ బ్రాహ్మణునకు నిశ్శంకముగా నమస్కరింపుము.

విదూ:—ఏదో శంకగలిగినట్లున్నది. కుట్టా! యాశ్రమమున నీవెపుడు కోతినిచూచి యెఱుగుదువా?

కుమా:—(నవ్వుచు) తాతా! నమస్కరించుచున్నాను.

విదూ:—స్వస్తియగుఁగాక!

(అంత నూర్వశియు గంచుకియుఁ ప్రవేశింతురు)

కంచు:—ఇటునిటు దేవీ!

ఊర్వ:—(కుమారునిజూచి) ఈతడెవ్వఁడు? మహారాజుగారు స్వయముగా కురులను ముడుచుచుండ ధనువును ధరించి పాదపీఠమున జేరియున్నాడు. (తాపసినిజూచి) ఆహా! యీఁతడు సత్యవతిచే పెంచబడిన మత్కుమారకుఁడాయువు గొప్పవిశేషము సంభవించినదే! (అని పరిక్రమించును.)

రాజు:—(ఊర్వశినిజూచి)

గీ. పాదలు వాత్సల్యమునఁజేఁపు పొంగిపొరలఁ
దడిసి పివిలినర్రైకతోఁ దమకపడుచు
నిదిగో యేతెంచె నీమాత యిప్పుడిటకుఁ
దవిలినినుఁజూచి తత్పరత్వమునఁగుజ్జ.

తాప:—కుఱ్ఱా! నీతల్లికి నెదురోక్కులు గావింపుము.

కుమా:—(ఊర్వశికెదురుగా వెళ్లును)

ఊర్వ:—అమ్మా! యిదే పాదములకు నమస్కరించుచున్నాను.

తాప:—బిడ్డా! భర్తృబహుమానముఁ బడయుము.

కుమా:—అమ్మా! నమస్కరించుచున్నాను.

ఊర్వ:—(ముఖ మునెత్తియున్న కుమారుని కౌగలించుకొని) వత్సా! తండ్రినారాధించువాడవుగమ్ము (రాజును సమీపించి) జయము. జయము. మహారాజా!

రాజు:—పుత్రవతివగు నీకిదే స్వాగతము. ఇచ్చటఁ గూర్చుండుము. (అని యర్ధాసనమిచ్చును.)

ఊర్వ:—(కూర్చుండును)

(అందఱును యథోచితముగాఁ గూర్చుందురు.)

తాప:—విద్యలన్నింటిని గ్రహించి యాయుష్కుమారుఁడిపుడు కవచ ధారణ కర్హుఁడైనాడు. కావునఁ దొల్లి నీవు నాచేతనుంచిన యీనిక్షేపమును నాభర్త సమక్షమున నప్పగించుచున్నాను. ఇంకనన్ను వీడ్కొలుపుము. ఆశ్రమధర్మము నన్ను పరోధించు చున్నది.

ఊర్వ:—ఆర్యురాలవగు నిన్ను చిరకాలమునకు జూచుటచే నాకింకను నాశతీరకున్నది. అప్పుడే నిన్ను విడుచుట కిచ్చగింప కున్నాను. కాని నిన్నుపరోధించుటమాత్రమన్యాయము.

కావున బవిత్రమగు నీవు పోయిరమ్ము. పునర్దర్శనమగుగాక.

రాజు:—అమ్మా! భగవతీ! చ్యవనమహర్షికి నాకుమారుగా నమస్కరింపుము.

తాప:—అట్లేయగుగాక!

కుమా:—ఆర్యురాలా! నీవు వెళ్లుటయే సత్యమేని నన్నుగూడ నాశ్రమమునకుఁ గొనిపొమ్ము.

రాజు:—ఓయికుఱ్ఱా! నీవు పూర్వాశ్రమమందుంటివి. ఇపుడు నీకు రెండవ యాశ్రమము స్వీకరింపఁదగిన సమయమిది.

తాప:—కుఱ్ఱా! తండ్రిగారిమాటయందు నిలువుము.

కుమా:—అట్లయిన,

గీ. శిఖను దువ్వుచు గోకుటంజేసి హాయి
గదురనాయొడి నిద్రింపఁ గాంచెనెద్ది
యెద్ది జాతకలాపమై యొసఁగు నిప్పు
డల్ల మణికంటకశిఖండి నంపునాకు.

తాప:—అట్లేచేసెదను. మీకందరకును శుభమగుఁగాక (అని నిష్క్ర మించును.)

రాజు:—(ఊర్వశినిజూచి)

గీ. సాధ్వి! నాకానుపైన యీసత్కుమారు
వలన మణినై తినేఁ బుత్త్రివంతులందు
మునుబులో మసుతాగర్భ జనితుఁడైన
యుల జయంతునివలనఁ బాకారివోలె.

ఊర్వ:—(స్మరణము నభినయించి యేడ్చును.)

విదూ:—ఇదియేమి? యీ పూజ్యురాలొక్క పెట్టున గన్నీటి వెల్లువల గార్చుచున్నది.

రాజు:—(తొందరపాటుతో) కల్యాణీ!

చం. కులము సముద్ధరింపఁగల కూర్మిసుతుండు లభించెనంచులో
నలమిన భూరిహర్షరసమందిటు నేమునుఁ గొందుచుండ ని
మ్ముల స్రవించు బాష్పములు ముత్తెపుఁ జేరులపోల్కి గబ్బిగు
బ్బల నెసలారనీవు మగువా! విలపించెద వేలయీ క్రియన్.

(అని యామె బాష్పములను దుడుచుచున్నాడు)

ఉ. కూరిమి పుత్రుపొత్తు సమకూరుట నూఱటఁగూరునన్న నీ
దారుణ విప్రయోగమిఁక దాఁకిదహింపగనున్న దక్కటా!
తోరపు బీరుటెండవడి దూలుపు తొల్కరి వానదారుటన్
దేలుకు జమ్ముపైఁబడెను దెప్పరపుంబిడుగట్లు సుందరా!

ఊర్వ:—మహారాజుగారు విందురుగాక! మొదట పుత్రధర్మముచే మఱచితిని. ఇపుడు మహేంద్రుని గీర్తించుటచే స్మరణకువచ్చి నాసంకేతము హృదయము నాయాసపెట్టుచున్నది.

రాజు:—ఆసంకేతమెట్టిది?

ఊర్వ:—పూర్వము మహారాజువగు నీవు నాహృదయ మపహరించి సపుడు మహేంద్రుఁడు నాకిట్లాజ్ఞాపించెను.

రాజు:—ఏమని?

ఊర్వ:—"మత్ప్రియసఖుండగు నారదఋషి నావలన జనించి వంశకరుఁడై యొప్పు కుమారు ముఖము నెప్పుడు జూచునో యపుడే నీవు మరల నాచెంతకుఁ జేరికొనుము." అని అనంతరము నేను మహారాజు వియోగమునకు జంకి పుట్టినవెంటనే యీకుమారుని విద్యాగ్రహణ నిమిత్తమై భగవానుఁడగు చ్యవనమహర్షి యాశ్రమపదమున నార్యురాలగు సత్యవతి హస్తమందు గూఢముగా నుంచితిని. ఇపుడు తండ్రి నారాధించుటకు తగి

యున్నవాఁడని యెంచి సత్యవతి యీ చిరంజీవిని నాకప్పగించినది. కావున మహారాజుతోఁడి నివాసము నాకింతటిదే.

(అందఱును విషాదమును నటింతురు)

రాజు:—(నిట్టూర్పుతో) ఔరా! దైవము సంఘటించెడు వైరుధ్యము నేమని చెప్పుదును?

ఉ. కూరిమి పుత్త్రపౌత్త్రసమకూరుట నూఱటగూరుచున్న నా
దారుణ విప్రయోగమిఁకఁ దాఁకి దహింపగనున్నదక్కటా!
కారు మొయిళ్ల ధారలను గాటపు టెండవడల్పు డిందుటన్
దేఱెడు బ్రాఁకుపైఁబడెడు తీవ్రవతరాశినిభంగిఁ బేర్చియుసీ.

విదూ:—ఈసంఘటన మనేకములైన యనర్థపరంపరలకు కారణమైనది మహారాజుగారింక నారచీరె ధరించి తాపసాశ్రమములకుఁ జేరుకొందురుకాబోలు.

ఊర్వ:—విద్యాభ్యాసము ముగించుకొని మనకుమారుఁడు తిరిగివచ్చి నాఁడు. ఇఁక నేను స్వర్గమునకుఁ బోవలసియున్నది. మహారాజుగారీ దౌర్భాగ్యురాలిని తన యాశయము నెఱవేర్చుకొని పోయినదని తలఁతురుగాబోలు.

రాజు:—ఓహో! యట్లనకుము.

ఉ. ఏనిముసమునందో పడఁతీ! యెడబాపున కగ్గమా పరా
ధీనజనమ్ము నిష్టమెటుదీరిచుకొంద్రు? మహేంద్రు శాసనం
బే నెఱవేర్పు మీఁపుమతినేనును, నీసుతుఁడైన యాయువున్
జేనినొనర్చి చోత్తమృగబృంద వికీర్ణములైన కానలన్.

కుమా:—బలీవర్దములాగెడు బరువులాగుటకు చిన్నిగిత్తను నియోగించుచున్నాఁడు. కావున జనకుఁడు దలపెట్టినకార్యము ధర్మయుక్తముకాదు.

రాజు:—వత్సా!

ఉ. పేరిచి గంధసింధురము పిన్నటనే గజమండలమ్ములన్
ధీరతనొంచి యేలికొననేరుచు, దారుచునిసుంగు గ్రక్కుత
ద్ఘోరవిషమ్ము వార్యమయిగొబ్బునఁ బ్రాకుఁ స్వభావజన్యమా
తోరపుశక్తి, వర్షములదొడ్డను నౌనదిగాదు బాలకా!

లాతవ్యా! యాయుష్కుమారుని పట్టాభిషేకమునకు గావలసిన సంభారములను సిద్ధముగావింపుమని మంత్రులసభలో నామాటగా జెప్పుము.

కంచు:—ప్రభుగారియాజ్ఞ చొప్పున చేసెదను.

(అందఱును తమచూపు నట్టువడిట్టు నటింతురు)

రాజు:—(ఆకాశమువంకజూచి) ఆకాశము నిర్మలమైయుండ నీ మెఱుపుఁగాంతి యెచ్చటనుండి వచ్చినది?

ఊర్వ:—(పరికించుచు) ఓహో! యితఁడు పూజ్యుడఁగు నారదుఁడు.

రాజు:—ఆహా! యితఁడు పూజ్యుఁడగు నారదుఁడా!

ఇంకఁ నీతని బూజించుటకు గావలసిన సామగ్రినిఁ దెప్పింపుము.

ఊర్వ:—(పూజాద్రవ్యములను గ్రహించి) పూజ్యుఁడగు నీఋషిని యర్పించుటకు గావలశిన సామాగ్రి యిదిగో.

(అంత నారదుఁడు ప్రవేశించుచున్నాడు)

నార:—మధ్యమలోకపాలునకు జయము గలుఁగుగాక!

రాజు:—(ఊర్వశిచేతినుండి పూజాద్రవ్యములను గ్రహించి నారదునిఁ బూజించుచు) మహాత్మా! యిదిగో! నమస్కరించుచున్నాను

ఊర్వ:—మునీంద్రా! యిదిగో నాప్రణామము.

నార:—మీరిద్దఱును దంపతులై యొండొరుల నెడబాయకుందురుగాక

రాజు:—(తనలో) ఇట్లుజరుగునా. (కుమారుని కౌగిలించుకొని ప్రకాశముగా) కుఱ్ఱా! యీదివ్యమునీంద్రునకు నమస్కరింపుము.

కుమా:—మునీంద్రా! యూర్వశీపుత్రుఁడగు నాయువిదిగో నమస్కరింపుచున్నాడు.

నార:—చిరంజీవివగుము.

రాజు:—ఈయాసనమును స్వీకరింతురుగాక.

నార:—అట్లేకూర్చుడుంను.

(అందఱును నారదునను స్మరించి కూర్చుందురు.)

నార:—రాజా! మహేంద్ర సందేశమును వినుము.

రాజు:—సావధానుండనై యున్నాను.

నార:—ప్రభావమున సర్వమెఱుంగనేర్చిన మఘవానుఁడిపుడు వనగమనమునకు సన్నద్ధుఁడై ననీకు మదలవెట్టుచున్నాడు.

రాజు:—ఏమని యాజ్ఞాపించుచున్నాడు.

నార:—త్రికాలవేత్తలగు మునులీకముందు సురాసురులకు మహాసంగ్రామము జరుగగలదని యాదేశించిరి. కావున మహాయోధుడవగు నీవు మాకప్పుడు సహాయుఁడవుగావలసియున్నది. కావున నీవు శస్త్రసన్యాసమొనర్పరాదు. ఇఁక నీయూర్వశియు జీవితాంతమువఱకు నీకు సహధర్మచారిణియై యుండునుగాక!

ఊర్వ:—(అపవారించి) నాహృదయమునుండి శల్యములాగివైచినట్లైనది.

రాజు:—దేవేంద్రునిమాటచే నేనిపుడు పరతంత్రుఁడనైతిని.

నార:—ఇది యుక్తమే,

గీ. దేవపతి నీదుకార్యంబు దీర్చుగాక
నొనరుతువుగాక నతఁడు గోరినది నీవు
భానుఁడును నగ్నియును బరస్పరము దోడరి
పెంపునొందించికొనరె! దీప్తినిసతమ్ము.

(ఆకసమువంకజూచి) రంభా! యాయుష్కుమారునియౌవన రాజ్యాభిషేకమునకై మహేంద్రుఁడు స్వయముగా సమకూర్చిన సంభారముల నిటుగొనితెమ్ము

(సామాగ్రినిపట్టుకొని యప్సరస్సలు ప్రవేశింతురు)

అప్స:—భగవానుఁడా! యభిషేక సంభారములివిగో.

నార:—ఆయుష్మంతుని భద్రాసనమున గూర్చుండఁబెట్టుడు.

రంభ:—వత్సా! యిటురమ్ము. (అని కుమారుని భద్రాసనమునఁ గూర్చుండబెట్టును)

నార:—(కుమారుని శీర్షముపై గలశమునువంచి) రంభా! తరువాత విధానమును నెఱవేర్పుము.

రంభ:—(చెప్పినట్టుచేసి) వత్సా! భగవానునకును మాతాపితరులకును నమస్కరింపుము.

కుమా:—(క్రమముగా నమస్కరించును.)

నార:—వత్సా! శుభమగుగాక!

రాజు:—వంశధురంధరుఁడవగుము.

ఊర్వ:—తండ్రిని సేవించువాడవుగమ్ము.

(తెరలో వైతాళికులు)

ప్రథముడు:—యువరాజునకు జయమగుగాక!

చం. అనిమిషమానియత్రివిధి కత్రికి మంచువెలుంగు, మంచు వె
ల్గునకు బుధుండు, తద్బుధునకున్మఱినీగురుఁడట్టులోపి నీ
వును గుణసంపదంచితను బోలినపట్టివిగమ్ము; వన్నె కె
క్కిన భవదన్వయంబున ముగింపుఁగ నెంజుమి! మెల్లదీవనల్.

ద్వితీయుడు:—

మ. నిరతింబ్రోన్నతులందు నగ్రసరుఁడౌ నీతంద్రియుందుంబటు
స్థిరధైర్యోన్నతిమేరమీఱక పరిథంజెన్నొందునీయందు ని
త్తరి రాజ్యేందిర సంవిభక్తియయి తద్దంగ్రాలునుంజూవె! గిరీ
శ్వరునందబ్ధి దివ్యస్థతోయమగు నాస్వర్గంగచందంబునన్.

(అప్సరసలూర్వశిని సమీపించి)

అప్స:—సఖీ! భాగ్యవశమున నీపుత్రుఁడగు నాయుష్కుమారునికి జేకూఱిన యువరాజ్యలక్ష్మిచేతను, భర్తతోడి శాశ్వత సాంగత్యముచేతను, వర్ధిల్లుచున్నావుగదా!

ఊర్వ:—ఈయభ్యుదయము మనకందరకుఁ జెందినదే (యని కుమారుని చేతబట్టుకొని) వత్సా! పెద్దలకు నమస్కరింతువుగాక!

కుమా:—(తనస్థానమునుండి జరుగును.)

నార:—వత్సా! యోగుము. ఇప్పుడే పూజ్యరాలి సమీపమునకు జేరికొందువుగాక! (అని రాజునుజూచి)

గీ. ఇలను రాజ్యాభిషిక్తుడై యలరు నీదు
పుత్రుఁడాయువు దలపించెఁ బూర్వమిందు)
చేత సైన్యాధిపత్యాభిషిక్తుఁడైన
తారకాసుర సంహారుఁ దకుమారు.

రాజు:—భగవాను డిట్లనుగ్రహించి నపుడీతఁడు యోగ్యుఁడు కాకుండునా?

నార:—మహేంద్రుఁడింకను నీకుగావింపవలసిన ప్రియములెవ్వి?

రాజు:—మహేంద్రుఁడు నాదెసఁ బ్రసన్నుడైయుండ నేనిఁకఁ గోర దగినదేమున్నది. అయిన నిట్లగుగాక!

(భరతవాక్యము)

గీ. తమ యుజస్రమిథో విరోధమ్ముకత న
నేక సంశ్రయమేనాఁడు నెఱుఁగ కెసఁగు,
శ్రీసరస్వతు లిర్వురుం జెలిమిఁగూడి
పొసఁగి వసియింత్రుగావుత బుధులయిండ్ల.

(అందఱును నిష్క్రమింతురు)

పంచమాంకము సమాప్తము.

ఇది

శ్రీమదెఱుమిల్లి వంశపయః పారావార సుధాకరాయ
మాణ నారాయణ ప్రదత్త కనక కంకణ
విరాజమాన హస్తకుశేశయ కొండల
రాయ నామధేయ ప్రణీతంబైన
విక్రమోర్వశీయము
సంపూర్ణము.